website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్   విడిప్రతి : రూ. 15/-

నవంబర్ 2014 పేజీలు : 40 జీవితచందా : రూ. 1800/- వార్షికచందా : రూ 180/-




బ్రాహ్మణ ఆణిముత్యాలు

జవహర్‌లాల్ నెహ్రూ

## నోబుల్ అవార్డు పొందిన బ్రాహ్మణోత్తములు కైలాష్ సత్యార్థి


## యజ్ఞోపవీతంవారి వివాహ బంధం - 2 విడుదలయ్యింది.

ఈ ప్రత్యేక సంచికలో 509 మంది అమ్మాయిల వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో సహా. ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును. ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరుచుతుంది.




ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 150/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595 , 94404 58966

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




+




= 130/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛారణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది.
వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు,
రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966


## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 350/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది,
పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన
వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966




## సాయి సన్నిధి

బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
సంపాదకులు : ఓరుగంటి మల్లిక్




వార్షిక చందా : రూ. 180/-
3 సం॥రాలకు : రూ. 520/-
5 సం॥రాలకు : రూ. 850/-
జీవిత చందా : రూ. 1800/-




సాయిసన్నిధి ప్రతులు కోసం :
సాయిసన్నిధి, బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
శివాలయం వీధి, మార్కాపురం- 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595, 99124 17906

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 180/-**

**3సం॥లకు రు. 520/-**

**5సం॥లకు రు. 850/-**

**జీవితచందా రు. 1,800/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING purpuse I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667**

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం బజారు బ్రాంచి పేరుతో పంపవచ్చు.యజ్ఞోపవీతం- మార్కాపురం పేరు తో తీసి, యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,** మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా అను చిరునామాకు పంపగలరు.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

**1.దేశభక్తి 2.హిందుత్వం**

**3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ**

**5.వేదాల పరిరక్షణ 6.శీలత**

**ఇత్యాది గుణాలు కలిగి,సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

**మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100**

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,





# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.





**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ:। ఓం త త్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్


**సంపుటి : 8 నవంబరు 2014 సంచిక : 8**


## విషయసూచిక






| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| నవంబరు,డిశంబరు,జనవరి,ఫిబ్రవరి-15 నెలల సెలవులు, పండుగలు,శుభముహుర్తాలు. | : | 6 |
| నోబుల్ బహుమతి పొందిన కైలాస్ సత్యార్థి | : | 7 |
| తెలంగాణాలో తొలి రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య ఎన్నిక . | : | 8 |
| శాంతిజపాలపేరుతో దగాచేస్తున్న పలువురు పురోహితులు | : | 9 |
| ధూపదీపనైవేద్యపథకానికి ఇక మంగళమేనా? | : | 10 |
| వార్తలు | : | 11,12 |
| ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం - | : | 13,14 |
| శ్రార్థసర్వస్వం -శ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మ. | : | 15,16 |
| వార్తలు | : | 17 |
| ధారావాహికం: మానవధర్మ చంద్రిక | : | 18 |
| ధారావాహికం: బ్రాహ్మణోమమదేవతా . . . | : | 19 |
| ధారావాహికం: బ్రాహ్మణ ఆణిముత్యాలు-జవహర్‌లాల్‌నెహ్రూ | : | 20 |
| ధారావాహికం: జ్యోతిర్మార్గదర్శి-శ్రీఅమరా సురేష్ కుమార్ | | |
| ధారావాహికం: ధర్మసందేహాలకు సమాధానాలు-శ్రీతెలకపల్లి | : | 21 |
| ధారావాహికం: ఆదర్శ దాంపత్యజీవితం | : | 22,23,24 |
| వార్తలు | : | 25 |
| ధారావాహికం: మానవజన్మసాఫల్యం-ముక్తి మార్గం | : | 26,27 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 28 |
| ధారావాహికం: తెలుగు సాహిత్యానికి వన్నెతెచ్చిన బ్రాహ్మణోత్తములు- లక్కరాజు | : | 29 |
| డ్రైవింగ్‌లైసెన్స్,పాన్‌కార్డు,ఆధార్‌కార్డు,ఏ.టి.యం.కార్డు,రేషన్‌కార్డు, ఓటరుగుర్తింపు కార్డు పోతే . . . | : | 30 |
| ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం,వార్తలు | : | 31 |
| ధారావాహికం:చిన్నారుల పేజి | : | 32 |
| నవంబరు నెల రాశిఫలాలు | : | 33,34 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 35 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 36,37,38 |



**email: yagnopaveetham@gmail.com**
**email: yagnopaveetham.2008@gmail.com**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీ వలివేటి వేంకట సుబ్రహ్మణ్యం, అలకాపురికాలని,హైదరాబాద్,040-20061766.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీఏ.వి.రమణయ్య,గిద్దలూరు, ఫోన్:8106492425
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యం,రైల్వేకోడూరు,కడపజిల్లా,

### విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260
**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది.ఆశక్తి ఉన్నవారు సెల్: 9966250595ను సంప్రదించగలరు.

### యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

మార్చి 9వ తేదీ నుండి స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ చెల్లింపులకు గతంలో ఉన్న సర్వీసుచార్జి రూ.10/- నుండి ఏకంగా రూ.50/-లకు పెంచింది.అందువలన మన చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యావందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. ఈ విషయం ఈ.యం.ఓ పంపేవారు తప్పక గమనించి ఆచరించాలి. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీలేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే 9966250595 కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ,బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండ వని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించు కొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

### అక్టోబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

త్రిపురాంతకం బ్రాహ్మణ సత్రంవారు - ముగ్గురిని.
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీఏ.సుదర్శనరావు - ఇద్దరిని.
మా ఆత్మీయులు శ్రీఆర్.శ్రీకృష్ణయ్య,మార్కాపురం - ఒకరిని.
వీరేగాక మరికొందరు విడి విడిగా చందాలు సేకరించి పంపిన ఆత్మీయులకు ధన్యవాదాలు!

### ఈనెల్లో యజ్ఞోపవీతం జీవిత సభ్యులుగా చేరినవారు-

శ్రీతాళ్ళూరి ప్రకాష్,గుంటూరు,
డా॥ యశశ్వి రమణారావు,గుంటూరు.


కొద్ది కాపీలే ఉన్నాయి

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-2**

త్వర పడండి!

**509 మంది అమ్మాయిల జాబిత**
**వెల రూ.150/-ఇతర రాష్ట్రాలవారు,గ్రామీణప్రాంతాలవారు రూ.180/- పంపాలి.**
**వివరాలకు: 9966260595.**

**సాయిసన్నిధి**

**బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక**
**వార్షి చందా రూ.180/-**
**వివరాలకు:-సాయిసన్నిధి,5/51,శివాలయంవీధి మార్కాపురం-523316.ప్రకాశంజిల్లా.**



### రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన రూ.1000/- నాణెం.




సేకరణ: శ్రీరాళ్ళపల్లి రామసుబ్బారావు,నెల్లూరు

ప్రేమించడం, క్షమించడం మానవలక్షణం.

గాయత్రి యంత్రం








# సంపాదకీయం

## తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాఖ్య ఏర్పడింది, ఇక ఆంధ్రరాష్ట్ర సమాఖ్య ఆవిర్భావమెప్పుడో ?

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత కొత్తగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య అక్టోబరు 11వతేదీన వరంగల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నికచేశారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్యకు మాత్రమే ఎన్నికలు జరపాల్సివుంది. దీనికి అన్నీ అపశవ్యాలే. సమాఖ్య ఉమ్మడిగా ఉన్నప్పటి సమాఖ్య అధ్యక్షులు చంద్రమౌళితో 18మంది నియమింపబడింది. ఈ హడ్‌హాక్ కమిటీలో తెలంగాణా రాష్ట్రానికి చెందిన ద్రోణంరాజు రవికుమార్,చంద్రశేఖర్అనే మరోవ్యక్తిని కూడా నియమించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేగాక ఒంగోలులో రాష్ట్రసమాఖ్య ఏర్పాటుకై జరిగిన సమావేశంలో హాజరై అక్కడ హడ్‌హాక్ కమిటి సభ్యులుగా ఉన్న తిరుపతికి చెందిన శేషగిరి,కడపకు చెందిన సుదర్శనశర్మలు ఒంగోలులో ముందుగా జరిగిన రాష్ట్ర సమావేశంలో హాజరై ఇరువురూ శంకరశర్మ నియమించిన హడ్‌హాక్ కమిటీలో సభ్యులుగా ఉండి,అటు చంద్రమౌళి ఏర్పరచిన హడ్‌హాక్ కమిటీలో సభ్యులుగా నియమించడం విమర్శలకు చోటుచేసుకుంది.అంతేకాదు ఈ హడ్‌హాక్ కమిటీలో ఆరోజు సమావేశానికి హాజరుకాని పేర్లను వారు వ్రాసుకున్నారని,ఆ సమావేశానికి హాజరైనవారు వెల్లడించారు.ఏది ఏమైనా ఈ హడ్‌హాక్‌కమిటి కాల పరిమితి మూడునెలలైనా దీని జాడ తెలియలేదు.ఒంగోలులో 13జిల్లాల అధ్యక్షకార్యదర్శులతో సమావేశం జరపగా,ఆ సమావేశానికి సమాఖ్య మాజీ అధ్యక్ష కార్యదర్శులు పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ,కోట శంకరశర్మతోపాటు,ఉమ్మడిరాష్ట్రాల సమాఖ్య కోశాధికారిగా ఉన్న పరకాల శేషావతారం హాజరయ్యారు.ఆరోజు 5మందిని కోటశంకరశర్మ నియమించారు. దీనిలో పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ,ఒంగోలుకు చెందిన సి.వి.యల్.సుబ్రహ్మణ్యం,విజయవాడకు చెందిన రామకృష్ణ తిరుపతికి చెందిన శేషగిరి,కడపకు చెందిన సుదర్శనశర్మలు ఉన్నారు. ఈహడ్‌హాక్ కమిటి ప్రకటించిన శంకరశర్మ అలాగే ఒక సభ్యులుగా ఉన్న పెద్దిబొట్ల లక్ష్మీనారాయణలు తగినశ్రద్ధ కనపర్చకపోవడంతో ఈ హడ్‌హాక్ కమిటి నిర్వీర్యమయ్యింది.ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణావారు ఈ విషయంలో తమ సమర్ధతను చాటుకున్నారు.జాతీయస్థాయి నాయకులు ఉన్నా ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘాల సమాఖ్య నూతన కార్యవర్గ ఎంపిక ఎపుడు జరుగుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి లేదు.రాష్ట్రంలో ఉన్న 13జిల్లాలకు ముందుగా ఎన్నికలు జరిపి ఆతర్వాత రాష్ట్రసమాఖ్య ఏర్పడితే బాగుంటుందని గుంటూరు ప్రాంతీయుల వాదన. అలా అన్ని జిల్లాలకు ఎన్నికలు జరగాలంటే ఇంకా సమయం పడుతుంది.లెటర్‌ప్యాడ్‌లకు,విజిటింగ్‌కార్డులకు అంకితమయినవారు కాకుండా సేవా ధృక్పదం కలిగినవారినే ఎన్నుకోవాలని మరికొందరి వాదన.రాష్ట్రకార్యవర్గంలో జిల్లా ప్రతినిధిగా దశాబ్దాల కాలంగా ఒక్కొక్కరే సమావేశాలకు హాజరై ఆజిల్లాలో బ్రాహ్మణసంఘాలు ఎదగనీయకుండా తమచెప్పుచేతుల్లో ఉంచుకున్న వారిని నిర్మోహమాటంగా బహిష్కరించాలని కొందరు కోరుతున్నారు.ఏది ఏమైనా కనుచూపుమేరలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్యకు ఎన్నికలు జరిగే అవకాశాలు కన్పించడంలేదు.ఇదండి సంగతి !



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: yagnopaveetham.com

# నవంబరు,డిసెంబరు,జనవరి,ఫిబ్రవరి- 2015 నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహూర్తాలు

**నవంబరు 2014**

**2.**యజ్ఞవల్క జయంతి
**3.**మతత్రయ ఏకాదశి
**4.**చిల్కుఏకాదశి,
క్షీరాబ్ధిపూజ, చతుర్మాస
వ్రత సమాప్తి,
**6.**కార్తీకపౌర్ణమి, విశాఖ కార్తె
**10.**సంకటహరచతుర్ధశి
**13.**భానుసప్తమి
**14.**నేహ్రూ జయంతి
**18.**గురుఏకాదశి
**19.**అనూరాధ కార్తె
**20.**మానశివరాత్రి,
ధన్వంతరీ జయంతి
**27.**నాగుల పంచమి
**28.**సుబ్రహ్మణ్యషష్ఠి
**29.**కాలభైరవాష్టమి
**30.**శుక్రమౌఢ్యమి త్యాగము

**డిసెంబర్-2014**

**2.**గీతా జయంతి, జ్యేష్ఠ కార్తె
**3.**మత్స్యద్వాదశి
**4.**హనుమాన్ వ్రతం
**6.**దత్తాత్రేయ జయంతి
**16.**ధనుర్మాసారంభం, మూలకార్తె
**18.**సఫలైకాదశి
**20.**మాసశివరాత్రి, శనిత్రయోదశి
**21.**సంకటహరచతుర్థి
**25.**క్రిస్మస్
**29.**పూర్వాషాఢ కార్తె

**జనవరి 2015 పండుగలు**

**1.**ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి,
ఆంగ్ల సంవత్సరాది,
**8.**సంకష్టహర చతుర్థి
**10.**త్యాగరాజస్వామి ఆరాధన
**14.**భోగిపండుగ, మకరసంక్రమణం
**15.** సంక్రాంతిపండుగ
**17.**కనుమ,
బొమ్మల నోము
**19.**మాసశివరాత్రి
**21.**మాఘస్నానములు ప్రారంభం
**24.**తిలచతుర్థి, శ్రీపంచమి
**26.**రథసప్తమి,
రిపబ్లిక్ డే
**27.** భీష్మాష్టమి, **28.**మధ్వనవమి
**30.**భీష్మఏకాదశి, గాంధీవర్థంతి, అంతర్వేది తీర్థం

**నవంబరు 2014**

1 శని నవమి ధనిష్ఠ డోలారోహణస్య మకరో మతాం ర ప.12.24 కుంభో ర ప.2.43
2.ఆది దశమి శతభిషం డోలారోహణస్య మకరో ర ప.12.20
5.బుధ చతుర్ధశి రేవతి అన్నప్రాశనస్య వృశ్చికో మతాం ర ఉ.7.55(శుభనవాంశ).
9.ఆది బ.తదియ రోహిణి అన్నప్రాశనస్య వృశ్చికో ర ఉ.7.12 డోలారోహణస్య మకరో ర ప.11.53
17.సోమ దశమి ఉత్తర అన్నప్రాశన డోలారోహణాదీనాం మకరో ర ఉ.11.21 డోలారోహణస్య మేషో వసు: సా.4.49
24.సోమా శు.విదియ మూల డోలారోహణస్య మేషో ర సా.4.22
26.బుధ చవితి ఉ.షా డోలారోహణస్య మేషో మతాం ర సా.4.14
27.గురు పంచమి శ్రవణం డోలారోషణస్య కుంభో మతాం ర ప.1.01

**డిశంబరు 2014**

2014-డిసెంబర్-3 బుధవారం: మార్గశిర శుద్ధ ద్వాదశి, శ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.15 ని॥లకు అన్నప్రాశన, డోలారోహణం, ఉపనయనము.
2014-డిసెంబర్-7 ఆదివారం: మార్గశిర బ.పాడ్యమి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.8.41 ని॥లకు అన్నప్రాశన, వివాహం, గృహప్రవేశం, క్రమవిక్రయాదులకు.
2014-డిసెంబర్-8 సోమవారం: మార్గశిర బ.తదియ, పునర్వసు నక్షత్రం, తులాలగ్నము, తె.4.20ని॥లకు గృహప్రవేశం.
2014-డిసెంబర్-10 బుధవారం: మార్గశిర బముళ చవితి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.8.22 ని॥లకు అన్నప్రాశన, గృహారంభం, క్రయ విక్రయాదులకు.
2014-డిసెంబర్-12 శుక్రవారం: మార్గశిర బహుళ షష్ఠి, మఖ నక్షత్రం, తులాలగ్నము, తె.4.06 ని॥లకు వివాహం.
2014-డిసెంబర్-15 సోమవారం: మార్గశిర బహుళ నవమి, ఉత్తర నక్షత్రం, కుంభలగ్నం, ఉ.11.42 ని॥లకు ఉపనయనము, క్ర విక్రయాదులకు, విద్యారంభం.


**జనవరి 2015 :- శుభముహూర్తాలు**

పుష్యమాసము - శూన్యమాసము ముహూర్తాలు ఉండవు -
జనవరి 23 గురువారం మాఘ శుద్ధ విదియ, ధనిష్ఠ నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.07 ని॥లకు అన్నప్రాశ, వివాహము, ఉపనయనము.
జనవరి 22 గురువారం మాఘశుద్ధ విదియ, శతభిష నక్షత్రం, తులాలగ్నము, రా.1.28 ని॥లకు వివాహము
జనవరి 24 శనివారం మాఘశుద్ధ పంచమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, తులాలగ్నము, రా.1.20 ని॥లకు వివాహము, గృహప్రవేశము
జనవరి 25 ఆదివారం మాఘ శుద్ధ షష్టి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.04 న॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసం
జనవరి 29 గురువారం మాఘశుద్ధ ఏకాదశి, రోహిని నోత్రం, తులాలగ్నము, రా1.05 ని॥ వివాహం, గృహప్రవేశము
జనవరి 30 శుక్రవారం మాఘశుద్ధ ఏకాదశి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నము తె.5.07ని॥లకు వివాహమృగృహప్రవేశము

**ఫిబ్రవరి 2015 శుభముహూర్తాలు**

01 ఫిబ్రవరి 2015 ఆదివారం మాఘ శుద్ధ త్రయోదశి, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.54 ని॥లకు నూతన గృహారంభం, వివాహము, నూతన క్రయవిక్రయాదులకు.
02 ఫిబ్రవరి 2015 సోమవారం మాఘశుద్ధ చతుర్థశి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.49 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, డోలారోహణం.
04 ఫిబ్రవరి 2015 బుధవారం మాఘబహుళ పాడ్యమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.42 ని॥లకు వివాహము.
05 ఫిబ్రవరి 2015 గురువారం మాఘ బహుళ విదియ, మఖ నక్షత్రం, తులాలగ్నము, రా.12.32ని॥లకు వివాహము, గృహప్రవేశము
06 ఫిబ్రవరి 2015 శుక్రవారం మాఘ బహుళ విదియ, ఉత్తర నక్షత్రము, ధనుర్లగ్నము, తె.4.28 ని॥లకు వివాహము, గృహప్రవేశము
09 ఫిబ్రవరి 2015 సోమవారం మాఘ బహుళ పంచమి, చిత్త నక్షత్రం, మేష లగ్నము ఉ.11.32 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసము, గృహారంభం.
11 ఫిబ్రవరి 2015 బుధవారం మాఘ బహుళ సప్తమి, స్వాతి నక్షత్రం, మేఘలగ్నము, ఉ.10.18 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము వివాహము, గృహప్రవేశము
14 ఫిబ్రవరి 2015 శనివారం మాఘ బహుళ దశమి, మూల నక్షత్రం, మకరలగ్నము, తె.5.34 ని॥లకు వివాహము, గృహప్రవేశము
21 ఫిబ్రవరి 2015 శనివారం ఫాల్గుణ శుద్ధ తదియ, ఉత్తరాభాద్ర నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.06 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, అక్షరాభ్యాసము.
22 ఫిబ్రవరి 2015 ఆదివారం ఫాల్గుణ శుద్ధ చవితి, రేవతి నక్షత్రము, మేషలగ్నము, ఉ.10.16 ని॥లకు అన్నప్రాశన్న, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులు
23 ఫిబ్రవరి 2015 సోమవారం ఫాల్గుణ శుద్ధ పంచమి, అశ్విని నక్షత్రం, మేష లగ్నము, ఉ.10.18 ని॥లకు అన్ననప్రాశన, ఉపనయనము, డొలారోహణం.
25 ఫిబ్రవరి 2015 బుధవారం ఫాల్గుణ శుద్ధ సప్తమి, రోహిణి నక్షత్రం, మకర లగ్నము, తె.4.45 ని॥లకు వివాహము, గృహ ప్రవేశము

# నోబెల్ బహుమతిపొందిన కైలాస్ సత్యార్థి మనవాడే !





కైలాస్ సత్యార్థి 11 జనవరి 1954న మహారాష్ట్రలోని విదిషాకు చెందిన ఒక **బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.** ఆయన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తిచేసి, హై వోల్టేజ్ ఇంజనీరింగ్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆయన కొన్ని సంవత్సరాలు, బోపాల్‌లోని ఓ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. **ఉన్నతోద్యోగాన్ని వదిలిపెట్టి... మదర్ థెరిసా తర్వాత నోబెల్ శాంతి బహుమతికి ఎంపికైన రెండో భారతీయుడు కైలాస్ సత్యార్థి.** 60 ఏళ్ల వయసున్న సత్యార్థి ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టి, చిన్నారులను వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసే లక్ష్యానికి అంకితమయ్యారు. 1980లో **"బచపన్ బచావో ఆందోళన్"** అనే సంస్థను స్థాపించి గత మూడు దశాబ్దాలకు పైగా పిల్లల హక్కుల కోసం కృషి చేస్తున్నారు. **ఇప్పటి వరకూ దాదాపు 80 వేల మంది చిన్నారులకు నిర్బంధశ్రమ నుంచి విముక్తి కల్పించారు.** శాంతియుతంగా గాంధేయ పద్ధతుల్లో ఆయన నిర్వహించిన ఉద్యమాలను నోబెల్ కమిటి ప్రశంసించింది. పిల్లల శ్రమను దోపిడీ చేసే వారిని ఆయన ఎంతో ధైర్యంతో ఎదుర్కొన్నారని తనప్రకటనలో పేర్కొంది. పిల్లల హక్కులపై జరిగిన ముఖ్యమైన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనిఆయన అమూల్యమైన సూచనలు చేశారని తెలిసింది.తనను నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయటం పై కైలాస్ సత్యార్థి స్పందిస్తూ, బానిసత్వంలో మగ్గుతున్న కోట్లాదిమంది పిల్లల విముక్తి కోసం జరుగుతున్న పోరాటానికి ఇది పెద్ద గుర్తింపని చెప్పారు. ఆ చిన్నారుల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛను పొందేవరకూ తన పనిని ఆపబోనని స్పష్టం చేశారు. ఈ ఆధునిక యుగంలో కూడా అనేక అవస్థలు పడుతున్న బాలల కష్టాలను గుర్తించిన నోబెల్ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనకు దక్కిన పురస్కారాన్ని భారత ప్రజానీకానికి అంకితం చేస్తున్నాని పేర్కొన్నారు. **"మహాత్మాగాంధీ మరణించిన తర్వాత నేను పుట్టాను. నోబెల్ శాంతి బహుమతిని నాకన్నా ముందు మహాత్మాగాంధీకిస్తే నేను మరింత సంతోషించి ఉండేవాడిని"** అని చెప్పారు. తనతోపాటు నొబెల్ శాంతి బహుమతినికి ఎంపికైన మలాలాకు ఆయన అభినందనలు తెలిపారు. తామిద్దరమూ కలిసి పనిచేయాల్సి ఉందని, ఇరుదేశాల (భారత్,పాకిస్థాన్) మధ్య శాంతి కోసం కృషి చేస్తామని చెప్పారు. సత్యార్థి నోబెల్‌కు ఎంపిక కావటం పై ఆయన భార్య సుమేధ. ఇది ఊహించని విషయమని, బాలల హక్కుల కోసం అంకితమై సాధారణ జీవితం గడుపుతున్న తన భర్తకు ఇంతటి గౌరవం లభించటం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. సత్యార్థికి నోబెల్ దక్కిన నేపథ్యంలో ఆయన స్థాపించిన **"బచ్‌పన్ బచావో ఆందోళన్"** సంస్థ తాలూకు వెబ్‌సైట్‌ను సందర్శించటానికి అనేకమంది పోటిపడటంతో ఆ వెబ్‌సైట్ నిలిచిపోయింది. మరోవైపు, సత్యార్థి ట్విట్టర్ ఖాతాకు అభినందనలు వెల్లువెత్తాయి.

---



## అమెరికాలో అత్యున్నత అవార్డులందుకున్న 'నోరి'

**హైదరాబాద్:** ప్రపంచ ప్రఖ్యాత కేన్సర్ వ్యాధి నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు మరోప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచంలోనే అత్యుత్తమ కేన్సర్ అస్పత్రుల్లో ఒకటైన స్లోన్ కెటరింగ్ కేన్సర్ సెంటర్ ఆయనన **"విశిష్టసేవ పురస్కారం"**తో గౌరవించింది. గుండె, ఊపిరితిత్తులు, గర్భాశయం, జననేంద్రియ కేన్సర్ల నివారణకు ఆయన ఎన్నో కొత్తకొత్త పద్దతులను ఆవిష్కరించారు. అవే ఇప్పుడు ప్రపంచవ్యాప్త ప్రమాణాలుగా స్థిరపడ్డాయి. కేన్సర్లనివారణకు ఆయన అందించిన సేవలకుగాను స్లోన్ కేటరింగ్ ఆస్పత్రి ఆయనను విశిష్ఠ సేవా పురస్కారంతో గౌరవించింది. **ఆమెరికాలో డాక్టర్ నోరి అందించిన సేవలకుగాను కొద్దిరోజుల కిందటే ఆయనను ఎలిస్ ఐలండ్ మెడల్ ఆఫ్ హానర్‌తో సత్కరించిన సంగతి తెలిసిందే. అమెరికాలోనే అత్యంత ప్రతిష్టాత్మక అవార్డల్లో ఇది.** ఒకటి వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, **అమెరికాతోపాటు మొత్తం ప్రపంచానికి ఉపకరించే పరిశోధనలు చేసిన వ్యక్తులకు దీనిని అందజేస్తారు.** అమెరికాలోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌తో పాటు సెనేట్‌కూడా ఈ అవార్డును అధికారికంగా గుర్తించడమే కాకుండా అమెరికా సాయుధదళాల్లో అన్నివిభాగాలూ ఈ అవార్డు ప్రధానకార్యక్రమంలో పాల్గొంటాయంటే దీని ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచు. అంతేనా... ఈ అవార్డు గ్రహితల పేర్లను కాంగ్రెస్ రికార్డుల్లో కూడా నమోదు చేస్తారు. **ఆరుగురు అమెరికా అధ్యక్షులు, కొద్దిమంది నోబెల్ బహుమతి గ్రహీతలకు, వివిధ రంగాల్లో నాయకులకు మాత్రమే దీనిని ప్రధానం చేశారు**. గత దశాబ్దకాలంగా అమెరికాలోని అత్యుత్తమ కేన్సర్ వ్యాధి చికిత్సా నిపుణుల్లో ఒకరుగా అవార్డులు అందుకుంటున్న డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ప్రస్తుతం న్యూయార్క్‌లోని ప్రెస్బిటేరియన్ హాస్పిటల్, వీల్ కార్నెల్ మెడివైస్ చైర్మన్‌గా, క్వీన్స్ అస్పత్రిలోని రేడియేషన్ అంకాలజీ విభాగానికి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు**(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం)**

**స్వేచ్ఛకు శత్రువులు, నిరంకుశత్వానికి మిత్రులు ఎప్పుడూ విజయం సాధించలేరు.**

# తెలంగాణాలో తొలి రాష్ట్రస్థాయి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**అ**క్టోబరు 11వ తేదీ **వరంగల్‌లో** సంఘ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. **రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంపెల్లి జగన్మోహన్‌శర్మ (వరంగల్), ప్రధాన కార్యదర్శిగా హన్వం తదారి (మెదక్), కోశాధికారిగా రామగిరి శర్మ (నిజామాబాద్)లు ఎన్నికయ్యారు.** సమావేశంలో వరంగల్ ఎంపి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాన్యం విజయ్‌భాస్కర్, మాజీ మంత్రి కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు తెలంగాణా, అర్చక సమాఖ్య వర్కింగ్ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు. బ్రాహ్మణ సమాజ ఐక్యతను చాటేందుకు ప్రతి బ్రాహ్మణుడు కృషి చేయాలని పలువురు బ్రాహ్మణ ప్రముఖులు ఉద్ఘాటించారు. బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు ఉద్యమించాలని తెలంగాణ బ్రాహ్మణ సంఘం తీర్మానించింది.

తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు సమావేశ మందిరంలో హైదరాబాద్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగినట్లు తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ఉపాధ్యక్షులు కొడకండ్ల రామగిరి శర్మ తెలిపారు. అక్టోబరు 19న ఆయన భిక్కనూరులో విలేఖరులతో మాట్లాడుతూ,



కొత్త ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, కేంద్రమాజీ మంత్రి డా॥ ఎస్. వేణుగోపాలాచారి, భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధి యన్.రామ చందరరావులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా డా॥ఎస్.వేణు గోపాలాచారి మాట్లాడుతూ, **తెలంగాణ రాష్ట్రంలోని బ్రాహ్మణులు/అర్చకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకెళ్లేందుకు నవంబర్‌నెల 8న సమయం అడిగామని డాక్టర్ చారి చెప్పినట్లు రామగిరిశర్మ తెలిపారు. బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అర్హులైన బ్రాహ్మణులందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా తనవంతు కృషి చేసేవిధంగా చర్యలు తీసుకోవడానికి హామీయిచ్చారని శర్మ తెలిపారు.** ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యకు నూతనంగా ఎన్నుకోబడిన అధక్ష, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు వెన్నంపల్లి జగన్నోహన శర్మ, హన్మంతాచారి, కొడకండ్ల రామగిరిశర్మలను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమనిర్వాహకులు మల్లాదిచంద్రమౌళి,ముఖ్యమంత్రి కెసిఆర్‌గురువు మృత్యుంజయశర్మ ఇతరప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆంధ్రా,తెలంగాణలో ధర్మప్రచారానికై కర్ణాటక స్వామీజి పర్యటన వివరాలు



**కర్నాటకకు చెందిన శ్రీశ్రీశ్రీ గోవిందానంద సరస్వతి స్వామిజీ వారు నవంబరు 4 నుండి డిసెంబరు 27 వరకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 3 రాష్ట్రాలలో ధర్మప్రచారయాత్ర చేయుచున్నారు**నవంబరు 4వ తేదీన **కర్ణాటక**లోని బళ్ళారి, **ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా**లోని కాసాపురం వచ్చి అక్కడి నుండి **కర్నూలుజిల్లా**లోని 5 నుండి 7వ తేదీ వరకు శ్రీశైలం, మహానంది, అహోబిలం, రంగనాథదేవస్థానం, పెరవల్లి, 8, 9 తేదీనలలో**అనంతపురం జిల్లా**లోని ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, హిందుపురం, శ్రీలేపాక్షి, పెనుకొండ, తాడిపత్రి, అలురుకోన, 10 నుండి 13 వరకు**చిత్తూరుజిల్లా**లోని కానిపాకం, తిరుపతి, శ్రీకాళహస్తి, 14, 15 తేదీలలో **కడపజిల్లా**లోని పుష్పగిరి, వృషభచలేశ్వరం, చంద్రగిరి, 16, 17 నవంబరు,**నెల్లూరు జిల్లా**, 18, 19 తేదీలలో **ప్రకాశం జిల్లా**లోని మార్కాపురం,త్రిపురాంతకం, 20 నుండి 22వ తేదీ వరకు **గుంటూరు జిల్లా** అమరావతి, బాపట్ల, పొన్నూరు, మంగళగిరి, మాచర్ల, కోటప్పకొండ, పెదకాకాని, తెనాలి, 23వ తేదీ **వరంగల్,** 24 నుడి 26 వరకు **అదిలాబాద్ జిల్లా**లోని అదిలాబాద్, బాసర, 27 నుండి 29 వరకు **కరీంనగర్ జిల్లా**లోని వేములవాడ, ధర్మపురి, నవంబరు 30, డిసెంబరు 1**వంగల్‌జిల్లా**లోని వరంగల్, 2, 3 తేదీలలో **ఖమ్మం జిల్లా**లోని భద్రాచలం, 3 నుండి 7 వరకు **కృష్ణాజిల్లా**లోని విజయవాడ, మంగళగిరి, వేదాద్రి, కొజ్జిల్లిపేట, మచిలీపట్నం మండలం, 8 నుండి 10వ తేదీవరకు **కర్ణాటకలోని బళ్లారి జిల్లా**లో శ్రీపంపాక్షేత్రం (స్వర్ణహంపి), 10, 11 తేదీలలో **ప.గోజిల్లా**లోని ద్వారకాతిరుమల, పాలకొల్లు, పెనుగొండ, భీమవరం, 12 నుండి 15 వరకు **తూ.గోజిల్లా**లోని అన్నవరం, ద్రాక్షారమం, కుమారమ సామలకోట, అంతర్వేది, పిఠాపురం, 16 నుండి 18 వరకు **విశాఖపట్టణం జిల్లా**లోని సింహాచలం, (హుద్‌హుద్ తుఫాన్ బాదితులకు సహాయక కార్యక్రమం), 19,20 తేదీలలో **విజయనగరం జిల్లా**లోని పుణ్యగిరి, కుమిలి, బొబ్బిలి, రామతీర్థం, 20,21 తేదీలలో **శ్రీకాకుళం జిల్లా**లోని అరసవెల్లి, శ్రీకూర్మం, కలింగపట్నం. 22, 23 తేదీలలో **నల్గొండ జిల్లా**లోని యాదగిరిగుట్ట, 24 నుండి 26వ తేదీ వరకు **రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ జిల్లాలు, 27వ తేదీ కర్ణాటక బళ్లారిలోని శ్రీపంపాక్షేత్రం (స్వర్ణహంపి) చేరుకుంటారు.(వివరాలకు:ఆంధ్రా: 09448373664తెలంగాణ:09908763228).**

**జీవితం సర్వస్వాన్ని ఒక మంచి లక్ష్యంకోసం అర్పించేవాడే నిజమైన త్యాగి.**

# శాంతి జపాల పేరుతో దగా చేస్తున్న పలువురు పురోహితులు

## పూజలు చేసినా.. ఫలితం లేదని

● అర్చకునిపై ఓ వ్యక్తి హత్యాయత్నం
● కత్తితో విచక్షణారహితంగా దాడి

కొత్తపేట :

తనకేమీ కలసి రావడం లేదని చెప్పిన ఓ వ్యక్తికి... ఆ అర్చకుడు ఏడు మంగళవారాలు ఆంజనేయస్వామికి పూజలు చేయాలని సూచించాడు. దీంతో ఆ వ్యక్తి అర్చకుడు చెప్పినట్టే ఏడు మంగళవారాలు పూర్తి చేశాడు. అయితే ఆ వ్యక్తికి ఫలితం కనిపించలేదు. దీంతో ఆ అర్చకుడిపై కక్షతో ఆ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. విచక్షణారహితంగా కత్తితో నరికాడు. ఈ సంఘటన కొత్తపేటలో జరిగింది. పోలీసులు, బాధితుడు, స్థానికుల కథనం ప్రకారం... కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద గల విజయదుర్గాదేవి, భక్తాంజనేయస్వామివారి ఆలయాల్లో ఖండవిల్లి పాండురంగాచార్యులు అర్చకుడిగా పనిచేస్తున్నాడు. అతడి వద్దకు కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామానికి చెందిన అన్యం సూర్యనారాయణ అనే యువకుడు పూజలు చేయించుకునేందుకు వచ్చేవాడు. అయితే ఈ నేపథ్యంలో తనకేమీ కలసిరావడం లేదని ఆ యువకుడు చెప్పడంతో ఏడు వారాలు ఆంజనేయస్వామికి పూజలు చేయాలంటూ ఆ అర్చకుడు అతడికి సూచించారు. అర్చకుడి చెప్పినట్టే పూజలు పూర్తి చేసినా ఫలితం కనిపించ లేదు. దీంతో విసుగుచెందిన సూర్యనారాయణ బుధవారం ఉదయం ఏడున్నర గంటల సమయంలో స్థానిక దుర్గాదేవి



కొత్తపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న పాండురంగాచార్యులు

ఆలయ మండపంలో ఉన్న పాండురంగాచార్యులుపై కత్తితో దాడి చేశాడు. ఎడమ భుజం, ఎడమ డొక్కలో నరికి, మూడో వేటు వేస్తుండగా అర్చకుడు అతడిని అడ్డుకుని నెట్టేశాడు. దీంతో సూర్యనారాయణ అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికులు వెంటనే పాండురంగాచార్యులను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇదిలా ఉంటే సూర్యనారాయణతో తనకు ఎటువంటి శత్రుత్వం లేదని, ప్రతి మంగళవారం ఆలయాల్లో పూజలకు వచ్చేవాడని, అతడికి అంతా మంచి జరగాలని చెప్పి దీవించేవాడినని పాండురంగాచార్యులు తెలిపారు. అయితే తనపై కత్తితో దాడిచేయాల్సిన అవసరం ఏమొచ్చిందో తెలియడం లేదని పేర్కొన్నారు. పాండురంగాచార్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు అదనపు ఎస్సై వి శేషుకుమార్ తెలిపారు.

ఈ వార్త చదివి ఆశ్చర్యమేసింది. తర్వాత ఆందోళన కలిగించింది.ఆ తర్వాత అర్చక,పురోహితం చేస్తున్నవారు ఇలా ఐతే ఎలా జీవించగలరు? అన్న ప్రశ్న ఉదయించింది. ఇలా దాడిచేస్తే ఏ దేవాలయంలో పూజారిగా ఎవరూ పనిచేయలేడు.అయితే పూర్వజన్మ ఖర్మ ఫలితం ఎంతటి వాడైనా అనుభవించక తప్పదు.అయితే ఖర్మ తీవ్రత తగ్గించడానికి పూజారి, పురోహితుడు ప్రత్యమ్నాయ మార్గాలను మంత్రాల ద్వారా,మనం అనుసరించే పూజాదికాలద్వారా చేసుకోవచ్చని సలహాలిస్తారు.ఖర్మ ఫలాల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు అర్చకుడూ.పురోహితుడూ కూడా ఏమీ చేయలేడు.ఇది పామరులైన ఆస్తికులు తెలుసుకోలేకపోతున్నారు.దేవుడ్ని ప్రసన్నుడ్ని చేసుకున్నా భక్తుడి ఖర్మఫలాల తీవ్రతను తగ్గించడమో లేదా మరు జన్మలలో అనుభవించేందుకు వెసులుబాటు కల్గిస్తాడే తప్ప పూర్తిగా పాపఫలాలను రద్దుచేయాలంటే మోక్షసాధన కల్పించడమే అవుతుంది.ఇది అర్చక,పురోహితులే కాదు భక్తులూ గమనించాల్సి వుంది.ఎక్కువగా దేవాలయానికి వచ్చే భక్తులు తమకున్న కష్టాలను చెప్పుకొని నివృర్తి ఎలాఅవుతుందని అర్చకుని అడుగుతారు.దానికి స్పందించిన అర్చకుడు సహజంగా తాను పనిచేస్తున్న దేవాలయంలో పూజలు చేయమని ప్రదక్షణలు చేయమని లేదా హోమాలు జరుపమని చెప్పడం జరుగుతుంది. దీనివల్ల ఖర్మ తీవ్రత తగ్గి ఉపసమనం కలిగితే ఆ పూజలు నిర్వహించిన అర్చకుడు తానే ఖర్మ తీవ్రతను తగ్గించగలిగానని తనకు తాను ఫీలయి,కర్త,ఖర్మ,క్రియకు రూపం కల్గించిన దేవాలయాన్ని,దేవుడ్ని మర్చిపోయి, తానే దేవునిగా భావిస్తున్నవారు అనేకులు ఇపుడు దర్శనమిస్తున్నారు.ఇలా చేయడం వల్లనే డబ్బు ఖర్చుపెట్టి అర్చకుడు చెప్పినవన్నీ చేసిన ఫలితం రాకపోతే ఇలాంటి సంఘటనలు జరుగుతూ వుంటాయి.ఎదురుగానో,ప్రక్కగానో తిట్టుకోవడం కొందరుచేస్తే మరికొందరికి కడుపు మండి దాడులకు పాల్పడ్డం జరుగుతుంది. అర్చక,పురోహితులు తమ పరిధికి మించి వ్యవహరించకూడదని ఈ సంఘటనవల్ల తేటతెల్లమవుతుంది.

అర్చక,పురోహితులు వ్యాపారదృక్పధానికి అలవాటు పడ్డారని చాలామంది సామాన్యులు సైతం చేసే విమర్శే ఇది. ధనవంతులు డబ్బుకు లెఖ్ఖ పెట్టరు.సామాన్యునుడే అప్పో.సప్పోచేసి తన ఖర్మనివృత్తి చేసుకోవాలని చూస్తాడు.అలాకాకపోతే ఇలా దాడులు జరపాల్సి ఉంటుందని మనకు ఒక హెచ్చరికగా మనం భావించాలి. మనం పాప ఖర్మలను నివృర్ధి చేయలేం కానీ,దానికి త్వరతిగతిన ఉపశమనం కల్గించగలమని అది ఎంతకాలమని తాము చెప్పలేమని మనం పూజాదికాలు చేయించుకునే వారికి తెలియ జెప్పాలి. అపుడు ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు.మన దగ్గరికి వచ్చేంతవరకు వారు ఖర్మఫలం అనుభవించి ఆతర్వాత వారి ఖర్మఫలం నివృర్ధి అయితే అది వారి అదృష్టమే తప్ప.మన గొప్పతనం కాదని మనం గుర్తుంచు కోవాలి. అలాగాక ఉపశమనం పొందిన వ్యక్తి ముఖస్తుతికోసం మనల్ని పొగిడి మీవల్లే నేను మంచి స్థితి పొందాను అంటే మనం మురిసిపోయి మనలో అహంభావం పెరిగిపోయి తద్వారా మనం ఇబ్బందులపాలు కావలసివస్తుంది. మన ఖర్మ ఫలితం బట్టే మనకూ కాలం బాగోగులు ఉంటాయని మనం గమనించాలి. మన టైం బాగున్నంత వరకు మనం చెప్పేదంతా జరుగుతూనే వేదంలా సాగుతుంది. మన టైం బోగోలేక పోతే మన పరిస్థితి దారుణంగా ఉంటుందని మనం గమనించాలి. ఇది చరిత్ర చెపుతున్న నగ్నసత్యం.ఎంతోమంది స్వాములు,పీఠాధిపతులు, జ్యోతిష్కర్తలు,పంచాంగకర్తలు,ప్రవచకులూ ఉన్నారు.ఇక మనమెంత అని సమయస్పూర్తిగా మెలగాలి.

### ఇక జపాలు చేసే వారిగురించి చర్చిద్దాం!

జపాలు అని చెప్పడం,జపాలు జరపడం ఇప్పటి కాలంలో అత్యంత దారుణమయ్యింది. అసలు జపాలు ఎందుకు చేయాలి? ఆయా గ్రహాల స్థితి గతుల్లో తేడాలకు ఉపశమనం కలుగజేయడానికి శాంతి కలుగడానికి జపాలు చేస్తాం.చేయిస్తాం.చేయాలని కోరతాం. ఇపుడు శాంతి నక్షత్రం కాని నక్షత్రాలకు కూడా జపాలు చేయించాలని పలువురు పురోహితులు సూచిస్తున్నారు.ఇది ఎంతటి దారుణమో వారు గుర్తించడంలేదు.ఇంటి పురోహితుడని ఒక ఆత్మీయునిగా భావించి అడిగితే ఆ ఇంటి యజమానిని మోసం చేయడం జరుగుతుంది.వారి గుడ్డి నమ్మకం నేను చెప్పిందే వారు నమ్ముతారు కనుక మనం మోసం చేయెచ్చని వారి అభిమతం. శాంతి నక్షత్రు కాని దానికి శాంతి జపాలు జరపించబడడం దారుణమైన తప్పని పురోహితులు తెలుసుకోవాలి.

**ఇక ఒకవేళ శాంతి నక్షత్రమే అయితే . . .** శాంతి జపం చేయడానికి వారు కుదిర్చేవారు పురోహితుని సన్నిహితులు, బంధువులు అవుతున్నారు.అయినా ఫర్వాలేదు.అయితే వాక్శుద్ధి లేని,జప మంత్రం తెలియనివారు కనీసం ఉచ్చరించలేని వారు వస్తున్నారు.ప్రతి నక్షత్రానికి ఇన్నివేల జపం ఉంటుంది. అది త్రికరణ సుద్దిగా చేయాలి.అలా జరగడంలేదు. అందువల్ల ఈ శాంతి జపం చేసుకున్నవారికి ఉపశమనం కలుగక వారు ఇబ్బందులు పడుతున్నారు.ఈ ఖర్చు పెట్టిన యజమాని ఈ పాపఖర్మలు పురోహితునికే అని సమాధాన పడుతున్నాడు.వాక్శుద్ది లేని ఖాళీగా ఉన్న చాలామంది బ్రాహ్మణులు జపాలకు వస్తూ ఉంటారు.వారి అవసరాలకోసం జపాలకు వెళ్తున్నా,జపమంత్రం తెలుసుకుని,కాగితంమీద వ్రాసుకొని అది ఎన్నివేలసార్లు చేయాలో ఆప్రకారంగా చేయాల్సి ఉంది.కానీ దారుణం.చాలామంది డబ్బుపై యావ(ధ్యాస) తప్ప,తాము చేసే జపశ్లోకం పట్ల,చేసే విధానం పట్ల శ్రద్ధవహించాల్సిఉంది. అంతే కాదు దానాలు తీసుకున్నవారు మనకు ఉచితంగా వస్తువులు వస్తున్నాయనే ఆనందాన్ని చేసుకుంటున్నారు. దానికి ప్రత్యమ్నాయంగా తాము కూడా నివృత్తికొరకు గాయత్రీమంత్రం కొన్ని వందలసార్లు చేయాలన్నది విశ్మరిస్తున్నారు.తస్మత్ జాగ్రత్త! .–ఓరుగంటి మల్లిక్.

# ధూపదీపనైవేద్యాల పథకంకు ఇక మంగళమేనా?

## దీనిపై పోరాడెదెవరు?

2007లో ఉమ్మడి రాష్ట్రప్రభుత్వంలో డా॥వై.యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అర్చకులకోసం ధూప దీప నైవేద్య పథంను అమలులోకి తెచ్చారు. ఈ పథకంద్వారా దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న దేవాలయాల నిర్వహణ కోసం నెలకు రూ.2వేల 500రూపాయలు ఆ దేవాలయ అర్చకునికి ప్రభుత్వం అందజేస్తుంది. దీనిలో వెయ్యిరూపాయలు దేవునికి దీపం పెట్టేందుకు నూనెకు అయ్యే ఖర్చు మరియు నైవేధ్యానికొరకు రూ.1500రూపాయలు కేటాయిస్తూ ఇచ్చారు. రాజశేరరెడ్డి మరణం వరకు క్రమంతప్పక అర్చకులకు అందుతూనే ఉన్నాయి. ఆతర్వాత రోశయ్య ముఖ్యమంత్రి అయినతర్వాత కొంతజాప్యంతో అర్చకులకు అందుతూనే ఉన్నాయి. ఆతర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నుండీ ఇప్పటి వరకూ ఏ అర్చకునికి ఈ పథకంక్రింద పైకం అందడం లేదు. కిరణ్ తర్వాత రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అటు తెలంగాణాలోనూ, ఇటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ తగు నిధులు మంజూరుకాలేదు.

ఈ కేటాయించే రూ.2,500 చాలడం లేదని, దీన్ని రూ.5000ల వరకు పెంచాలని అర్చకులు ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు. **కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక పోయిందన్న సామెతలా** ఆ ఇచ్చే రూ.2500లు దేవాదాయశాఖ ఎగ్గొట్టేసింది. ఈ పథకం క్రింద తెలంగాణాలో 1800 దేవాలయాలు ఉన్నాయి. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 2వేల 500 దేవాలయాలు ఉన్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇంకా ఈ పథకం క్రింద చేర్చాల్సినవి సుమారు మరో 3వేలకు పైగా ఉన్నాయన్నది ప్రాధమిక అంచనా.

ఈ పథకం క్రింద దేవాలయ అర్చకులకు మాత్రమే వినియోగపడాలని ప్రభుత్వం నిర్ధేశించింది. అయితే రాజకీయ పలుకుబడితో శాసనసభ్యుల అనుయాయులు ఎక్కువమంది తెలంగాణా ప్రాంతంలో బ్రాహ్మణేతరులు ఈ ధూపదీప నైవేద్య పథకం ద్వారా లబ్ది పొందారు. ఇలా ఆ ప్రాంతంలో ఈ పథకం దుర్వినియోగం అయ్యింది. అధికారులకు తెలిసినా సత్వర చర్యలు తీసుకోలేకపోయారు. కిరణ్ మంత్రివర్గంలో దేవాదాయశాఖామాత్యులుగా ఉన్న రామచంద్రయ్య గతంలో లబ్దిపొందిన వారికి కాకుండా కొత్తవారికి ఈ పథకం ద్వారా లబ్ది పొందే అవకాశ కల్పిస్తామని వెల్లడించారు. **కొత్తవారికి అలాఉంచి పాతవారికే దిక్కులేని స్థితి ఏర్పడింది.**

**గత మూడేళ్ళగా ఈ పథకం అటకెక్కిందనే చెప్పాలి. దీన్ని అర్చక, పురోహిత సంఘాలు గానీ, రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాలు కానీ, జాతీయస్థాయి బ్రాహ్మణ సంఘాలు గానీ, ఆయా సంఘాల నాయకులుగానీ పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి.**

అర్చకుల సమస్యలను గతంలో **"యజ్ఞోపవీతం"**పత్రికలో ఏకరువు పెడ్తే శ్రీకామరాజు నరేంద్ర అనే బిల్డర్ స్పంధించి న్యాయపరంగా (లీగల్) పోరాటానికి అవసరమైన కోర్టు ఖర్చులు, లాయర్ ఫీజులు చెల్లించగలమని ముందుకు రాగా ఆ విషయాన్ని **"యజ్ఞోపవీతం"** పత్రికలో వెల్లడించినా ఏ అర్చక సంఘం కానీ, ఏబ్రాహ్మణ సంఘం వారు కానీ స్పంధించి వినియోగించుకోలేదు.

గ్రామీణ ప్రాంతాల్లో అనాదిగా తాత తండ్రుల కాలం నుండి నమ్ముకొని ఆ దేవాయంలో అర్చకత్వం చేస్తున్న వారి పరిస్థితి దుర్భరంగా మారిపోయింది. వారిని ఆదుకొనే ప్రభుత్వం లేదు. వారి కోసం ఏర్పాటు చేసిన అర్చక, పురోహిత సంఘం గాని, తోటి బ్రాహ్మణులైన వారిని ఆదుకోవడంలో మనవంతుగా పోరాటం సాగించాలన్న లక్ష్యంలేని బ్రాహ్మణ సంఘాలు ఉన్నాయంటే సిగ్గుపడాలి. ఇకనైనా తగు పోరాటం జరపకపోతే అర్చకులన్నవారు ఇక గ్రామీణ ప్రాంతాల్లో నివసించలేరు. పట్టణాల్లో జీవించేందుకు అర్థికస్థోమత లేక వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. అర్చకుల ఉసురు అటు ప్రభుత్వ నేతలకు, ప్రభుత్వ అధికార్లకే కాదు. ప్రజలకందరికీ ఆపాదిస్తుంది. ఇలా శాపనార్థాలు పెట్టుకుంటూ, మనల్ని మనం తిట్టుకుంటూ కాలం గడపకుండా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రెండు ప్రభుత్వాలమీద ఒత్తిడికి కేంద్రప్రభుత్వాన్ని కలిసి సానుకూలంగా సమస్య పరిష్కారానికి కృషిచేయాలని అర్చక, పురోహిత సంఘాలవారికి మరియు హోదాలు పెట్టుకొని ఊరేగుతున్న బ్రాహ్మణ సంఘం నేతలు ఈ విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలని **"యజ్ఞోపవీతం"** వారికి విజ్ఞప్తి చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో అయితే భారతీయ జనతాపార్టీకి చెందిన వ్యక్తే మాణిక్యాలరావు దేవాదాయశాఖామంత్రిగా ఉన్నారు. ఆయన పదవీబాధ్యతలు చేపట్టి ఆరునెలలు కాబోతున్నా ఆయన ఏనాడూ అర్చకుల సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవు. దేవాదాయ శాఖద్వారా ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు పెడ్తానని, దేవాలయాలలో అన్నదానాలు పెడతానని, కొన్ని చోట్ల నిత్యాన్నదానాలు ప్రారంభించారే గానీ, దేవాలయాల ఆలనాపాలనా చూసే అర్చకుల బాగోగులను పరిశీలించి, ధూపదీపనైవేద్య పథకం సమర్ధవంతంగా తెలంగాణా, ఆంధ్రరాష్ట్రాల్లో నిర్వహించే చర్యలు తీసుకోవాలని వారిని కోరుతున్నాం. అయితే ఆంధ్రరాష్ట్రానికి చెందిన అర్చక, పురోహిత సంఘ నేతలు మాణిక్యరావును తమ సమస్యలివి. పరిష్కరించండి అని కోరినట్లు కూడా పత్రికల్లో వార్త చోటుచేసుకోలేదు.

చర్చీలలో వేలకు వేలు జీతాలిచ్చి పాస్టర్‌లను ఆయా మత సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. అలాగే ముస్లీంలకు ప్రతి మసీదుకు ముస్లీలు ఉన్నారు. వారి ఆలనాపాలనా ఆయా మత సంస్థలు చూసుకుంటున్నాయి. ఏటూ దిక్కులేనివారు హిందూదేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులది. బిజేపిపార్టీ వ్యక్తి దేవాదాయమంత్రిగా ఉన్నందున అర్చకుల సమస్యలను పరిష్కరించాని కోరుతున్నాం**ఓరుగంటి మల్లిక్**

క్రోధం, అసహనం అన్నవి అవగాహనకు అడ్డొచ్చే జంట శత్రువులు.

## వార్తలు

## అంచెలంచెలుగా ఎదుగుతున్న అమెరికా అసెంబ్లీమాన్ చివుకుల ఉపేంద్ర



ఆమెరికాలో ప్రముఖాంధ్ర ప్రముఖుడు, మహితైషుడు చివుకుల ఉపేంద్ర న్యూజెర్సీ అసెంబ్లీకి ఏడు పర్యాయాలుగా శాసనసభ్యునిగా ఎన్నికవుతూ శాసనసభా ఉపసభాపతిగా కొనసాగుతున్నారు. **ఉపేంద్రను ప్రజావసరాల శాఖ కమీషనర్ (మంత్రి స్థాయి పదవి)గా నియమిస్తూ న్యూజెర్సీ క్రిష్‌క్రిస్టీ ఉత్తర్వులు జారీ చేశారు.** అక్టోబరు 6వ పదవీ బాధ్యతలు చేపట్టిన ఉపేంద్ర ఈ పదవిలో ఆరేళ్లపాటు కొనసాగుతారు. రెండు తెలుగురాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు పంపిన పక్షంలో.... విద్యుత్తు రంగంలో అనుభవం ఉన్న తాను సౌర, వాయు విద్యుత్తు ఉత్పాదన ప్లాంట్ల ఏర్పాటులో సహకారం అందిస్తానన్నారు. మాతృభాషపై అపార వాత్సల్యం గల ఉపేంద్ర అన్నారు. **(ప్రముఖాంధ్ర అక్టోబరు సంచిక సౌజన్యంతో)**

## ఉచ్చావాసుదేవ పరబ్రహ్మ శాస్త్రికి సన్మానం




తెలంగాణ ప్రభుత్వం, తెలుగు అకాడమి మరియు ఆర్కలాజికల్ డిపార్ట్‌మెంట్ వారందరు కలిసి అక్టోబరు 21వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో వుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రికి సన్మానం చేశారు. కాకతీయుల చరిత్రను ఆమూలాగ్రంగా శోధించి రూపొందించిన వ్యక్తివీరే. శాసనాల కోసం కొండలను, గుట్టలను అడవులను మరియు ఊర్లను లెక్కచేయకుండా తిరిగి వాటన్నిటిని సేకరించి ప్రాచీన భాషలలో ఉన్న వాటిని అవలీలగా, సునాయాసంగా చదివి అర్థవివరణలను రూపొందించి అనేక శాసన సంబంధ పుస్తకాలను రచించిన మహావ్యక్తి.

## శతక ధారణకు జొన్నవిత్తులకు ప్రపంచ రికార్డు



**గుంటూరు:** తెలుగు పద్యానికి ప్రపంచస్థాయి గుర్తింపు లభించింది. ప్రముఖ సిని కవి, దర్శకుడు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు రచించిన **"నైమిశ వెంకటేశ శతకం"**లోని 108 పద్యాలను 1850 మంది ధారణపట్టి ఏకకాలంలో ఏక కంఠంతో గానం చేశారు. గుంటూరు సంపత్‌నగర్‌లోని శ్రీశారదాపరమేశ్వరి అమ్మవారి దేవాదేవాలయ ప్రాంగణంలో అక్టోబరు 19న ఈ కార్యక్రమం జరిగింది. నైమిక శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్, శ్రీలక్ష్మీనృసింహ భజన మండలి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమాన్ని **"తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"** ప్రతినిధులు పరిశీలించారు. 108పద్యాల గానం అనంతరం **తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ చింతపట్ల వెంకటాచారి** తాము సంస్థ తరపున కార్యక్రమాన్ని ప్రపంచ రికార్డుగా ప్రకటించారు. ఈ సందర్భంగా కవి జొన్నవిత్తులక, నిర్వాహకులు పరాయతం నారాయణచార్యలకు ప్రపంచ రికార్డు ధ్రువపత్రాన్ని అందించారు.

## సంఘసేవకుడిగా రంగసాయికి ఘనసత్కారం




**భీమవరం:** ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక కార్యక్రమాల్లో **"పశ్చిమ"** జిల్లాలో సామాజిక సేవా కార్యకర్తగా విశిష్ట సేవలు అందిస్తూ అనేక మందికి స్ఫూర్తిని ఇస్తున్న సంఘ సేవకుడు చెరకువాడ రంగసాయిని **నన్నయ్య యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ జార్జ్ విక్టర్ ఘనంగా సత్కరించారు.** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్‌కు అనేక విధాలుగా రంగసాయి సహకారం అందిస్తున్నారని, రూరల్ ప్రాంతాల్లో శిబిరాల నిర్వహణకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు అనునిత్యం చేస్తూ ఒక స్ఫూర్తిని ఇస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన సేవలకు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు ముఖ్య సలహా సంఘ సభ్యుడిగా నియమించామన్నారు. రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త అధికారి డాక్టర్ పి.రామచంద్రరావు, కేంద్ర ప్రభుత్వ ఎన్ఎస్ఎస్ ప్రతినిధి డాక్టర్ గోకుల్ కృష్ణలు మాట్లాడుతూ ఆయన సేలు అద్వితీయమన్నారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె.రఘుబాబు, ఫైనాన్షియల్ అధికారి డాక్టర్ శ్యామలా రంగ సాయి సేవలు కొనియాడారు.అనంతరం రంగసాయిని దుశ్శాలువాతోనూ,జ్ఞాపికతోనూ సత్కరించారు.(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి)

## ఆదర్శనీయుడు ఏఎస్‌రావు



**పాలకోడేరు:** ప్రముఖ అనుశాస్త్రవేత్త, పద్మశ్రీ, పద్మభూషణ్ డాక్టర్ అయ్యంగారి సాంబశివరావు (ఏఎస్‌రావు)ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రిటైర్డ్ మేనేజర్ ఐసీఎల్‌సివిపి మూర్తిరాజు అన్నారు. ఏఎస్‌రావు శతజయంతిని పురస్కరించుకుని మోగల్లులో అక్టోబరు 18న ఆయన విగ్రహానికి గ్రామస్తులు, ఈసీఐఎల్ రిటైర్డ్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పివిపి మూర్తి రాజు, ప్రొఫెసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏఎస్‌రావు పేదరికంలో పుట్టినప్పటికి చదువు పట్ల ఆయనకున్న పట్టుదలతో అనుశాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. అటువంటి వ్యక్తి మోగల్లులో జన్మించడం మనందరి అదృష్టమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.38,116ల నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం హెచ్ఎం కె.సాయిసూర్యనారాయణ, తెలుగు పండిట్ కె.హరినాగప్రియను సత్కరించారు. ఈ కార్యక్రమలో ఎంపిటీసి సభ్యుడు శివరామరాజు, చేబోలు శ్రీరామచంద్రమూర్తి, కె.వెంకట సత్యసూర్యనారాయణరాజు, కలిదిండి సూర్యనారాయణ రాజు, చిల్లా జాన్‌బాబు, ఈసీఐఎల్ సిబ్బంది రమణమల్లికార్జునరావు, గోపాలశర్మ, పి.పాండురంగా రావు, డాక్టర్ కెవిఎస్ఎన్‌రాజు పాల్గొన్నారు.(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం.)

**జరిగినదానికోసం బాధ, జరగనున్నదానికోసం భయం లేకుండా, జరుగుతున్న పనిపై శ్రద్ధ ఉన్నవాడే ఉత్తముడు.**




# రెండో ఉత్తమ లిపి- తెలుగు

**కొరుక్కుపేట:** ప్రపచంలోనే రెండో ఉత్తమ లిపిగా తెలుగుభాషకు గుర్తింపు లభించినట్లు మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు మాడభూషి ససంపత్ కుమార్ వెల్లడించారుథాయ్‌ల్యాండ్‌లోని బ్యాంకాక్‌లో ఇంటర్నేషనల్ అల్ఫాబెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన రెండవ ప్రపంచ లిపుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. సమగ్రమైన పత్ర సమర్పణ చేశారు. అక్టోబరు 17వ తేదీ చెన్నై చేరుకున్నారు. ఈ సందర్భంగా మాడభూషి సంపత్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. బ్యాంకాక్‌లో జరిగిన సదస్సుకు 33 దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. భారత దేశం నుంచి తెలుగు, కన్నడం, మళయాలం, బెంగాలీ, మరాఠి, గుజరాతీ, ఉర్దూ తదితర భాషలకు చెందిన ప్రతినిధులు వచ్చారని పేర్కొన్నారు. **క్రీస్తు పూర్వ 400 సంవత్సరాల నుంచి తెలుగు లిపి ఉనికి స్పష్టంగా ఉందని, భారతదేశంలో క్రీ.పూ.3500 సంవత్సరాల నుంచి బ్రహ్మీ లిపి ఉందని తెలిపారు. బ్రహ్మీ లిపి నుంచి భారతీయ భాషలన్నీ తమ లిపిని పొందాయని పేర్కొన్నారు.** శాత వాహన, పల్లవ, వేంగి, చాళుక్య, కాకతీయ మొదలైన పేర్లతో తెలుగు ఆయా కాలాల్లో మార్పు చెందుతూ లిపిగా స్థిరపడినట్లు తెలిపారు. తాను సమర్పించిన పత్రాన్ని తొమ్మిది మంది న్యాయ నిర్ణేతలు, 50 మంది పరిశీలకు ధ్రువీకరించారని పేర్కొన్నారు. పత్ర సమర్పణకు న్యాయ నిర్ణేతల్లో మంచి స్పందన రావడమే కాకుండా సుందరమైన తెలుగు లిపి అని ప్రశంసించారని తెలిపారు. కొరియా లిపికి మొదటి స్థానం, తెలుగుకు రెండో స్థానం లభించిందని పేర్కొన్నారు. రెండవ ప్రపంచ లిపుల సమ్మేళన అధ్యక్షులు డా॥డి.సూన్ జిక్‌బే నుంచి రెండవ ఉత్తమ లిపిగా ఎన్నికైన తెలుగుకు అభినందనా పత్రాన్ని అందుకున్నానని మాడభూషి సంపత్ కుమార్ తెలిపారు.


# అమరావతి - రాజధాని?



**వా**స్తు నైసర్గికం బాగుంది. అని నిర్ణయించబోనున్నారు. నిర్ణయం అయినా అవ్వకపోయినా! ఒక విషయం ప్రస్తావిద్దాం. బౌద్ధ క్షేత్రంగా మనకు ఊహవచ్చిన దగ్గర నుండి ఎప్పుడయినా దాని వృద్ధిని చూశామా? ఈ మధ్యకాంలో ఒకసారి మాత్రం **"బౌద్ధయాగం"** ఒకతే జరిగింది. కాలచక్రపూజ. అయితే వాస్తు నైసర్గికం చూస్తే కృష్ణా - గుంటూరు జిల్లాలో వ్యవసాయరీత్యా అత్యధిక స్థాయి పంటలు పండే ప్రాంతం - ఒకమాటలో చెప్పాలి అంటే కృష్ణా - గుంటూరు జిల్లాలకు సరిపడ కూరల సరఫరా ఈ ప్రాతంతోనే అవుతూ వుంటుంది. యింకా యితర ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ జరిపే స్థాయి వ్యవసాయ భూమి కాని ఆ ప్రాంతాలలో వ్యవసాయదారులు వ్యవసాయం ద్వారా నిల్వపెట్టినది చాలా తక్కువ అని అందరూ చెబుతూ ఉంటారు అక్కడివారు. మరొక విషయం ఏమిటి అంటే రెండవ జనరేషన్ వారు వారి ఆస్తి అనుభవించే విషయంలో చికాకులు పడుతున్నట్లు ప్రత్యక్ష సర్వే. కృష్ణా నుండి గంటూరు తెనాలి వైపు పారే రెండు కాలువలు దక్షిణానికి వెడుతున్న కారణంగా ప్రకాశం బ్యారేజీ నుండి ఎన్‌ఆర్‌ఐ హాస్పటల్ వరకు మరియు యూనివర్సిటీ ప్రాంతం వరకు కూడా సమస్యలు లేకుండా అభివృద్ధిగా సాగే సంస్థలు ఒకటీ లేవనే చెప్పాలి. అయితే అమరావతి దగ్గర్లో అటువంటి ప్రయత్నాలు జరుగలేదు కావున ఫలితాలు తెలియవు. యిక పెనుమాక గ్రామం దాకా వస్తే తూర్పు - ఈశాన్య కొండ వృద్ధిని తగ్గిస్తుంది. అమరావతీ నుండి కొంత వరకే రావడం శ్రేయస్కరం విజయవాడ గుంటూరు హైవే వరకు రాజధాని నిర్మాణం సాగితే 100% వృద్ధి శాంతం పొందగలవు. పెనుమాకకు కూడా వచ్చినా ఈశాన్య కొండ దోషం తగులుతుంది. హైవేవరకు వస్తే సీతానగరం ఈశాన్యం కొండ వస్తుంది. అసలు బౌద్ధక్షేత్రాలు సింగపూర్, మలేషియా వంటివి అంత వృద్ధిలో ఉంటే గతంలోనే ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రం అమరావతి ఎందుకు డెవలప్ కాలేదు. వైగా మరుగునపడింది. ఎందుకు ఆలోచించరా? వుండవల్లి గుహలు ఎప్పటి నుండో పర్యాటక శాఖ పరిధిలో ఉన్నా ఎంత శాతం వృద్ధి పొందింది? ఒకసారి ఆలోచించండి. నూజివీడు ప్రాంతంలో రాజులు ఎక్కువ కాలం వంశపారంపర్యంగా పరిపాలన చేసిన చరిత ఉన్నది. అటువంటి ప్రాంతం వదిలి ఏరాజరిక చరితా సరిలేని అమరావతి ఎంచుకోవడం ప్రయోగం చేయడమే అవుతుంది. అనేది లోకల్‌గా 25 సంవత్సరాల వాస్తు పండితుడిగా నా అనుభవం. నాకూ ఈ చుట్టు ప్రక్కల గ్రామాల చరిత, వృద్ధి శాతం వాస్తు విషయం తెలిసి చెబుతున్న అంశం. అమరావతి నుండి అతి తక్కువ క్షేత్రమే వాస్తుకు అనుకూలం. ఉత్తరం కృష్ణకు కట్ట ఎగువగా ఉండి,గ్రామాలు పల్లంగా ఉన్న కారణంగా ప్రస్తుతం నేతలు ఊహించిన రీతిగా అంతా వాస్తుసౌక్యం ఉన్న భూమి మాత్రం కాదు. ముందు తరాలవారికి ఇబ్బంది కలుగుతుంది. మంగళగిరి ఎయిమ్స్ వరకు మందగమనం అయినా మంచి ఫలితాలు తీసుకోగలదు. శాశ్వత నిర్మాణాలు ఒకసారి స్థలచరిత చదివి తెలుసుకొని ముందుకు వెళితే మంచిది. నూజివీడు ప్రాంతం పరిపాలనలో అంతర్భాగం చేస్తేనే మరలా చరిత వృద్ధికి వెళుతుంది.

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!**

జీవన భృతి గురించి నిరంతరం ఆందోళనం చెందే స్థితి కంటే అధ్వాన్నమైనది లేదు.





# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గత సంచిక తరువాయి



**శ్రీ**మహాదేవుండిట్లు చెప్పదొడగెను. పర్వత రాజనందినీ ఒండొకనాడు సర్వాలంకారభూషి తుడైన శ్రీరాముడు తన అంత:పురమున రత్నసింహా సనాధిష్ఠుడై ఉండెను. నీలోత్పళ దళశ్యాముడూ, కౌస్తుభమనీధరితుడైన శ్రీరామచంద్రునికి రత్నదండయుతమైన సీతాదేవి వింజామర వీచుచుండెను. అతడానంద మకరంద రంజితుడై తాంబూల చర్వణాదులతో సీతను రంజింప చేయుచుం డెను. ఆ సమయమున శ్రీరాముని దర్శించుటకై దేవర్షి నారద మునీంద్రుడు దివికి దిగి, రామ నివాస భవనమునకు వచ్చుట చూచి, శ్రీరాముడున్నట్లుండి లేచి నిలిచ సీతాసమేతుడై నారద మహర్షికి చేతులు జోడించి నమస్కరించెను. ఉచితాసనము చూపి, ప్రీతి పూర్వకముగా **"నారద మునీంద్రా! మావంటి విషయాసక్తులైన మానవులకు మీ దర్శనము దుర్లభము. మా పూర్వజన్మ సుకృతము గా మీ దర్శనము లభించినది. ఏలనన పుణ్యకతనముననే సాంసా రిక జనులకు సత్సాంగత్యము లభించును. మునీశ్వరా! మీ దర్శన ముతో కృతార్థుడనైతిని. మీరు వచ్చిన కారణమేమో, మీకు నా వలన జరిగే కార్యమేమో తెలుపుడు. అవశ్యము నెరవేర్చగల వాడను. ఆజ్ఞాపించుడు. ఇప్పుడే పాలించగలవాడను."**

నారదుడు చిరుమందహాసము చేయుచూ భక్తవత్సలుడైన శ్రీరామునితో – రామా! నీవు సామాన్యుని వలె పలికి, ఏల మో హింప చేయుచున్నావు, రామా! నీవు సంసారినని చెప్పుకొంటివి, నిజమే! సమస్త లోకమునకూ ఆది కారణమైన మాయ మీ గృహిణి కదా! ప్రభూ! మీ సన్నిధి మాత్రముననే మాయ నుండీ బ్రహ్మ అదిగాగల వారందరూ ఉద్భవిస్తున్నారు. సత్వరజస్తమయమైన మాయ మిమ్ము ఆశ్రయించే కదా సదా భాసించుచున్నది. ప్రాణులను ఉత్పత్తి చేయుచున్నది.

త్రిలోక గృహరూపమున మాయరూపిణి యను గృహిణి తో మీరే గృహస్థులుగా ఉన్నారు. మీరే విష్ణువు, జానకియే లక్ష్మీదేవి. నీవు శివుడవు, ఆమె పార్వతి. నీవు బ్రహ్మవు, ఆమె సరస్వతి, నీవు సూర్యుడు, ఆమె ప్రభ. నీవు చంద్రుడవు, ఆమె రోహిణి, నీవు ఇంద్రుడవు ఆమె ఇంద్రాణి, నీవు అగ్నివి, ఆమె స్వాహాదేవి. ప్రభూ! రామా! నీవు కాలరూపుడవైన యముడవు, ఆమె సంయ మిని, జగత్ప్రభూ, జగన్నాథా! నీవు నిర్రుతి, మంగళ స్వరూపిణి యగు సీత తామసి, నీవు వరుణుడవు, శుభలక్షణ జానకి భార్గవి, నీవే వాయుదేవుడవు సీతయే సదాగతి. రామా నీవు కుబేరుడవు, సీతయే సకల సంపత్తి. నీవు లోక సంహారకు డవగు రుద్రుడవు, సీత రుద్రాణి.


రాఘవా! సత్యం చెప్పాలంటే – లోకములో నున్న పురుష వాచకములన్నియూ నీవే! స్త్రీ వాచకమంతా జానకియే! ఆ కారణముగానే ప్రభూ! మీ ఇరువురికన్నా భిన్నమైనది ఈ మూడు లోకములలోనూ లేదు. మీ అభాసము వలననే ఆ విర్భూతమైన అజ్ఞానము అవ్యాకృతమనబడుచున్నది. అద్దాని నుండి మహత్త్వమూ, మహత్తత్వము నుండీ హిరణ్యగర్భుడూ, హిరణ్య గర్భుడు నుండీ సర్వాత్మక లింగదేహమూ ఉత్పత్తి యగుచు, అహం కారము, బుద్ధి, పంచ ప్రాణములు, దశేంద్రియములు అను కూటము లచే ప్రాజ్ఞులు జన్మమృత్యు సుఖదు:ఖాది ధర్మములు గల లింగ దేహమని అందరు.

అనిర్వచననీయమూ, అవిద్యయే ఈ జీవునకు కారణో పాధియని చెప్పబడినది. శుద్ధ చేతనమునకు స్థూల సూక్ష్మ కారణము లను మూడు ఉపాదులున్నవి. ఆ ఉపాదులు కలిగివున్నందునే జీవు డనబడుచున్నాడు. అది లేనివాడు పరమేశ్వరుడు అనబడుచున్నాడు. రాఘవా! జాగ్రత్త స్వప్న సుషుప్తి నామములు గల మూడు విధముల సృష్టి యున్నది. నీవు ఆ మూడింటికన్నా విలక్షణుడవు. ఈ సమస్త జగత్తు నీవల్లనే ఉద్భవించినది. నీయందే స్థితి బొందియున్నది. నీ యందే లీనమగుచున్నది. సర్వమునకూ నీవే కారణము. తనను జీవునిగా ఎంచుకొనుటచే మానవునికి భయము కలుగుచున్నది. అతడే నేను పరమాత్మయని తెలియ కలిగినపుడు సంపూర్ణముగా భయదు:ఖముల నుండీ విడివడ కలగుచున్నాడు. చిన్మయ జ్యోతి స్వరూపుడవగు నీవే సమస్త శరీరముల నుండీ వారి బుద్ధులను ప్రకాశింపజేయు చున్నావు. ఇక్కారణముననే నీవు సర్వులకూ ఆత్మవైయున్నావు. నీ యందు సమస్త జగత్తు కల్పన చేయబడు చున్నది. నీ యొక్క జ్ఞానము కలుగుటతోడనే అది యంతయు నీ యందే లీనమగుచున్నది. కావున మానవుడు సదా జ్ఞానమునకై అధ్యయనము చేయవలెను. నీ పాదపద్మయుగళము నందు భక్తి ప్రపత్తులు కలిగిన వారికి మాత్రమే క్రమముగా జ్ఞానప్రాప్తి కలుగును. ఎవరు భక్తి యుక్తులో వారే నిజముగ ముక్తి పాత్రులగుదురు. రామ ప్రభూ! నేను నీకూ నీ భక్తులైనవారికి దాసానుదాసుడను. కావున నీవు నన్ను మోహింపచేయక నాయందనుగ్రహము చూపుము. దేవా నీ నాభికమలము నుంచి ఉద్భవించిన బ్రహ్మ నాకు తండ్రి. కావున నేను నీకు మనవడను. ప్రభూ నీ భక్తుడనగు నన్ను అనుగ్రహిం పుము.

ఈ విధముగ పలుమారులు ప్రణామములు చేసిన నార దుడు నేత్రములందు ఆనందభాష్పములు నింపుకున్నాడు.

రఘునాథా! నన్ను బ్రహ్మ నీవద్దకు పంపియున్నాడు. భువిని

మిగతా ప్రక్క పేజీలో . . .



**13వ పేజీ తరువాయి . . .**

నీ అవతారము రావణ వధ నిమిత్తార్థమే జరిగినది. కానీ నిన్ను దశరథ మహారాజు రాజ్యపాలనకై అభిషిక్తుణ్ణి చేయుచున్నాడు. రామా ప్రభూ! రాజ్యపాలనము నందు నిరతుడవై రావణ సంహారము కావించనిచో భూభారము బాపుటకు నీవు చేసిన ప్రతిన యేవగును? నీ ప్రతిజ్ఞను నెరవేర్చుము రామ ప్రభూ యని త్రిలోక సంచారి నారదమహర్షి అనగా రాముడు చిరుమందహాసవదనుడై –**"నారదా! నేనెరుంగని విషయమా? నేను చేసిన ప్రతిజ్ఞను తప్పక నెరవేర్తును. నాకు తెలియని విషయమా? కానీ కాలక్రమమున ఎవరెవరి ప్రారబ్ధకాలమేతెంచునో వారిని (అద్వైత్యులను) సంహరిస్తూ, క్రమముగా ధరణీ భారము తగ్గింతును. రావణ వధ నిమిత్తార్థమే దండకారణ్యము వెళ్లుచున్నాను. పదునాలుగేండ్లు జటాధారి నయ్యెదను. దుష్ట స్వభావుడూ, ధూర్తుడైన రావణుని సీతాపహరణం కారణం చేసుకుని రావణుని సకుటుంబముగా సంహరింతును. ఇది నా శపథం."**

శ్రీరాముని ప్రతిజ్ఞ విని నారదుడు సంతోషించి, ముమ్మారు ఆయనకు నమస్కార ప్రదక్షణం చేసి – ఆయన అనుజ్ఞతో నారదుడు ఆకాశ మార్గమున దేవలోకము కేగెను.

ఈ నారద, శ్రీరామ సంవాదమును నిత్యమూ భక్తితో పఠించువారు, ఆలకించువారు, సంసార బంధవిముక్తులై దేవతలకు సహితము అత్యంత దుర్లభమైన మోక్షపరమును పొందెదరు.

**మిగతా వచ్చే సంచికలో**

**మన సంకల్పములోన శ్రీశైలస్య తరువాత . . .**

**హైదరాబాద్ వారు**

**శ్రీశైలస్య వాయువ్యప్రదేశే, కృష్ణా గోదావర్యో: మధ్యప్రదేశే అని చెప్పవలెను.**

**విజయవాడ వారు**

శ్రీశైలస్య ఈశాన్యప్రదేశ్, కృష్ణా గోదావర్యో: మధ్యప్రదేశ్ (ఆ చెప్పవలెను)

**గుంటూరు వారు**

శ్రీశైలస్య ఈశాన్యప్రదేశ్, కృష్ణా కావేర్యో: మధ్యద్రేశే (అని చెప్పవలెను)

**తిరుపతి, చెన్నైవారు**

శ్రీశైలస్య ఆగ్నేయప్రదేశ్, కృష్ణా కావేర్యో: మధ్యప్రదేశే (అని చెప్పవలెను)

**మహానందీ ఇత్యాది ప్రాంతం వారు**

శ్రీశైలస్య నైఋతి దిగ్భాగే, కృష్ణా కావేర్యో: మధ్యప్రదేశే (అని చెప్పవలెను)

**విశాఖపట్టణం వారు**

శ్రీశైలస్య ఆగ్నేయప్రదేశే, గంగా గోదావర్యో: మధ్యప్రదేశే (అని చెప్పవలెను)

**కాశీ ఢిల్లీవారు**

మేరో: దక్షిణదిగ్భాగే వింధ్యస్య ఉత్తరదిగ్భాగే (అని చెప్పవలెను)

(ఇది ఆంధ్రదేశములో వాడుకలో ఉన్న సంకల్పమును అనుసరించి వ్రాసినవి)

వే"మన"చెప్పిన పద్యం("సత్యం")

*చేటు వచ్చెనేని చెడనాడు దైవంబు*
*మేలు వచ్చేనని మెచ్చుదన్ను*
*చేటు మేలు తలప జేసిన కర్మముల్*
*విశ్వదాభిరామ వినుర వేమ.*

భావం: ఏదైనా కష్టం వచ్చినపుడు దైవాన్ని తిడతారు. తమకు మేలు జరిగినప్పుడు తమ ప్రతిభను మెచ్చుకుంటారు. ఏమైనా జరగడం, జరగకపోవడం మన మీద ఆధారపడి ఉంటుంది. కానీ మన ప్రయత్నంలోనే లోపం ఉందని తెలుసుకోలేకదేవుడిని తిడుతుంటారు. చెడిపోయిన పనికి మనదేనని గ్రహిస్తే మనలో ఆలోచన పెరుగుతుందంటారు వేమన.

ప్రముఖుల నెల జీతాలు

| ముఖ్యమంత్రులు | రాష్ట్రం | నెలజీతం |
|---|---|---|
| కే.సి.ఆర్ | తెలంగాణ | 2లక్షలు |
| నారాచంద్రబాబు | ఆంధ్ర | లక్షరూ॥ |
| ప్రకాష్‌సింగ్ | పంజాబ్ | లక్ష రూ॥ |
| నితీష్‌కుమార్ | బీహార్ | 99,500 |
| తరుణ్‌గోయల్ | అస్సాం | 83వేలు |
| ఓమర్‌అబ్దుల్లా | జమ్మూ | 70వేలు |
| ప్రిద్వీరాజ్‌చౌహాన్ | మహారాష్ట్ర | 57వేలు |
| శివరాజ్‌సింగ్ | మధ్యప్రదే | 50వేలు |
| వసుంధరారాజ్ | రాజస్థాన్ | 25వేలు |
| మనోహర్ పరికర్- | గోవా | 20వేలు |
| మమతా బెనర్జి | ప.బెంగాల్ | 8వేలు |
| జయలలిత | తమిళనాడు | 1రూ॥ |
| ప్రధాని- మోడి | ఇండియా | లక్షా35వేలు |
| రాష్ట్రపతి-ప్రణబ్ | ఇండియా | లక్షా50వేలు |

# జ్యోతిషం శాస్త్రీయమైనదే

***జ్యోతిషం మూఢనమ్మకమని టి.వి.9 వారు ప్రతిరోజూ ఓ స్లోగన్ డిస్‌ప్లే చేస్తుంటారు. అందరూ తిలకిస్తూనే ఉన్నారు. యూనివర్సిటీలో జ్యోతిషంలో పి. హెచ్.డిలు చేస్తున్నా దీన్ని ఎవరూ ఖండించకపోవడం చాలా శోచనీయమైన విషయం. ఇప్పటికైనా ఈ ధృవీకరణతో నైనా టి.వి.9తో పోరాడమని కోరుతున్నాం.–సంపాదకుడు.***

**ముంబై:** జ్యోతిష శాస్త్రం ముమ్మాటికీ శాస్త్రీయమైనదేనని బాంబే హైకోర్టు పేర్కొంది. జ్యోతిష శాస్త్రం కచ్చితంగా సైన్సేనని 2004లోనే.. సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన విషయం విదితమే. నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బాంబే హైకోర్టు తాజాగా ఘనరుద్ఘాటించింది. జ్యోతిషశాస్త్రం శాస్త్రీయతను ప్రశిస్తూ.. జన్‌హిత్ మంద్ అనే ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన.. ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని (పిల్) బాంబే హైకోర్టు న్యాయమూర్తులు కొట్టివేశారు. జోస్యం చేప్పే... జ్యోతిష్కులు, తాంత్రికులు, వాస్తు సిద్ధాంతాలపై చర్య తీసుకోవాలన్న పిటిషనర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. **"జ్యోతిష్యంలోని పూజా విధానం సుప్రీంకోర్టు ఇప్పటికే విచారించింది. జ్యోతిష శాస్త్రం ముమ్మాటికి సైన్సేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది కూడా. సర్వోన్నత న్యాయస్థానం తీర్పుమాకు శిరోధార్యం"** అని బాంబే హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ అంశంపై, బాంబే హైకోర్టుకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌ను కూడా న్యాయమూర్తులు ఈ సందర్భంగా ఉదహరించారు. **జ్యోతిష శాస్త్రం అన్నది 4 వేల సంవత్సరాల పురాతనమైన, కాల పరీక్షను తట్టుకొని నిలిచిన.... నమ్మదగిన విజ్ఞాన శాస్త్రమని సదరు అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది.** కాబట్టి... మాయలు, మర్మాలు, తంత్రాల పేరుతో ప్రజలను మోసగించే ప్రకటనలను నిషేధించే... 1954 నాటి ఔషదాలు, తాంత్రిక చికిత్సల చట్టం (ది డ్రగ్స్ అండ్ మ్యాజికల్ రెమెడీస్ యాక్ట్) పరిధిలోకి జ్యోతిషం రాదని కేంద్రం తన అఫిడగవిట్‌లో స్పష్టం చేసింది. కాగా.. జ్యోతిషం దాని అనుబంధ విభాగాలైన హస్త సాముద్రికం, వాస్తు, ఫెంగ్ షుయ్ వంటివి ఏ మాత్రం శాస్త్రీయమైనవి కాదని, ప్రజలను తప్పుదోవ పట్టించేవి అవి మాత్రమేనని జన్‌హిత్ మంచ్ కన్వీనర్ భగవాన్‌జీ రైయానీ తమ పిల్‌లో ఆరోపించారు.

**కోపమును ధ్యానముతో జయించవచ్చు.**



# శ్రాద్ధసర్వస్వం

రచన:బ్రహ్మశ్రీతెలకపల్లె విశ్వనాథశర్మ,పయ్యనూర్, కేరళ.

వైవస్వత మనవు వద్దకు ఋషులు వచ్చి మానవులు ఏ అనుష్టానము చేసినచో తప్పక సరియైన ఫలములు లభించును? అని అడిగిరి. అప్పుడు ఆ మనువు **(ఆ మనువు పుత్రులం కనుకనే మనము మానవులం). ఆయన మన మొదటి తండ్రి శ్రాద్ధమను కర్మ చేసినచో ప్రజలకు ఇహ లోక సౌఖ్యములు, పరలోకమున శాశ్వత ముక్తి వచ్చునని చెప్పెను.** అందువలన అప్పటి నుండి ఈ మనువునకు **"శ్రాద్ధ దేవుడు"** అని పేరు వచ్చెను. కాబట్టి ఈ కలియుగములోనే కాక ఈ మన్వంతరమున కృతాది ఎన్ని మహాయాగములు గడిచిననూ ఇదియే ఫలముండును.

మనము చాతుర్వర్ణ్యమలము. మనము ఈ నాలుగు వర్ణముల వారమూ, ఏ వర్ణము వారమైననూ ఆయా వర్ణములకు అనుగుణమైన మంత్రములు చెప్పుచూ శ్రాద్ధములు చేయవలెనని భావము. లేనిచో పతితులగుదురు. మొదటి తండ్రి అయిన మనువు ఆజ్ఞను ధిక్కరించిన వారగుదురు. ప్రతి వ్యక్తియు ప్రతి సంవత్సరము **"షణ్ణవతి"** (96) శ్రాద్ధములు చేయవలెనట. ఆయితే ప్రతి సంవత్సరము చేసే తల్లిదండ్రుల శ్రాద్ధములంత పెద్దగా ఉండవు ఇవి.

తల్లియో, తండ్రియో మరణించినపుడు ఒకటవ దినమున, మూడవ దినమున, ఐదవ దినమున, 7, 9న దినముల యందును కర్మలు చేయుచూ పురోహితులు **"ఏకోదిష్ట శ్రాద్ధములు"** చేయింతురు. అనగా ఏక అనగా ఒక్క ప్రేతను ఉద్దేశించి చేయునవి అని భావము. **వీనిలో విశ్వేదేవులు, పితృపితామహులు, ప్రపితామహులు ఉందురు. వీనికే నవ శ్రాద్ధములు అనియూ పేరు. ప్రేతకై పవిత్రమును పెట్టి శ్రాద్ధమును చేయుదురు. మొదటి సంవత్సరము ముగిసిన తర్వాత ప్రతి సంవత్సరమూ ఆ మరణించిన తిథినాడే చేయు శ్రాద్ధము సమగ్ర శ్రాద్ధము. ఆ మొదటి సంవత్సరములో మరణించిన వ్యక్తికి ప్రేతత్వము పోయి పితృదేవతాత్వము వచ్చును.** అప్పటి నుండి ఆ వ్యక్తి ఉత్తరోత్తర పరిణామ ప్రక్రియలో పడిపోవును. **ఎవరికే గాని దశదిన కర్మలు జరుగనిచో ఆ మరణించిన వ్యక్తి శాశ్వతముగా ప్రేతగా ఉండిపోవును.** అది దుర్భరము. ఆ స్థితి ఆ జీవునికి బ్రహ్మ కల్పాంతము వరకు ఉండునట. ఏ పరిణామమూ ఉండదు. **అందుకని చాలా శ్రద్ధతో కర్మలు, శ్రాద్ధములు చేయవలెను. ఆ మరణించిన వ్యక్తి పితృదేవత అయి అష్టవసువులలో అద్వైతముగా కలిసిపోవును. ఆయన తండ్రి (పితామహుడు) ఏకాదశ రుద్రులలో అద్వైతముగా కలసిపోవును. ఆయన తండ్రి ప్రపితామహుడు ద్వాదశాదిత్యులలో అద్వైతముగా కలసి పోవును.**

ఇట్లు శ్రాద్ధములు చేసిన కర్త మరణించినచో ఆయన వసువగును. పూర్వపు వసువు రుద్రుడగును. పూర్వపు రుద్రుడు ఆదిత్యుడగును. పూర్వపు ఆదిత్యుడు **"నాందీముఖుడు"** అను పేరుగలవాడై భూలోకములో పునర్జన్మ లేకుండా బ్రహ్మలోకము వైపు నివృత్తుడగును.

వేదము మిక్కిలి ప్రామాణికమైనది. ఇందువల్ల ఆవేద వాక్యము ప్రమాణమైనది అనకూడదు. వేద వాక్యముల వలననే ఇతరములు ప్రమాణములగును. అట్టి వేదము మనకు ఆకాశమున కనపడే తారలు. కనపడని తారలు అన్నియు లెక్కించుటకు వీలు కానన్ని సూర్యులే అని చెప్పుచున్నది. అన్ని తారకూ సూర్య ధర్మములే ఉన్నవని భావము.

మన పితృ - పితామహ - ప్రపితామహులకు **"అశ్రుముఖులు"** అని పేరు. అనగా కన్నీళ్ళు పులుపుకున్న ముఖము కలవారు అని అర్థము. వారు కష్టపడి ధర్మములు బోధించి పెంచిన పిల్లలు ధర్మము తప్పుచున్నారే అని ఏడ్చుచుందురట. ఆ ప్రపితామహుని, పితృ - పితామహ - ప్రపితా - మహులకు నాందీ ముఖులని పేరు వారు దు:ఖించుచున్న తమ వంశపువారిని గురించి బంధములు తెంచుకొని బ్రహ్మ లోకమువైపు పోవుచుందురు. కనుక ఆనందకరమైన ముఖము కలవారని భావము. ఆ నాందీ ముఖులు మూడు తరాలవారిని శుభకార్యములందు తప్పక సవ్య విధానములో అర్చించవలెనని భావము. ఆ అర్చనకు **"నాందీ శ్రాద్ధము"** లేక **"నాంది"** అని పేరు. వారు మూడు తరాల వారూ, అశ్రుముఖులు మూడు తరాల వారు, కర్త ఏడవ తరం వాడు. ఇంతవరకే దశదిన అశౌచము (మైల/అంటు) ఉండును. ఎనిమిదోతరం వారికి మూడు దినములు మాత్రమే ఉండును. పదితరముల తర్వాత శ్రద్ధ ఉన్నచో స్నానము చేయవచ్చును. చేయనిచో అంటు లేదు.

ఈ శ్రాద్ధములు అమావాస్య పర్వన్ నాడు చేయునవి కనుక **పార్వణ శ్రాద్ధములు** అని పేరు. పిండప్రదానములో చేయవలెను. కాని అన్ని ధర్మశాస్త్రములలోనూ, అహితాగ్ని/సోమయాజి కానివాడు పిండ ప్రదానముతో శ్రాద్ధము చేయకూడదనియే ఉన్నది. అట్టి పిండ ప్రదానము, అగ్రౌకరణము, అర్ఘ్యములు, ఇంకా కొన్ని చిన్న విషయములు లేని శ్రాద్ధములు చేయవలెను. వాటికి సాంకల్పిక శ్రాద్ధములు అని పేరు. సంచారములలో జీవనది ఎదురైనచో అక్కడ పుణ్య తీర్థ స్నానము చేయవలెను. దీనిని మహాలయ పద్ధతిలో చేయుచూ పచ్చి గోధుమ పిండితో పిండములు పెట్టవలెను.

**అమావాస్యనాడు తప్పక ధర్మ (అమావాస్య) శ్రాద్ధము (ఇది కొంచెము చిన్నదిగా ఉండును.) చేయవలెను. కడకు తిలతర్పణమైననూ వదలకున్నచో మన పితృదేవతలు మనము భ్రష్టులమైనామని దూషించుచూ పోవుదురట. అన్ని శ్రాద్ధములలోనూ, ఇద్దరు విశ్వేదేవులుందురు.** వారిద్దరినీ ఒక బ్రాహ్మణుని పైననే ఆవాహన చేసి అర్చించుచున్నారు. మరొక బ్రాహ్మణునిపై పితృ - పితామహ - ప్రపితామహులను ఆవాహన చేసి అర్చించుచున్నారు. ఆ పితృస్థానమున

మిగతా ప్రక్కపేజీలో. . .

ప్రపంచం మసగ్గా కనిపిస్తున్నదన్నా, కాంతివంతంగా కనిపిస్తున్నదన్నా అంతా నీ వైఖరిపైనే ఆధారపడి ఉంటుంది.

15వ పేజీ తరువాయి . .

కూర్చున్న బ్రాహ్మణుడు ఉత్తరం వైపు ముఖము చేసి కూర్చొనవలెను. విశ్వేదేవ బ్రాహ్మణుడు తూర్పువైపు ముఖము చేసి కూర్చొనవలెను. **అందుకే ఎవ్వరు కూడా ఉత్తరం వైపు ముఖము చేసి ఏ భోజనమూ చేయకూడదని అందురు.** ఉత్తరభాగము ఎత్తు అనుకొంటిమి. అది జపధ్యానములకు, పూజలకు, రుద్రునికి, అక్ష్మీదేవికి ముఖ్యమైనది. **కానీ భోజనమునకును. నిద్రించుటకును, పనికిరాదు.**

**"విశ్వేదేవులు"** అనగా **"సకలదేవతలు"** అని శబ్దార్థము. శ్రాద్ధము వాడు దేవపూజలో సహా అనగా వీరిపూజయే ముఖ్యము.

శ్లో॥ *"దక్షస్య దుహితా సాధ్వీ విశ్వానామ మహాబలా।*
*తస్యాః పుత్రా ఇతి ఖ్యాతా, విశ్వేదేవస్త్రయోదశ"*

అనగా దక్షప్రజాపతి యొక్క ఒక పుత్రికపేరు **"విశ్వ"** ఆమె కుమారులు 13 గణాలు. ఒక్కొక్క గణములో లెక్కలేనన్ని కోట్ల మంది దేవతలు. వీరిని అర్చించినచో సకల దేవతలనూ అర్చించినట్లగునట. అది ఎట్లనగా మన రక్తములో చేరిన ఔషధము శరీరము అంత వ్యాపించినట్లునూ, నోటితో మింగిన ఆహారము శరీరము అంత వ్యాపించినట్లునూ అర్థము చేసుకొనవలెను.

వీరిలో పార్వణశ్రాద్ధమున పురూరవ – ఆర్ధ్రవ అను ఇద్దరు గణదేవతలను అర్చించవలెను. వేరే వేరే కర్మలలో ధూరి లోచన, కాల – కాముక అని ఇట్లు వేరే వేరే ఇద్దరు విశ్వేదేవులను అర్చింపవలెను.

**నాందీ శ్రాద్ధములో (శుభకార్యములప్పుడు) సత్య – వసు అను రెండు విశ్వేదేవగణములను అర్చించవలెను. అసలు ఈ పితృదేవతలనేవారు ఎవరు?**

భారతదేశములోని ప్రాచీన మేధావులు మాత్రమే పితృదేవ అను ఈ దేవ విభాగమును కనిపెట్టిరి. ఇంద్రాది దేవతలకు ఒకప్పుడు (ఒకప్పుడు అన్నాము కానీ కాలము లేదు) యజ్ఞ భోజనము ఎక్కువై మెదడు మొద్దుబారినదట. వారి విజ్ఞాన శక్తులను మరచి పోయినదట. అప్పుడు వారి కుమారుల వద్దనే విజ్ఞానమును మరలా నేర్చుకొనిరట. పితరులై (తండ్రులై)న దేవతలు కనుక పితృ దేవులు అను విభాగముగా ఏర్పడినదట. శ్రీమహావిష్ణువు, శ్రీరాముడుగా అవతరించిననూ ఇప్పటికినీ విష్ణువుగానూ, శ్రీరాముడుగానూ ఉభయములు ఉన్నట్లు ఇంద్రాది దేవతలున్నారు. అగ్నిష్వాత్తాది పితృదేవతలూ ఉన్నారు. విప్రులకు అగ్నిష్వాత్త అను పితృదేవతలు అర్చనీయులు. క్షత్రియులకు **"బర్హిషదులు"** అను పితృదేవతలు, వైశ్యులకు **సోమపులు** (సామప్ప) అను పితృదేవతలు, శూద్రులకు (ఇతరదేశీయులైన మ్లేచ్ఛులతో సహా) **సుకాలిన్** అను పితృదేవతలు అర్చనీయునట.

తల్లిదండ్రులు ఉన్న వటువులు కూడా ఈ అగ్నిష్వాత్తాది పితృదేవతలకు తర్పణములు ఇవ్వవలెను. వీరు దక్షిణమున ఉందురట. అనగా దక్షిణ ధృవ కేంద్రమున నిలబడి తల పైకెత్తి చూచినచో బ్రహ్మాండము పొర అంచున యమ లోకములో వీరుందురట. ఉత్తరధృవ కేంద్రమున మనము నిలబడినచో సూర్యాది గ్రహతారలు మన చుట్టూ ప్రదక్షిణముగా తిరుగచున్నట్లు కనబడుదురు. ధృవుడు మాత్రము మన నడినెత్తిన కదలకుండ ఉండును. దక్షిణ ధృవ కేంద్రమున నిలబడినచో సూర్యాది గ్రహతారలు మనకు అప్రదక్షిణముగా తిరుగుచున్నట్లు కనబడును. అందుకని పితృదేవార్చనలో అన్నియూ అప్రదక్షిణముగా చేయవలెనని ప్రాచీన మేధావులు కనిపెట్టి చెప్పిరి. అంతేగాని ఇందులో అశుభత్వమేదియూ లేదు. అంతేగాని శాస్త్రములలో దేవార్చన సవ్యముగానూ, పితృదేవార్చన అపసవ్యముగా చేయవలెనని ఉన్నది. **"అశుభములలో"** అను మాట లేదు. పైగా నాందీ శ్రాద్ధము చేయనిదే వివాహము అనే **"అతి శుభకార్యము"** కూడా చేయుటకు వీలులేదు. అశుభమైనచో శుభకార్యమున ఎట్లు చేయుదురు?

కొన్ని నక్షత్రములును బట్టి, తిథులను బట్టి. యోగులనుబట్టి ఈ శ్రాద్ధములు కామ్య శ్రాద్ధములుగా వందలకొద్ది ఉన్నది. అది తీరరాని కష్టములు తీరవలెనను కామ్యము కావచ్చును. అందుబాటులో లేని సౌకర్య సుఖములను అందుకోవలెనను కామన కావచ్చును. ఇట్టి కామలనన్నీ తీర్చుకొనుటకు శాస్త్రములలో కామ్యశ్రాద్ధములని ఉన్నవి. అందువలన **ఈ వైవస్వత మన్వంతరములో శ్రాద్ధములు ముఖ్యమైనవి. వీటిని అశుభములనుట అపచారము. ఇవి అనుభవములు కాకపోగా మన కామ్యలన్నీ తీర్చే అతి శుభములుగా కనబడుచున్నవి.**

## గరికపాటి – 1,116 సాగరఘోషలో మచ్చుకైన ఓ పద్యరత్నం



(ఏ.బి.యన ఛానల్‌లో ఇటీవల గరికపాటి చెప్పిన పద్యం ఇది)

గుమ్మపాలను ద్రావు కమ్మదనముపోయే,
కాఫీ గత ప్రాణఖర్మమొచ్చె
యజ్ఞ ధూమంమ్ముల ఆశ్వాదనం పోయె
సిగరెట్ల రింగుల పొగలు హెచ్చె
పంచెకట్టుటయన్న పరమ చాంధసమయ్యే
గొట్టాలలోకాల లోకాలు గొప్పవయ్యె
ముక్తి నిచ్చెడు ముష్టి చెంబైపోయే
చూచిరాతల విద్య షోకుమీరె
ఆత్మవిశ్వాయైన ఆర్ష జాతి తనను తాను అనుమానించె
ఒక్కమాటలో చెప్పనా ఓ కవీంద్ర.
జాతికంతకు ఇంగ్లీషు జ్వరము వచ్చె

## పంచాంగము ఎప్పుడు పుట్టింది?

బ్రహ్మ ముఖము నుండి పంచాంగము పుట్టిందని చెబుతారు. సుమారు **5000** సంవత్సరముల పూర్వము మహర్షులు సూర్య, చంద్ర గమనములు ఆధారంగా చేసుకొని పంచాంగము వ్రాసారు. పంచాంగములో **5** ముఖ్య విషయాలు ఉంటాయి. తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము. **తిథి వల్ల** ధనము, **వారము వల్ల** ఆయుష్షు, పెరుగుతాయి, **నక్షత్రం వల్ల** పాప పరిహారము, **యోగము వల్ల** రోగాలు సమసిపోతాయి. **కరణము వల్ల** కార్యసిద్ధి కలుగుతుంది.

## జానమద్ది 90వ జయంతి



**కడప:** నేడు తెలుగుభాష ప్రమాద కర పరిస్థితుల్లో ఉందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి 90వ జయంతి సందర్భంగా అక్టోబరు 19న వైఎస్సార్ జిల్లా కడప సిపీ బ్రౌన్ గ్రంథాలయంలో జానుమద్ది కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జస్టిస్ **చలమేశ్వర్ మాట్లాడుతూ తెలుగు భాషకు, బ్రౌన్ స్మారక గ్రంథాలయ నిర్మాణానికి జానుమద్ది చేసిన సేవలు అపూర్వమని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శాసనసభ డిప్యూటి స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అంధకారంలో ఉన్న తెలుగుభాష, సాహిత్యాలకు వెలుగు చూసిన సీపి బ్రౌన్‌కు చిరస్థాయిని కల్పించిన జానుమద్ది హనుమచ్ఛాస్త్రికి తెలుగు జాతి రుణపడి ఉందన్నారు. ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తెలుగు ప్రపంచ స్థాయి కల్పించేందుకు గూగుల్ సంస్థతో తాము జరిపిన చర్చలు ఫలించనున్నాయన్నారు. ఇకపై అనువాదాలు చేసుకుని చదువుకునే అవకాశం గూగుల్ ద్వారా త్వరలో అందుబాటులోకి రానుందని వెల్లడించారు.** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ మాట్లాడుతూ జానమద్దితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సాహితీవేత్తలు డాక్టర్ మల్లెమాల వేణుగోపాలరెడ్డి, పి.రామకృష్ణారెడ్డి (తులసీకృష్ణ)లకు జస్టిస్ చలమేశ్వర్ జానుమద్ది సాహితీ పురస్కారాలను అందజేశారు.

## హిందూపురంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

హిందూపురం పట్టణంలో అత్యంత వైభవంగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీగాయత్రీమాతా ఆశీర్వాదంతో శరణ్ణవరాత్రుల సందర్భంగా జరిగిన చండీ హోమం మరియు విశేష అర్చన అభిషేకములు సెప్టెంబరు 25 నుండి అక్టోబరు 3న జరిగింది. బ్రాహ్మణ సంతర్పణ ప్రసాదవినియోగం. హిందూపురం కోట భవాని శంకరమఠంలో శరన్నవరాత్రుల విశేష పూజా కార్యక్రమములు అక్టోబరు 10 చండీహోమం, బ్రాహ్మణ సంతర్పణ, 3వ తేదీన శమీవృక్షపూజా, శారదాదేవి ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగినది. విప్రవరేణ్యుల సమ్మేళనం జరిగింది. **సేకరణ:కె.ఎస్.ప్రకాష్, హిందూపూర్.**

## వార్తలు

## గోదావరి పుష్కరాలకు కార్యాచరణ

**హైదరాబాద్:** రాచర్ల గోదావరి పుష్కరాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. రాష్ట్రం ఏర్పడిన తరువాత జరుగుతున్న తొలి పుష్కరాలు కావటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. తెలంగాణాలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి గోదావరినది ఆంధ్రప్రదేశ్‌కు చేరుతుంది. పుష్కరాల నిర్వహణకు ఆవసరమైన పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు యోచన చేస్తోంది. ఏర్పాట్లలో నీటి పారుదల రోడ్లు – భవనాలు, దేవాదాయ, పర్యాటక సాంస్కృతిక శాఖల మధ్య సమన్వయం ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయా విభాగాలు చేపట్టాల్సిన పనులకు సంబంధించి నెలాఖరులోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించింది.

**4 ఘాట్ల గుర్తింపు:** పుష్కరాల సందర్భంగా తెలంగాణాలో సుమారు 45 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం పుణ్యక్షేత్రాల్లో విస్తృత ఏర్పాటు చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లో వివిధ పీఠాధిపతులకు స్థలాలు కేటాయించి, వారి ద్వారా ప్రవచనాలు చెప్పించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందు కోసం ప్రతి ప్రాంతంలో కనీసం వంద నుంచీ రెండు వందల వరకు స్థలాన్ని తాత్కాలిక ప్రాతిపదికన గుర్తించాలనుకొంటున్నట్లు సమాచారం.

**మేలోగా పనులు పూర్తి:** ఏర్పాట్లలో భాగంగా రోడ్లు ఘాట్ల నిర్మాణం తదితర పనులన్నింటినీ వచ్చే ఏడాది మేలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నెలాఖరులోగా చేపట్టాల్సిన పనుల జాబితా సిద్ధం చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం, టెండర్లు ఆహ్వానించాలని అధికారులు భావిస్తున్నారు. **సుమారు అయిదు వందల కోట్ల రూపాయలతో పనులు** చేపట్టాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మే తర్వాత వర్షాలు కురిసినా ఆటంకం లేకుండా ఉండేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

**మహారాష్ట్రతో సంప్రదింపులు:**–పుష్కరాల నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో అనుసంధానంగా పనిచేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వర్షాలు తక్కువగా ఉండటంతో గోదావరిలో నీటి నిల్వలు తగ్గాయి. మహారాష్ట్రలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఘాట్లవద్ద చాలినంత నీరు లేకపోతే ప్రజలు ఇబ్బందులు పడతారని అభిప్రాయపడుతున్నారు. ఘాట్ల వద్ద ఎంత నీటి ప్రవాహం ఉంటే భక్తులకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్న అంశాన్ని నీటిపారుదల అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాల నాటికి మహారాష్ట్ర నుంచి అంత మొత్తంలో అక్కడి డ్యాముల నుండి నీటిని విడుదల చేయించేందుకు వీలుగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సంకల్పించారు.**(దోర్బల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్)**

## ఆకాశదీప మంత్రం






**దామోదరాయవిశ్వాయ విశ్వరూపధరాయచ। నమస్కృత్యాప్రదాస్యామి వ్యోమదీపం హరేః ప్రియం। గోవింద దామోదరవాసుదేవ బ్రహ్మాదిదేవేష నిదానమూర్తే। ఆకాశవత్సర్వగతావ్యయోత్మన్ శాంతాభవంత్యాశు సమస్తదోషా:। నిర్విఘ్నం కురుమేదేవ యావన్మాసస్సమాప్యతే। వ్రతేనానేన దేవేశత్వయి భక్తి: ప్రవర్ధతాం॥**

క్రోధం రంగప్రవేశం చేయగానే, తెలివి నిష్క్రమిస్తుంది.



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గత సంచిక తరువాయి**

***<u>గౌరీశంకర్ రుద్రాక్ష</u> :*** (శివపార్వతులు) మోక్షమునకు, ధనధాన్య సుఖ భోగములకు, గృహశాంతి, సత్సంతానము, విద్యాప్రాప్తి, దృష్టి, వాస్తుదోషముల నివారణకుపయోగిస్తారు. సోమవారం ధరించాలి. **"ఓం శివశక్తి రుద్రాక్షాయైనమః"** త్రిపురాసుర సంహారానికి పరమేశ్వరుడు **"అఘోర"** అస్త్రాన్ని రూపొందించడానికి ఎక్కువ కాలం ధ్యానం చేశాడు.**"కాలం ధర్మస్వరూపం"**దేవతల రక్షనార్థము వేల సంవత్సరాలు ధ్యానించి **"మహాస్త్రాన్ని"** చేపట్టి శివుడు కండ్లు తెరిచాడు. ఆ కండ్లనుండంత అశ్రు బిందువులు రాలి భూమిపై బడి అంకురించి మహా రుద్రాక్ష వృక్షాలయ్యాయి. అలాంటి రుద్రాక్షలు ధరించిన వారు మద్య మాంసాలు ముట్టరాదు. మహిమగల రుద్రాక్షలు ధరించి అసత్య మాడినచో పాపఫలితం రెట్టింపగును. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ అదుపులో వుంటుంది. మానసిక దృఢత్వమేర్పడుతుంది. రుద్రాక్షలు ధరించిన వారికి పునర్జన్మ లేదని శాస్త్రాలు చెపుతున్నాయి.

**631.** *"అనిత్యాని శరీరాణి, విభవోనైవశాశ్వత: ।*
*నిత్యమ్ సన్నిహితోమృత్యు: కర్తవ్యోదర్మ సంగ్రహ:"॥*

ఈ శరీరము నిత్యము కానిది. సంపదలు నిలుకడలేనివి. మృత్యువు దగ్గరలోనే పొంచియున్నది. కనుక మనము చిత్త శుద్ధితో ఆచరించే దర్మమే మనల్ని కాపాడుతుందంటాను.

**632.** *"కాలక్షేపో న కర్తవ్యం క్షీణమాయుర్దినే దినే ।*
*దేహస్య పతనం వీక్ష్య కర్తవ్యం హరికీర్తనమ్ ॥*

**633.**శ్రీవిష్ణుసహస్ర నామ స్తోత్రము నిత్యమూ పఠించలేని జీవులు

*"శ్రీరామరామ రామేతి రమే రామే మనోరమే*
*సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ॥"*

అనుశ్లోకమును మూడుసార్లు పఠించినంతమాత్రమున విష్ణు సహస్రనామస్తోత్రము పారాయణ చేసి ఫలితముండునని పరమేశ్వరుడు పార్వతికి చెప్పారు.

**634.** *శ్లో ॥ "గజ తురగ సహస్రం గోకులం కోటిదానం*
*కనక రజిత పాత్రం మేదినీం సాగరాంతాం*
*ఉభయకుల విశుద్ధం కోటికన్యాప్రదానం*
*నహినహి బహుదానం అన్నదానం సమానం"*

ఏనుగులు, గుఱ్ఱములు వేల సంఖ్యలో దానం చేసిననూ, మంచి ఆవులకు కోట్లలో దానబీపం చేసిననూ, బంగారం వెండిని లెక్కకు మించి దానం చేసిననూ, సాగరపర్యంతము గల యీ సువిశాల భూభాగమునే దానముగా యిచ్చిననూ, కోటి కన్యలకు దానముగా యిచ్చిననూ అవి అన్నియూ ఆకలిగొన్నవారికి చేయు అన్నదానమునకు సమానమైన దానాలు కావు. అందుకే **"అన్ని దానాలలో అన్నదానం మిన్న"**. **<u>అన్నదానము లేకున్నచో యితర దానములు ప్రకాశింపవు.</u>"ఓర్పు కవచంలా మనస్సు రక్షిస్తుంది"**

**635.** ***<u>నామాక్షరములు - సంఖ్య</u> :*** 1.అకటపయ; 2.ఆఏఖరఫర; 3.ఇఏగడబల; 4.ఈఐఘఢభవ; 5.ఉఙణమశ; 6.ఊఓచతష; 7.ఋఔఛథస; 8.ఋజదహ; 9.ఋఝక్ష మహిమగల రుద్రాక్షలు ధరించి అసత్యమాడినచో పాపఫలితం రెట్టింపగును. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ అదుపులో వుంటుంది. మానసిక దృఢత్వమేర్పడుతుంది. రుద్రాక్షలు ధరించిన వారికి పునర్జన్మ లేదని శాస్త్రాలు చెపుతున్నాయి.

***<u>పొత్తుకుదిరే అంకెలు</u>***-1-3,5,7. 2-4,8. 3-1,5,6,7,9. 4-2,3. 5-1,3,7. 6-3,9. 7-1,3,5. 8-2,4. 9-3,6.

**636.**<u>వేదమాత</u> :

*"స్తుతామయావరదా వేదమాతా*
*ప్రచోదయన్తాం పావమానీ ద్విజానామ్*

ఆయు: ప్రాణం ప్రజాం (సంతానము) పశుం (పశుసంపద) ద్రవిణం బ్రహ్మవర్చసమ్ (జ్ఞానంతో కూడిన తేజస్సు ముఖంలో కనుబడాలి.)మహ్యాం దత్వా వ్రజత బ్రహ్మలోకమ్ (మోక్షమార్గం) జ్ఞానమార్గం బ్రహ్మప్రాప్తికి శ్రేయమార్గం (అధర్వణవేదం) జ్ఞానం లేకుండా ముక్తి కలుగదు.

**637.**మంచి జరిగినప్పుడు దైవాన్ని ఆరాధించడం బాధలు కలిగినప్పుడు దూషించడం పనికిరాదు. మానవుడు తన మేధస్సు, వనరులను సక్రమంగా వినియోగించుకొని పదిమందికి ఉపయోగపడాలి. పరదూషణ పనికిరాదు. పరస్పరం గౌరవించుకోవాలి.

**638.**విజయవేళ కన్న విపత్తులోనే మనిషి గొప్పతనము బయటపడుతుంది.

మిగతా వచ్చే సంచికలో . . .

# బ్రాహ్మణో మమ దేవతా...

శ్రీవజ్జల కృష్ణమూర్తిశర్మ,అమెరికా. 001-224-4024395యుఎస్ఏ,9440018350,ఇండియాఈమెయిల్:km.murthy 2227@gmail.com



గత సంచిక తరువాయి

**మూ**తి అష్ట వంకరలను త్రిప్పిన ఒక మంత్రమైన
పలుకలేని మదకాకులు అధికారుల రూపంబులో
వాడికి నీతులు చెపుతూ అరచి గోలపెడుతుంటే
వారి ముందు తలదించి నా పదములె వెదుకుతాడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**తి**నే ముందు అన్నంలో ఒక మెతుకు ఎదురు నిలబడి
నన్ను నీవు తినడానికి కారణమెవ్వరు అంటే
మెతుకు వెనుక బ్రతుకుబండి నడిపే రథసారథెవరో
ప్రతి మెతుకుకు తెలియజెపుతు పూట గడుపుకునేవాడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**లో**కమంతా ఐశ్వర్యం విస్తారముగా వుంటూ
తన ఇంట దారిద్ర్యం తాండవిస్తూ ఉన్నా
నన్ను చూడవచ్చు వారి ఇంట సిరులు నింపమంటూ
నన్ను వేడుకునేటట్టి నిస్స్వార్థపు ధన్యజీవి
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**బ్ర**తుకిచ్చిన తల్లిదండ్రుల దేవులుగా పూజిస్తూ
బ్రతుకుట నేర్పించిన గురువులనూ గౌరవిస్తూ
బ్రతుకు మార్గమును చూపిన వారిలో నన్నేచూస్తూ
బ్రతుకు తనములోని తీపి, బ్రహ్మాండముకే చూపే
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**నా**లుగణాలెక్కువిచ్చే జమీందారు గుడికొచ్చిన
నాల్గు మెతుకులు నోటికి చిక్కని నిరుపేదొచ్చిన
నాకు వారి పరిచయాన్ని ఒకేలాగ తెలుపుతాడు
నాణెంబుల గాలానికి చిక్కుకోని చేప వీడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**వి**లువ కట్టలేని వీడి బ్రతుకుకే విలువను గట్టి
వలువలుండి వివస్త్రగా ఈలోకం తిరుగుతున్నా
తనమాటకు విలువపట్టి తూకమేసి బ్రతుకులేని
రుక్మిణి భక్తితో తూచిన తులాభార తులసి వీడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**పు**రోహితుడు, జ్యోతిష్యుడు, వాస్తు వేదపండితుడు
ఘనపాటి, క్రపాఠి, పాచక, పరిచారకుడు
అలంకార బ్రహ్మ, ఇలా ఎన్నెన్నో రూపాలతో
నా దివ్యామృత కిరణాలను దిగ్దిగంతములు నింపే
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**నా**దరికి రానివారి దరికి నన్ను మోసుకెళ్తాడు
వారెదురుగ నన్ను నిలిపి వారికి చూపెడతాడు
వారికున్న దానిలోనే నాకు కొంత పెడతాడు
పురహితమును కోరుతూ తను **"పురోహితుడు"** ఔతాడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**కా**లపురుష సదసవ్వడి మునివేళ్ళతో లెక్కగడుతు
తన దృష్టితో గ్రహదృష్టిలో లోపములను సవరిస్తూ
అశుభదృష్టి తగులనట్టి సౌఖ్యపురము జనులకివ్వ
జ్యోతిష్యుని రూపంలో తిరుగు అపరబ్రహ్మ ఎవడో
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**ప్ర**జలు కట్టుకునే గూటి స్థలమును లెక్కెడతాడు
ప్రతి దిక్కుకు నా రక్షను కోరి ఆయమెడతాడు
గునపము నేలను గుచ్చగ గ్రహముల సరిగురి చూసి
**"వాస్తుబ్రహ్మ"** అనే మరో కలియుగ బ్రహౌతాడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**త**ల్లిదండ్రుల పొత్తిళ్ళలో ఒత్తిలు పసివయసులోనె
తలను శిఖను పెట్టుకొని తనవారిని వదులుకొని
తరతరాల పితరులకు శాశ్వత స్వర్గము నీయగ
తపనతో **"నిగమము"** నేర్చే **"వేదవేద్య పండితుడు"**
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**'ఘ**నపాఠిగ, క్రమ పాఠిగ, జటపాఠిగ**"** వేదములను
నిరతము సాధన చేయుచు ప్రకృతి శోషణ చేయుచు
తన పెదవుల తలుపులు విడి బయటపడే స్వరములతో
జగతి వీణ మ్రోగించే జగమెరిగిన బ్రహ్మ వీడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**మిగతా వచ్చే సంచికలో ...**

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

-కీ॥శే॥జానమద్ది హనుమచ్ఛాస్త్రి,కడప.

## రసహృదయుడు జవహర్‌లాల్ నెహ్రూ

జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రి పదవీ బాధ్యతలను స్వీకరించేందుకు అలహాబాద్ నుండి ఢిల్లీ వచ్చారు. వారి సమీప బంధువైన, రతన్‌కుమార్ నెహ్రూ (ఐసియస్) కేంద్రప్రభుత్వంలో ఉన్నతోద్యోగిగా ఉండేవారు. ఢిల్లీ వచ్చినపుడల్లా నెహ్రూ వారింట్లోనే ఉండేవారు. శ్రీమతి రాజన్ నెహ్రూ భోజనం ఏర్పాటు చేస్తూ పంట గదిలో ఉన్నారు. జవహర్‌లాల్ నాటి పత్రిక చదువుతూ కూర్చున్నారు. ఒకమధ్య వయస్కురాలు అతి దీనంగా నిల్చున్నది. నెహ్రూ వచ్చి**"ఏమమ్మా? ఏంకావాలి?"** అని అడిగారు.

**"నా అవస్థ ఏమని చెప్పుకొనేది?"** అంటూ కన్నీరు కార్చింది. **"నా సర్వస్వం కోల్పోయాను. అనాథనయ్యాను. నాకు మీ సహాయం కావాలి!"** అని బతిమాలింది. ఆమె మాటలు విన్న నెహ్రూ గుండె కరిగింది. **"కాస్త ఉండు"** అంటూ లోపలికి వెళ్ళారు జవహర్‌లాల్. ఆయన వద్ద పైకం లేదు. నేరుగా శ్రీమతి రాజన్ నెహ్రూ వద్దకు వెళ్ళి, **"నాకు కొంత పైకం కావాలి. ఉంటే ఇవ్వు తర్వాత ఇస్తా"** అన్నాడు. **"నా వద్ద అయిదు వందల రూపాయలు మాత్రం ఉంది"** అంటూ వెంటనే తెచ్చి ఇచ్చింది. నెహ్రూ ఆ మొత్తాన్ని వాకిలి ముందున్న అభాగ్యురాలికి ఇచ్చారు. ఆమె పైకం అందుకుంది. తనను తాను నమ్మలేక పోయింది.

ఒకమారు ప్రధాని నెహ్రూ కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సభలో పాల్గొనేందుకు లండన్ వెళ్ళారు. వారి వెంట ఆప్త కార్యదర్శి మత్తాయ్ కూడా ఉన్నారు. సమావేశం ముగించుకొని నెహ్రూ తన హోటల్‌కు వచ్చారు. దుస్తులను మార్చుకుని ఏదో వెతుకుతున్నారు. మత్తాయ్, **"సార్ మీరేమో వెదుకుతున్నారు. నన్ను చూడమంటారా?"** అని అడిగారు. **"నా బనియన్ ఇక్కడ వదలి వెళ్ళాను. అది కానరాలేదు"** అన్నారు. దానిని ఉతకవలసి ఉంది. **"సర్ ఉతికేందుకు చాకలికిచ్చాను"** అన్నారు మత్తాయ్. **"దానిని దోభీకివ్వాల్సిన అవసర మేం వచ్చింది? దానికి పెద్ద బిల్ చెల్లించాలి. నేనే ఉతకాలని ఉంచాను. డబ్బు వృథా అయింది. మీరు తప్పు చేశారు"** అన్నారు నెహ్రూ. ఒకప్పుడు మోతీలాల్, జవహర్‌లాల్ దుస్తులను మడత పెట్టేందుకు ప్యారిస్ నగరానికి పంపుతుండేవారనే వదంతి ఉండేది. శ్రీమంతుల చుట్టూ అలాంటి కథలు అల్లుతుంటారు ప్రజలు. అందులోనూ జవహర్‌లాల్ అంటే అత్యంత అభిమానం ఉన్నకాలమది. నెహ్రూ గురించి ఏమనుకున్నా నమ్మేకాలమది. కాని తన లోదుస్తులను జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగాఉతుక్కునేవారన్న వాస్తవం ప్రైవేట్ సెక్రటరి మత్తాయ్‌కు కూడా తెలియదు! భారతదేశానికి చివరి గవర్నర్. లార్డ్ మౌంట్ బేటన్, మైసూర్ నగరం దర్శిస్తూ ప్రముఖ చిత్రకారుడు యస్.ఎన్.స్వామిగారి కళాఖండాలను చూచి సంతోషించారు. **"మీరు ఢిల్లీ వచ్చి నా భావ చిత్రాన్ని గీచి ఇవ్వాలి"** అంటూ స్వామిగారిని కోరారు మౌంట్ బేటన్. **"చాలా సంతోషం. తప్పక వస్తాను"** అన్నారు. స్వామి.

కొన్ని నెలల తర్వాత లార్డ్ మౌంట్ బేటన్ ఆహ్వానం అందుకున్న ప్రధాని నెహ్రూ వైస్రాయ్ భవనానికి వచ్చారు. విందువేళలో నెహ్రూ, కళాకారుడు స్వామిని చూశారు. నెహ్రూని చూచిన వెంటనేనిల్చుని **"నేను మైసూరు కళాకారుణ్ణి"** అంటూ తన పరిచయం చేసుకున్నారు. అందుకు సమాధానంగా జవహర్‌లాల్ **"మీరు అదేమీ చెప్పకండి మీ గురించి మౌంట్ బేటన్ అన్ని విషయాలు చెప్పారు"** అన్నారు. భోజనం తర్వాత స్వామి వద్దకు వచ్చి మీరు రేపటి దినం మా ఇంటికి కూడా రావాలనుకున్నారు నెహ్రూ.

ప్రధాని కోరిక మేరకు స్వామి మరుసటి రోజు నెహ్రూ నివాసానికి వెళ్ళారు. పెద్దల దర్శనానికి రిక్తహస్తాలతో వెళ్ళటం సముచితం కాదనుకున్న స్వామి, నెహ్రూ రేఖాచిత్రాన్ని గీచి తీసుకెళ్ళారు. నెహ్రూ ఎంతో అదరంగా స్వామిని ఆహ్వానించారు.

కుశల ప్రశ్నల తర్వాత, కళాకారుడు తన కోరికలను వెల్లడిస్తూ, **"సర్! నేను గీచిన చిత్రాన్ని భారత ప్రధానికి విక్రయించానన్న సంతోషం నాకు ప్రసాదించాలి"** అన్నారు. స్వామి తాము గీచి తెచ్చిన చిత్రాన్ని ప్రధానికి అందించారు. నెహ్రూ చిత్రాన్ని ఎంతగానో మెచ్చుకొన్నారు. చిత్రాన్ని చేతిలో ఉంచుకుని లోపలికి వెళ్ళారు. కాసేపట్లో చిన్న కవర్‌తో వచ్చి **"స్వామీ, తీసుకోండి"** అంటూ 750 రూపాయల ఒక చెక్ ఇచ్చారు నెహ్రూ.

**"చూడండి నేను సంపన్నుడైన లార్డ్ మౌంట్ బేటన్‌ను కాను. నేనో బీద ప్రధానమంత్రిని. ఇంతకంటే పెద్ద మొత్తాన్ని మీకు ఇవ్వలేనందుకు బాధపడుతున్నాను"** అన్నారు. ఈ సంఘటన జరిగిన తర్వాత కొన్ని నెలలు గడిచాయి. ప్రముఖ పత్రికా సంపాదకుడు పాటిల్ పుట్టప్ప మైసూర్‌లో స్వామిని కలుసుకున్నారు. స్వామి జవహర్‌లాల్ నెహ్రూ చెక్‌ను చూపిస్తూ, **"దీనిని నెహ్రూ గుర్తుగా ఉంచుకుంటాను మార్చుకోను"** అన్నారు.

**విజ్ఞానికి విలువ కట్టని సమాజానికి వృద్ధి లేదు. వికాసం చెందదు.**



# జ్యోతిర్మార్గదర్శిని

–జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో). హైదరాబాద్.

**1.పంగనామల కిషోర్‌కుమార్, వాకాడు.**

**ప్రశ్న:ఉద్యోగం, వివాహం గురించి.**

**జవాబు:** జాతకుడు – ఆర్ద్ర నక్షత్రం, 3వ పాదంలో జన్మించాడు. మిధునరాశి, మేషలగ్నం. ప్రస్తుతం శని మహర్దశలో చంద్ర అంతర్దశ జరుగుచున్నది. లగ్నాధిపతి కుజుడు, నీచ రాశి గతి, మరియు సప్తమాధిపతి శుక్రుడు, పాపక్షేత్ర వర్తి అగుటచే మిక్కిలి వివాహాది ఆటంక దోషములు కలుగజేయును. కావున 5 మంగళవారములు, 5 షష్ఠీ తిథులందు శ్రీకార్తికేయునికి విశేష అభిషేక అర్చనలను జరిపింపవలెను. ఉద్యోగ విషయాలలో చికాకులు తప్పవు. ప్రతిరోజూ **"ఆదిత్య హృదయం"** పఠించవలెను. 2016 జూన్ నాటికి అన్ని సమస్యలకు పరిష్కారం లభించును.

**సమస్త సన్మంగళాని భవతు!**

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.............................................................
పుట్టిన తేది...................................
పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం..................... (దగ్గరిపట్టణంపేరు)...........
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం.................................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి).......................
.................................................................
.................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## రామమంత్రప్రాశస్త్యము

ఈ శ్లోకాన్ని పరమశివుడు పార్వతీదేవికి ఉపదేశించాడు.రామ అనే పదం నారాయణ–నమశ్శివాయ నుండి గ్రహింపబడింది.

***శ్రీరామ రామ రామేతి, రమే రామే మనోరమే!***
***సహస్రనామ తతుల్యం రామ నామ వరాననే !!***

ఈ శ్లోకంలో మూడు సార్లు రామ అంటే సహస్రనామ తతుల్యం 1000 నామాలకు సమానం. ఎలా అవుతుందో ఇపుడు చూద్దాం!

రామ×రామ×రామ= సహస్రనామ తతుల్యం
(2×5)×(2×5)×(2×5) = 1000
(10)×(10)×(10) = 1000
1000=1000



# ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాధశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్:040-24033326.సెల్:9494872432.

**శ్రీమాన్ రాజేష్, అద్దంకి**

**ప్రశ్న: ఛాయపురుష సిద్ధయోగం, మంత్రాల రకాలు? మంత్రసిద్ధి పొందాలంటే ఏ నియమములు, నరదృష్టి దోషమునకు ఇంటిలో పాటించవలసిన నియమములు? ఏమి కట్టాలి, నరదృష్టి పోవాలంటే ఏమి చేయాలి?**

**జవాబు:** మీ పేరు మన భారతీయ ఆంధ్ర సంప్రదాయకముగా లేదు. ఎస్ అంటే ఎమిటో తెలియదు నాస్తికుడు కావచ్చు రమేష్ అన్నారు షకారాన్త శబ్దము లేదు. రాజేష్ ఉండదు. రాజేశ్ అని ఉంటుంది. ఈశ్ ఉండవచ్చు (రామ, శర్మ) మీరు వేసిన ప్రశ్న ధర్మ శాస్త్రమునకు సంబంధించినది కాదు. మత్స్యేంద్రనాథాది తంత్రమునకు సంబందించినది అని సిద్ధి పొందినవాడు ఎవరైనా ఉంటే (ఈ కాలములో ఎవరు ఉండరు) తని శిక్షణలో సంవత్సర ములు గడిపితే అప్పుడుదాని వ్యవహారము తెలుస్తుంది.

మంత్రాల జోలికి పోకుండా ఉండటము అనే నియమాన్ని పాటించాలి. ప్రతి అక్షరము ఒక మంత్రమే కోట్ల రకాలున్నవి. నరదృష్టి దోషము సంభవించెటంత గొప్పగా ఈ కాలములో ఏ గృహము ఉండటము లేదు. అందుకే ఆ దిష్టి దోషము తగులుతుంది అనే ప్రశ్నే ఉదయించదు.

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:.............................................................
ఊరు:.............................................................
మీప్రశ్న:.........................................................
.................................................................
.................................................................
.................................................................


పంపినవారి సంతకము.

***శని శాంతి కోసం:-***

కణస్థ: పింగళో బభ్రు: కృష్ణో రౌద్రోంతకొయమ:
శౌరి: శనైశ్చరో మంద: పిప్పలాదౌన సంస్తుత:

***సూక్తి:-*** *ప్రతిక్షణం నా గురించే ఆలోచిస్తూ...*
*నిరంతరం నా అభివృద్ధిని కాంక్షిస్తూ....*
*నిత్యం నా భవిష్యత్తు కోసం శ్రమిస్తూ...*
*ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడే వాడే నీ పితృదేవుడు. ।పితృదేవోభవ।*

అదృష్టదురదృష్టాలు ఆచరణ రంగంలోకి దిగిన వ్యక్తికి గాని బోధపడవు.



# భారతనారి స్వరూపము–ఆమె బాధ్యత

– హనుమాన్ ప్రసాద్ పొద్దార్

**ఈ** యుగంలో అన్నిచోట్ల స్వాతంత్ర్యాకాంక్ష మేలు కొంటున్నది. అందరూ పారతంత్ర్య శృంఖలాల నుంచి స్వేచ్ఛను స్వాధీనతను పొందాలని ఆశిస్తున్నారు. ఇటువంటి సమయంలో **"చిరకాలం నుండి పారతంత్ర్య శృంఖాలాలలో మ్రగ్గుతున్న స్త్రీ ఎందుకు స్వతింత్రించకూడదు?"** అనే ప్రశ్న కూడా ఉచితమే అనిపిస్తుంది. స్వతంత్రత అనేది నిశ్చయంగా పరమశ్రేష్ఠమయిన ధర్మమే. స్త్రీ పురుషులిరువురు స్వతంత్రులు కావలిసినదే. అయితే ఇద్దరూ స్వతంత్రులు కానంతవరకు యథార్ధమయిన ప్రేమ ఉండనే ఉండదనేది కూడా నిజం. కాని ఆలోచింపవలసిన విషయమేమిటంటే, ఇరువురి యొక్క స్వతంత్రతకు సంబంధించిన స్థానం మార్గం ఒక్కటేనా? రెండువిధాలుగాను ఉన్నదా? అతికష్టం మీద గాని ఎవరయిన ఈ విషయం ఒప్పుకొనక పోవచ్చును గాని స్త్రీ పురుషుల యొక్క శారీరకమయిన, మానసికమయిన కూర్పులు నైసర్గిక దృష్టితో ఎప్పటికి ఒక్కటికావు అనేది నగ్న సత్యం. ఇదే నిజమైతే, ఇరువురి స్వతంత్రతా క్షేత్రం మార్గం కూడా నిశ్చయంగా వేర్వేరుగా ఉంటాయి. ఇరువురూ కూడా తమతమ క్షేత్రాల్లో తమతమ మార్గాల్లో పయనిస్తూనే స్వతంత్రతను పొందగలుగుతారు. దీన్నే స్వధర్మం అంటారు. స్వధర్మం తెలియనంత వరకు శుభప్రాప్తికి అవకాశమే లేదు. స్త్రీ గృహరాజ్ఞి. సమ్రాజ్ఞి ఆమెకు ఏకచ్ఛత్రాధిపత్యమయిన రాజ్యముంది. అయినా ఆమె గృహరాణి, స్నేహమయి, తల్లి, ఆదర్శగృహిణి. ఈ రూపంలో ఆమెకు స్వాతంత్ర్యం ఉంది. ఇందుచేతనే పదిమంది శిక్షకులకంటే ఆచార్యుడు శ్రేష్ఠుడని, వందమంది ఆచార్యుల కంటే తండ్రి శ్రేష్ఠుడని, వేలతండ్రుల కంటే అధికంగా శ్రేష్ఠురాలు, వందనీయ ఆదరణీయ అయిన తల్లి ఎంతో గొప్పదని చెప్పబడింది. స్త్రీ యొక్క సనాతన మాతృత్వమే ఆమె స్వరూపం. ఆమె మానవత్వానికే నిత్యమాత. భగవంతులైన రామకృష్ణులు, భీష్మయుధిష్టిరులు, కర్ణార్జునులు, బుద్ధమహావీరులు, శంకర రామానుజులు, గాంధీ మాలవీయులు, ఇత్యాది జగత్తులోని మహాపురుషులందరిని స్త్రీయే సృష్టించి తయారు చేసింది. ఆమె జీవితం క్షణికమయిన వైషయికానందం కోసం కాదు. ఆమె లోకానికి ప్రతిక్షణం ఆనందాన్ని పంచియిచ్చే స్నేహమయి అయిన జనని. ఆమెలో ప్రాణాలకు హృదయానికి ప్రాధాన్యం ఉంది. పురుషునిలో శరీరానికే ప్రాధాన్యం. అందుచేత పురుషుని స్వతంత్రాతాక్షేత్రం శరీరం. స్త్రీ స్వతంత్రతా కాంక్ష ప్రాణం–హృదయం. శారీరకంగా స్త్రీ బలహీనురాలయినా, హృదయం వల్ల ఆమె పురుషునికంటే సర్వదా అత్యంత బలిష్టు రాలు. అందుకే స్త్రీ సహజంగా చేసే త్యాగంవంటి త్యాగాన్ని పురుషుడు కనీసం ఆలోచించైనా సహజంగా చేసే త్యాగం వంటి త్యాగాన్ని పురుషుడు కనీసం ఆలోచించనైనా లేడు. అందుచేత పురుషుడు స్త్రీ అన్ని రంగాల్లోను సమానభావం కలిగి స్వతంత్రులు కాజాలరు.

ఆవేశవశాన ఎవరయినా ఈ విషయం అంగీకరించక పోవచ్చు. కాని శాంతత పొందిన పిమ్మట. **"స్త్రీలు శారీరక విషయమై ఎప్పటికి సంపూర్ణమయిన స్వాధీనతను పొందలేదు'**అని అంగీకరింపక తప్పదు. ప్రకృతి ఆమె యొక్క మన:ప్రాణ దేహ అవయవాల రచననే అలా చేసింది. ఆమె ఆరోగ్యవంతుడైన శిశువునకు (మానవునకు) జన్మనిచ్చి. తన హృదయామృత రసంతో ఆ శిశువును పోషించి పూర్ణ మానవునిగా చేస్తున్నది. నైసర్గికమయిన ఈ బాధ్యతను పూర్తిచేయుట కొరకే ఆమె యొక్క శారీరక మానసిక శక్తులను సహజసిద్ధముగా వ్యయపరుస్తున్నది. లోకంలోని ఇతరేతర క్షేత్రాల్లో స్త్రీ యొక్క స్థానం సంకుచితంగాను లేక హద్దులతోను కనపడుతుంది. బహుక్షేత్ర వ్యాపి అయిన పురుషుని నిర్మాణం కోసం తన విశిష్ట క్షేత్రంలోనే వుండి. స్త్రీ ప్రకారాంతరంగా సమస్త ప్రజాసేవ చేస్తూ ఉండడమే దీనికి కారణం. ***(స్త్రీ తన విశిష్టతను మరచిపోయినట్లైతే, జగత్తు యొక్క వినాశం అతిశీఘ్రముగా జరుగుతుంది. నేటి కాలంలో జరుగుతున్నదిదే.)***

స్త్రీ తన బాల్యయౌవన వార్ధక్యావస్థలలో స్వతంత్రంగా ఉండరాదని చెప్పబడింది. ఎందుచేతనంటే నైసర్గికంగా ఆమె యొక్క శారీరక నిర్మాణస్థితి అటువంటిది. ఆమెకు ఎప్పుడూ ఒక సావధానుడయిన కాపలాదారుని ఆవశ్యకత ఉన్నది. ఇది ఆమెకు గౌరవప్రదమయినదే. కాని పారతంత్ర్యం మాత్రం కాదు. ఏ ప్రాశ్చాత్య దేశాల్లో స్త్రీ స్వాతంత్ర్యం అధికంగా కనబడుతుందో, అక్కడ కూడా స్త్రీలు పురుషుల మాదిరిగా నిర్భయంగా సంచరించలేరు. స్త్రీలో మాతృత్వం ఉంది. ఆమె గర్భధారణ చేయవలసి ఉన్నది. ప్రకృతి పురుషునికి ఈ బాధ్యత నుండి విముక్తి కలిగించింది. ఈ బాధ్యత స్త్రీ మీద పెట్టబడింది. అందుచేత ఆమె యొక్క శారీరక స్వాధీనత సర్వత్ర సురక్షితం కాదు. కాని ఇంతటి దైహిక పరతంత్రతతో కూడ, ఆమె హృదయానికే స్వతంత్రురాలు. ఎందుచేతనంటే తపస్సు, త్యాగం, ధైర్యం, ఓర్పు, సహిష్టుత, సేవ మొదలయిన సద్గుణ సంపత్తి సౌజన్యమూర్తియైన స్త్రీ యొక్క సేవలో ఎక్కువ లభిస్తుంది. పురుషుడు కూడా ఈ గుణాలను సంపాదించుకోవాలి. అయినా అవి పూర్తిగా అతనిని చేరవు. స్త్రీలో స్వభావసిద్ధంగానే ఈ గుణాలు వికసిస్తాయి. ఇందువల్ల స్త్రీ ప్రేమచే పరతంత్రురాలైనా, హృదయం చేత స్వతంత్రురాలు.

స్త్రీ ఈ విధమయిన ప్రాకృతిక బాధ్యత నుండి తన్ను తాను తప్పించుకోలేదు. తనను తాను తప్పించుకోదలచిన స్త్రీలో ఈ బాధ్యత వికృత రూపాన్ని పొందుతుంది. అట్టి వికృత రూపం వల్ల జరిగే పనుల యొక్క పరిణామం చాలా భయానకంగా ఉంటుంది.

యూరప్ దేశాలలో స్త్రీకి స్వాతంత్ర్యముంది. అయినా అచ్చటి స్త్రీలు కూడా సహజమయిన ప్రాకృతిక బాధ్యత నుండి తప్పించుకొనగల్గుతున్నారా? విషయ వాసనలపై వారికి నియంత్రణ ఉన్నదా. వారు

**మిగతా ప్రక్క పేజీలో . . .**

మన ఆలోచనలు, చర్యలను బట్టే ఉంటుంది మన జీవితం.

22వ పేజీ తరువాయి . . .

అనుకొంటే వివాహం చేసుకొనకపోవచ్చు. సామాజిక మైత్రి లేకపోవడం వల్ల కావచ్చు. కాని పురుష సంసర్గం మాత్రం లేకుండా ఉండరు. ఈ మధ్య ఇంగ్లాడులోని పార్లమెంటులో సాధారణ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కార్మిక శాఖ మంత్రి వేజ్ **"ఇంగ్లాడులో 20 సంవత్సరాల వయసు గల్గిన అవివాహిత యువతులలో కనీసం 40% మంది వివాహానికి పూర్వమే గర్భవతులౌతున్నారు. వివాహితులయిన స్త్రీల యొక్క మొదటి నలుగురిలో ఒకరు అనగా మొత్తం మీద 25% అనుచిత జన్యులమవుతున్నారు"** అంటూ దేశంలో ఇటువంటి నైతిక పతనం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. అమెరికాలో స్థితి ఇంతకంటె భయానకంగా ఉందని చెప్పుచున్నారు. ఇటువంటి స్త్రీ స్వాతంత్ర్యాన్ని భారతీయ స్త్రీ ఎప్పుడైనా సహించగలదా?

**"పాశ్చాత్య దేశాలలో స్త్రీ స్వాతంత్ర్యం వల్ల స్త్రీ విద్య వల్ల ఎంతో ఉన్నతి కనబడుతున్నది."** అని అంటారు. నా ఉద్దేశ్యంలో కేవలం ఇది ఒక భ్రమ మాత్రమే. **"ఉన్నతి"**కి ఉదాహరణ పైన చెప్పబడినది కదా! దీన్నిలా ఉంచి, జాగ్రత్తగా పరిశీలించి చూచినట్లయితే, అచటి కుటుంబ జీవనం ఇంచు మించుగా నష్టమైనదని మనకు చక్కగా తెలియుచునే ఉన్నది. దయ, ప్రేమ. స్నేహం, పరోపకారం, ప్రాణిసేవ, నిగ్రహం, పరిశుద్ధమయిన వితరణ కలిగియున్న ఒక మహా సంస్థ ఉమ్మడి కుటుంబం. అందులో తాత – నాయనమ్మ, పెద తండ్రి – పెద్దమ్మ, పిన తండ్రి – పినతల్లి, అన్న – వదిన, మరది – బావ, అత్త – కోడలు, మేనమామ – మేనత్త, మేనల్లుడు – మేనకోడలు, అన్నకొడుకు – అన్నకూతురు, తల్లిసోదరి – ఆమె భర్త, మొదలయిన వారితో ఒక చక్కని పెద్ద సంకెల ఉమ్మడి కుటుంబం. ఆ కుటుంబం పాలన పోషణ చేయడంలో గృహస్థు తనను తాను ధన్యుడనని కృతార్థుడనని భావిస్తాడు. లేకున్నట్లైతే అక్కడ ఒక ప్రత్యేక గుర్తింపునకు అవసరమే లేదు. **"స్వతంత్రత. సమానాధికారం"** అనే యుద్ధం అక్కడి **"అందమైన యింటిని"** తొలగించి వేసింది. అందుచేతనే, అక్కడ చిన్నచిన్న మాటలకు కూడా కలహం, అశాంతి, విడాకులు, ఆత్మహత్యలు ఇలాంటివి జరిగిపోతూ ఉంటాయి. అచ్చటి స్త్రీ ఇప్పుడు గృహ రాజ్ఞి కాదు. ఇంటిలో ఆమె శాసనం చెల్లదు. గృహస్థ జీవనం, దాని యొక్క అందమయిన ఆదర్శం అనేవి ఆమె కల్పనలకు బాహ్య వస్తువులై పోయాయి. ఇంటిని చక్కగా తీర్చిదిద్దుకొనే శ్రేష్ఠ గృహిణి, భర్తకు ప్రతి పనిలోను హృదయపూర్వకంగా సహకరించే సహధర్మచారిణి, పిల్లలకు హృదయామృతమును పంచియిచ్చి పెంచే తల్లి – ఈ వివిధమయిన ఆదర్శం అక్కడ నాశనమైపోయింది. వ్యక్తిగత స్వాతంత్ర్యం, స్వతంత్ర ప్రేమ అనే మోహంలో పడి, అక్కడి స్త్రీ నేడు ఎంత పరాధీన అయి పోయిందంటే ఆమె ఇంటింటికి తిరుగుతూ, విభిన్న పురుషుల వలన ఎదురు దెబ్బలు తినవలసి వస్తుంది. ప్రతిచోట తన ప్రేమను అమ్ముకొనవలసి వస్తున్నది. ఉద్యోగం కోసం క్రొత్త క్రొత్త యజమానుల ఇళ్ళ తలుపులు తట్టడం, లేక **"నో వేకెన్సీ"** బోర్డు చూచి నిరాశతో తిరుగుముఖం పట్టడం జరగుతోంది. ఇదేమి స్వతంత్రత! ఇదేం సుఖం?

అక్కడ చదువుకున్న స్త్రీలలో బహుముఖ మయిన వికాసం ఉంటున్నదని అంటుంటారు. అక్కడ అక్షరజ్ఞానం చాలినంత విస్తరించి ఉన్నదన్నమాట నిజమే. కాని ఎవరైనా అక్షరజ్ఞానం చాలినంత విస్త రించి ఉన్నదన్నమాట నిజమే. కాని ఎవరైనా అక్షరజ్ఞా మాత్రమునే సుశిక్షితులై వికాసాన్ని పొందుతారని భావించడానికి వీలులేదు. ఏ మనిషి లో అతనికి స్వధర్మాను కూలమయిన కర్తవ్యాన్ని జాగృతం చేసి, వానికి కర్తవ్య పాలనకు యోగ్యత కలిగిస్తుందో అదే నిజమయిన విద్య అవు తుంది. యూరోప్ దేశాలలో స్త్రీ విద్య ఈ పని చేయలేదు. స్త్రీలకు వారి నైసర్గిక ధర్మానికి అనుకూలమయిన విద్య లభిస్తేనే మిక్కిలి ప్రయోజనం ఉంటుంది. ప్రకృతి విరుద్ధమమయిన విద్య వల్ల నిజంగా వారికి స్వధర్మో చితమయిన వికాసం కలిగినదా? ఉన్నా దానికి పూర్తి రక్షణ ఉన్నదా? అది అపహరింపబడలేదా? నిజం చెప్పాలంటే వందల సంవత్సరాల నుండి నడుస్తూన్న యూరోపియన్ విద్యావిధానం అక్కడ ఎంతమంది గొప్ప ప్రతిభావంతులను స్వధర్మ పరాయణులను లోకం యొక్క నైసర్గిక ధర్మానికి రక్షణ కలిగించే స్త్రీలను తయారు చేసింది? కాని ప్రత్యక్షమ యిన విషయమేమిటంటే ఈ విధమయిన విద్య వల్ల అచటి స్త్రీలలో గృహిణీత్వం, మాతృత్వం కూడా పతనమైనాయి. అమెరికాలో 77% స్త్రీలు తమ ఇంటిపనులు చేయలేకపోతున్నారని ఋజువైంది. 60% స్త్రీలలో వివాహోచితమయిన వయసు దాటిపోవడం చేత, వివాహయోగ్య తను పోగొట్టుకొంటున్నారు. అక్కడి స్త్రీల వివాహ వయస్సు సామాన్య ముగా 16-20 మధ్య ఉంటుంది. దీని పైన ఎంతవయసు పెరుగు తుందంటే అంత వివాహ యోగ్యత తగ్గుతూ వుంటుంది. దీనికి ఫలితం గానే అక్కడ స్వేచ్ఛా సంచారం, అనాచారం, అత్యాచారం, వ్యభిచారం, మొదలయినవి పెరిగిపోతున్నాయి. అవివాహితులయిన తల్లుల సంఖ్య క్రమంగా పెరిగిపోతున్నది. ఎవరికి సేవచేస్తారు? అక్కడ చదువుకున్న స్త్రీలలో సుమారు 50% మంది అవివాహితులుగానే ఉండవలసి వస్తు న్నది. అంటే పెళ్ళి కాకుండానే వీరు వైధవ్య దు:ఖాన్ని అనుభవించవలసి వస్తుంది. ఇదేనా అచ్చటి బహుముఖీనమైన వికాసం?

ఇదే కాకుండా ప్రస్తుత కాలపు విద్య వల్ల మరొక పెద్ద దోషం కూడా ఏర్పడుతున్నది. అదేమిటంటే, స్త్రీలలో స్త్రీత్వం, మాతృత్వం నశించిపోయి, వారిలో పురుషత్వం పెరిగిపోతుంది. అలాగే అచటి పురుషులలో స్త్రీత్వం కనబడుతోంది. స్త్రీ నియమపూర్వకమయిన వ్యాయా మం ద్వారా అనేకానేక ఇతర సాధనాల ద్వారా సాహసవతిగా తయా రౌతూ ఉంటే, పురుషుడు అవయవలాలిత్యం, భావభంగిమ, కేశవిన్యా సం మరియు స్వరమాధుర్యం మొదలయిన వాని ద్వారా నపుంసకులుగా తయారవుతున్నారు. స్త్రీలలో సాహసం వాంఛింప తగినదే. వారిని రణ చండిగా, దశప్రహరణధారిణియైన దుర్గగా తయారుచేయవలసినదే.

మిగతా ప్రక్క పేజీలో . . .


**23వ పేజీతరువాయి . . .**

కాని ఎప్పుడు? ఎందుకు? అంటే, తన భర్తకు పిల్లలకు కీడు తలపెట్టాలని చూచే ఆకతాయులను దండించడం కోసమే. ఆమెలో సతీత్వం మాతృత్వం అనుక్షణం స్థిరంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమౌతుంది. భరతవర్షం స్త్రీని యుద్ధ ప్రియ – ముండమాలిని – కరాళి – కాళిక – రూపాల్లోను, సింహవాహిని, మహిషాసురమర్దిని అయిన దుర్గ రూపం లోను, పూజించింది. అయినా అక్కడ కూడ ఆమె అమ్మయే. స్నేహమయి అయిన తల్లి ప్రేమమయి. అయినా పత్ని వీరాం గనగా మారి, యుద్ధచిహ్నాలతో అలంకరింపబడి రంగంలో దిగితే, ఆమె ఆతతాయుల బారినుండి, తనను, తన భర్తను, పిల్లలను కూడా రక్షించుకొని సమాజానికి, దేశానికి అపరి మితమయిన శుభం కలిగించి, ఆదర్శప్రాయమవుతుంది. కాని ప్రాణం కంటె గొప్పదయిన ఈ హృదయ సంపదను పోగొట్టుకొని కేవలం దైహిక క్షేత్రంలో స్వతంత్రత కోసమే స్త్రీ కత్తిపట్టినట్లైతే, ఆమె ఆ కత్తితోనే తన సంతానాన్ని కూడా నరికివేస్తుంది. ప్రాణప్రియతముడయిన భర్త హృదయం బ్రద్దలౌతుంది. అందరి ముఖాలు వివర్ణమౌతాయి. స్త్రీని యుద్ధప్రియగా తయారుచేసే ముందు ఈ విషయాన్ని బాగుగా ఆలోచించాలి. ఒక అత్యాచారిని, ఒక అనాచారిని దండించ డం కోసం మన తల్లి, చెల్లి చండిగా మారవచ్చు. కాని మన రక్షణకు పోషణకు ఆమె హృదయం నుండి ఎప్పుడూ అమృతం ప్రవహిస్తూనే ఉండాలి. అక్కడ కత్తి చేతిలో వుండే ప్రసక్తిలేదు.

అందుచేత **"వర్తమాన యూరప్ దేశాలలో, అమెరికాలో స్త్రీలు స్వాతంత్ర్యం చేతనే సుఖంగా ఉన్నారు. ప్రస్తుత విద్యవల్లనే విశేష ప్రయోజనం పొందుతున్నారు."** అనే భ్రమను విడిపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవేళ ఏదైన విషయంలో ఇది నిజమే అయితే, దానికి అచటి వాతావరణం, అచటి పరిస్థితి, అచటి ఆచారం, అచటి సంస్కృతి, అచటి లక్ష్యం – మన పరిస్థితులు కన్నా వేరుగా ఉంటాయి. అచటి జీవన లక్ష్యం కేవలం భౌతికమ యిన ఉన్నతి. కాని మన లక్ష్యం పరమాత్మ ప్రాప్తి.

విలాస వాసనలను త్యజించుట, ఇంద్రియ నిగ్ర హం – ఇది పరమాత్మ ప్రాప్తికి సర్వోత్తమ సాధనాలు. దీనిని దృష్టిలో ఉంచుకొనే, మనం విద్యావిధానాన్ని తయారుచేసుకో వాలి. అప్పుడే మన స్త్రీలు ఆదర్శమాతలు ఆదర్శ గృహిణులు అయి, లోకానికి శుభం కల్గించగలుగుతారు.

**"అయితే స్త్రీలు సమాజానికి ఏమీ సేవ చేయ వలసిన పనిలేదా?"** అని అడుగుతూ ఉంటారు. అటువంటి మాటే లేదు. ఎందుకు చేయకూడదు? చేయాల్సిందే. కాని తమ ధర్మాన్ని ఆచరించిన తరువాతనే. స్వధర్మం విషయంలో శిక్షణ పొందని సోదరీమణులకు ఏ స్థాయిలో శిక్షణ ఇవ్వబడుతుందో ఆ స్థాయిలో వారు తమ ఆదర్శాలను ఆచరణలు మరియు ఉపదేశాల ద్వారా ఇతరులకు అందివ్వగలుగుతారు. పతి, పుత్రులు, పుత్రికలు అందరూ సరిగా ప్రవర్తిస్తూ ఉంటే, తమ తమ కర్తవ్య పాలనలో బాధ్యతలను లగ్నం చేసి ప్రవర్తిస్తూంటే, సమాజంలో దేశంలో ఇటువంటి చెడు ఎందుకుం టుంది? దానిని సంస్కరించడానికి తల్లులు ఇల్లు విడిచి బయటపడి ఎంతో కొంత చేయవలసిన పరిస్థితి ఎందుకు వస్తుంది? అనేది ప్రస్తుత సత్యం. పురుషులను సత్పురుషులుగా తయారు చేసే పని తల్లులదే. తల్లులు స్వధర్మాచరణంలో తప్పరతతో ఉంటే పురుషులలో విశృంఖలత్వం దరి చేరదు. అందుచేత **భారతదేశంలోని ఆదరణీయ స్త్రీలకు చేతులు జోడించి వినమ్రుడనై నేను ప్రార్థించేదేమంటే, స్త్రీలు తమ స్వరూపాన్ని చక్కదిద్దు కోవాలి. తమపైనున్న గురుతర బాధ్యతపై దృష్టి పెట్టాలి. పురుషులను వాస్తవికంగా స్వధర్మ పరాయణులుగా చేయాలి. సర్వశక్తిమతులయిన తల్లులు కోరిన విధంగా పురుషుల యొక్క రూప నిర్మాణం జరగాలి. ఈ రోజుల్లో పురుషులు చెడిపోతున్నారు. దానికి బాధ్యత తల్లులదే.** స్త్రీలే వారిని సరిగా తయారు చేయగలరు. ఒకవేళ తల్లులు పురుషులను లెక్క పెట్టక, తన పతిపుత్రుల సౌభాగ్యాన్ని కూడా కోరక, కేవలం తన వ్యక్తి గతమయిన సౌభాగ్యాన్ని మాత్రమే కోరుకొంటున్నట్లైతే, పురుషుల యొక్క పతనం తప్పక జరుగుతుంది. ఎప్పుడైతే భర్త, పుత్రులు పాడైపోయారో, అపుడు గృహిణి లేక తల్లి ఎవరి మీద ఆధారపడి తన సుందర స్వరూపాన్ని రక్షించుకోగలదు? పురుషులను రక్షించు తననురక్షించుకొనుట, పురుషులను సత్పురుషులుగా తయారుచేసి తనయొక్క స్త్రీత్వమును పెంపొం దించుకొనుట – ఇందులోనే నిజమయిన, కల్యాణకరమైన స్త్రీ ఉద్ధరణ కనబడుతుంది. పురుషుని విశృంఖలముగా విడిచిపెట్టి, స్త్రీ అతనికి ప్రతి ద్వంద్విగా తయారై, తనయొక్క స్వతంత్రమైన ఉన్న ఉన్నతిని మాత్రమే పెంపొందించుకొంటూ ఉన్నట్లయితే, పురుషుడు నిరంకుశుడు, అత్యాచారి, స్వేచ్ఛా చారిగా తయారవుతాడు. అతని బానిసత్వానికి ఆమె కట్టుబడవలసి వస్తుంది. ఫలితంగా సమాజంలో బయానక దు:ఖాగ్ని ప్రజ్వరిల్లుతుంది. అందులో స్త్రీ పురుషులిద్దరు తమ దు:ఖాలను దహింపజేసుకొంటూ బూడిద కావలసి వస్తుంది. **సమాప్తం.**




**పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గదిలాంటిది.**

# నెల్లూరు బ్రాహ్మణ సంఘాల సమాఖ్య ప్రథమ వార్షికోత్సవం



బ్రాహ్మణ సంఘాల సమాఖ్య, నెల్లూరు జిల్లా వారి ప్రథమ వార్షికోత్సవసభలో రాష్ట్రం మొత్తం నుంచి వచ్చిన ఈ క్రింది ప్రముఖులు, బ్రాహ్మణులు,ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి, వాటి నివారణకు గాని రాజకీయంగా బలంగా వుండాలని విజ్ఞప్తి చేసినారు. సభకు అధ్యక్షత వహించిన స్థానిక ప్రముఖులు **ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘముల సమాఖ్య మాజీ అధ్యక్షులు పులుగుండ్ల మధుసూధనశాస్త్రి** ప్రసంగిస్తూ **బ్రాహ్మణులు రాజకీయంగా ముందుకు రావాలసి కోరారు.**

సమావేశమునకు ప్రత్యేక అతిథిగా వచ్చిన బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు. **వేమూరి ఆనంద సూర్య (హైదరాబాద్) మామిజాల నరశింహమూర్తి (పశ్చిమగోదావరి) పేరూరి గురుస్వామి (ప్రొద్దుటూరు) జాతీయ కార్యవర్గ సభ్యులు సుదర్శనశర్మ (రాజంపేట), సివిఆర్ శేషగిరిరావు (తిరుపతి), భండారం సాయికృష్ణశర్మ (ఒంగోలు)** మరియు జిల్లా సంఘ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఒంగోలు నుంచి మహిళా ప్రతినిధి శ్రీమతి కుసుమకుమారి మరియు సూర్యనా రాయణ దాదాపు 25 మంది ప్రముఖులు వేదిక పైన ఆశీనులైనారు. ఇటీవల నగరపాలక సంస్థకు ఎన్నికై నగరపాలక సంస్థలో తెలుగు దేశం విప్ పదవిని పొందిన ఉచ్చిభువనేశ్వరి ప్రసాద్ ఘనంగా సన్మానించారు. జిల్లాలోని అనుబంధ సంఘముల నుంచి వచ్చిన బ్రాహ్మణ ప్రముఖులను, వారి వృత్తిరీత్యా ప్రముఖులను దాదాపు 16 మందిని సమాఖ్యవారు శాలువతోను, మొమెంటోతోను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం అనంతం విచ్చేసిన జిల్లాలోని బ్రాహ్మణులకు కుటుంబ సభ్యులకు దేశభొట్ల ఫణిరత్నం అత్యుత్తమంగా షడ్రసోపేతమైన విందు భోజనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు సమాఖ్య అధ్యక్షులు గుడ్లదొన వాసుదేవరావు కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్, కోశాధికారి చక్రాల వేంకట లక్ష్మీ నరశింహతో పాటు ఉపాధ్యక్షులు వంకాశ్రీహరిప్రసాదరావు, స్వయంపాకుల శ్రీనివాసులు, 45 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. **సేకరణ: వంకశ్రీహరిప్రసాదరావు, నెల్లూరు.**

**యజ్ఞోపవీతం పరమం పవిత్రం**

**ఈ యజ్ఞోపవీతం బ్రాహ్మణశ్రేయస్సుకు అత్యంత అవశ్యం!**

**చందాదారులకు గమనిక:** ప్రతినెలా 'యజ్ఞోపవీతం" పత్రిక 20వతేదీలోగా అందక పోతే 9966250595కు మీ చందానెంబరు తెలుపుతూ ,మీకు పత్రిక రాలేదనితెలుపగలరు. వెంటనే మరో పత్రిక పంపుతాము.

–సంపాదకులు

## వార్తలు

## శబరిమలను జాతీయ యాత్రా కేంద్రంగా ప్రకటించాలి


**న్యూఢిల్లీ:** అయ్యప్పస్వామి కొలువై ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలను జాతీయ యాత్రా కేంద్రంగా ప్రకటించాలని కేరళ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీని కోరింది. ఈ మేరకు కేరళ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ నాయకత్వంలో మంత్రివర్గ బృందం ప్రధానికి ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. ప్రతీ సంవత్సరం లక్షల మంది భక్తులు ఈ దేవస్థానానికి వస్తారని,దీనివల్ల అక్కడ జాతీయ సమగ్రత, మతసామరస్యం నెలకొంటుందన్నారు. ఆ పుణ్యక్షేత్రం దట్టమైన అడవుల్లో,పులులు సంచరించే ప్రాంతంలో ఉండడంతో... అక్కడ యాత్రికులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి, ట్రావెన్‌కోర్ బోర్డుకు సమస్యలు ఎదురవుతున్నాయని చాందీ తెలిపారు. శబరిమలను జాతీయ యాత్రా కేంద్రంగా ప్రకటించడం వల్ల అక్కడ సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని తాము భావిస్తున్నమన్నారు. తమ విజ్ఞప్తిపై ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారని కేరళ దేవాదాయ శాఖమంత్రివిఎస్‌శివకుమార్‌తెలిపారు.(దోర్భల కాశీనాథ్‌శర్మ,హైదరాబాద్)

**యజ్ఞోపవీతం ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!**


ధర రూ.1000/- మాత్రమే

**ఇంద్రజాల తాయత్తు**

Indrajal Thayath



**ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులు ఉన్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థిలు, అవివాహితులు ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. దృష్టిద్రిష్టి దోషాలను సైతం నిర్మూలిస్తుంది. పిశాచ భయం తొలగుతుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరించిన వారిపై ఎవరూ చేతబడి వంటి దుష్ట ప్రయోగాలు చేయలేరు.**

మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

**భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం**

Since 1975

**Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam**

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

*T&C Apply

**Ph. : 044-24837505, 09840259871**

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra


ప్రతి ఒక్కరూ శాంతిని తనలోనే కనుగొనాలి. నిజమైన శాంతిని బాహ్య పరిస్థితులేవీ భగ్నం చేయలేవు



# మానవ జన్మ సాఫల్యం- ముక్తి మార్గం

-శ్రీ ఆలూరు గోపాలరావు, పొన్నూరు

గత పంచిక తరువాయి . . .

**7.సహస్రార చక్రము:** ఆఱు చక్రములు కాక శిరస్సుకు మధ్య బ్రహ్మ రంధ్రమందు (మాడుప్రదేశము) సహస్రార చక్రమున్నది. ఇది అధోముఖమై ఉన్నది. సహస్రారము అంటే లెక్కలేనన్ని దళములు గలదని అర్థము. పరిపూర్ణ జ్ఞాన స్థానము. విశ్వ బ్రహ్మతో అనుసంధానము చేసుకొని యోగ సమాధి స్థానము. భవబంధముక్తి పొందు స్థానము. ఇందు ప్రతి దళము నందు అమృతము గురియుచుండును. పరమాత్మ కృప లేక ఇచట ప్రవేశించుట సాధ్యము కాదు. ఇదియే జీవన్ముక్తి స్థానము. నిర్గుణ పదము. ఇచట శబ్దమే నాదము, అమృతమే బిందువు. ప్రకాశమే కళ. దీనిని అనుభవించు పురుషుడు పరబ్రహ్మ మగు చున్నాడు. దీనిని తురీయమందురు. సహస్రారములో కుండలినీ శక్తిని ప్రవేశింప చేసిన సాధకుడు మనస్సును స్వాధీన పరచుకొని పుణ్యపాపముల నుండి విముక్తుడు కాగలడు. అతనికి సర్వ శక్తులు స్వాధీనమగును. బ్రహ్మరంధ్రమందు ఓంకారము నిండి యున్నది.

ఈ బ్రహ్మ రంధ్రమున శింశుమార చక్రమున్నదని దీనిని తుర్యాతీ తమందురని చెప్పబడుచున్నది. ఇచట శతకోటి సూర్యులు వెలుగుచుందురు. దీనిని కొంత ప్రయాసమున నారోహించవలెను. చక్రములందు విరాట్టును, బ్రహ్మ రంధ్రమందు స్వరాట్టును, శింశుమారమందు స్వవిరాట్టును శోభించుచున్నారనునది శ్రుతి సమ్మతమమని చెప్పబడినది. యోగ మార్గములో శింశుమార మార్గమునందు చరణమునుంచి ముక్తి మారమున వెళ్ళుచున్నారు. భ్రూమధ్యమునకు వెనుక, తల నడుమ ఆజ్ఞా చక్రమున్నది. దీనికి సరిగా వెనుక చిన్న మెదడు మధ్య భాగములో శిఖ యుండుస్థానమున బిందు విసర్గయున్నది. బిందువనగా విశ్వాత్మ నుండి జీవాత్మను వేరు చేయు స్థానము. ఈ బిందువు ద్వారానే విశ్వచైతన్య శక్తి మనలోనికి ప్రవహిస్తూ ఉంటుందని చెప్పబడుచున్నది.

ప్రాణాయామము ద్వారా తనలోని యోగశక్తినిమేల్కొలిపినచో ఆ యోగ శక్తి కుండలనీశక్తి మూలాధారములో ప్రారంభమగును. శ్వాసపీల్చినపుడు మూలాధారమునుండి క్రమక్రమముగా ప్రాణవాయును భ్రూమధ్యము వరకు వెళ్ళి మరల శ్వాస వదలినప్పుడు భ్రూ మధ్యనుండి ఆజ్ఞాచక్రము చేరి క్రిందకు మూలాధారము వరకు ప్రయాణము చేయుచున్నది. ఒక శ్వాసలో ప్రాణము క్రింద నుండి పైకి, పై నుండి క్రిందకు ప్రయాణము చేయుచుండును.

మూలాధార చక్రములో కుండలినీ మూడున్నర చుట్టలు చుట్టుకొని సుషుమ్నామార్గానికి అడ్డముగా నుండును. కుండలినీ అనే శక్తి నిద్రపోవుచు మూలాధార చక్రము దగ్గర ఉండును. ఈ కుండలినీ నిద్రపోయే సర్పాకృతిలో ఉంఉడను. రేచక పూరక, కుంభకములతో ప్రాణాయామము చేసినపుడు ఆ కుండలినీ సుషుమ్న అనునాడి ద్వారా చేధించుకొని ఊర్ధ్వ గమన సాధనము వలన క్రమముగా చక్రములను అధిరోహించి సహస్రార చక్రము చేరును. అప్పుడు సాధకుడు సమాధి పొందుచున్నాడు. వివిధానుభవములతో ఆనందమును పొందుచున్నాడు.

మూలాధారము నుండి ఆజ్ఞా చక్రము వరకు ప్రతి రెండు చక్రాలకు గ్రంథులున్నవి. గ్రంథి అంటే ముడి. సత్యాసత్యాల స్థితి విస్పష్టముగా వివరించడానికి వీలుకాని దానిని గ్రంథి అంటారు. మూలాధారమును శ్రీమాతయని పిలుతురు. మన శరీరములో గల బ్రహ్మ గ్రంథి, విష్ణుగ్రంథి, రుద్రగ్రంథి అనుగ్రంథిత్రయము శరీరమును, ఆత్మను కలిపి ఉంచును. యోగి తన సాధనము ద్వారా కుండలినీ శక్తి చేత మూలాధార, స్వాధిష్ఠానములలోని బ్రహ్మ గ్రంథిని చేధించుటచే సృష్టి సంబంధమైన సంకల్పాలు నశించును. జ్ఞానశక్తి కలుగును. పిమ్మట కుండలినీ శక్తి మణిపూరక చక్రమును చేరి మణి పూరక, అనాహతములలోని **"విష్ణుగ్రంథిని"** చేధించుకుని పైకి పోవును. ఇది ఇచ్ఛాశక్తి. తర్వాత విశుద్ధి, ఆజ్ఞాచక్రములు చేరును. ఆ చక్రములలోని రుద్రగ్రంథిని చేధించును. ఇది క్రియాశక్తి. తర్వాత సహస్రారము చేరును. విష్ణు గ్రంథి విడుచుటకు 12 సంవత్సరములు, బ్రహ్మ గ్రంథిని విడుచుటకు 6 సంవత్సరములు, రుద్రగ్రంథిని విడుచుటకు 3 సంవత్సరములు సాధనము చేయవలెనని చెప్పబడినది.

భస్త్రికా ప్రాణాయామ విధానము చేత కుండలినీ శక్తి వేడెక్కి వెన్నెముకలో గల చక్రాలను దాటి శిరస్సులోని చక్రాలను చేరుట ప్రాణాయామమని కొందరంటారు. ఇలా శక్తిని పరమాత్మలో కలిపి మనస్సు ను లీనము చేయవలెనని చెప్పుదురు. ఆ కుండలినీ శక్తిని మీదకు చేర్చినట్లే తిరిగి మూలాధారమునకు ఆ శక్తిని తీసుకొని రావలెను. ఈ విధముగా అనుదినము జాగరూకతతో నిష్ఠాతుడైన సద్గురువు సహాయముతో అభ్యాసము చేసి కుండలినీ ప్రభోధముతో ఆనందాన్ని పొందువానికి ముసలితనము, చావు అనునవి లేని దివ్యత్వము సిద్ధించును. మాయ తొలగిన ఆత్మ సాక్షాత్కారము కలుగును. ఈ కుండలినీ శక్తిని అంతర్ముఖ ముగా జాగృత పరచగలగినవారు **"గురుస్థానమునకు"** అర్హులని చెపుతారు. ఈ కుండలినీ శక్తి క్రియ సంచలనాలను గురువు నియంత్రించగలడు.

ప్రాణాయామము ద్వారా కుండలినీ శక్తిని ప్రేరేపించుట వలన, శక్తి స్థూలమునుండి సూక్ష్మమునకు ప్రయాణము చేసి సాధకునకు అనేక సూక్ష్మనుభూతులు, సిద్ధులు కలిగించుచుండును. ఆలోచనాశక్తి, వాచక శక్తి, భౌతిక శక్తి (జ్ఞాన, ఇచ్ఛా, క్రియా శక్తులు) కలుగును. ఎంతకాలము ఈ కుండలినీ శక్తి మూలాధార మణిపూరక చక్రముల మధ్య తిరుగుచుండునో అంతకాలము మానవుడు తిండి, నిద్ర సంసారముల మధ్య తన్నుకొనుచుండును. క్రింది మూడు చక్రములు దాటి, అనాహతము నుండి పై మూడింటిని ఆరోహించునపుడే మానవునకు దివ్యానుభవములు కలుగును. దివ్య పురుషుల సందర్శనము, దివ్య జీవన విధానము లభించునని చెప్పబడుచున్నది. మూలాధారములోనున్న కుండలినీ శక్తి సుషుమ్నా నాడి ద్వారా ప్రయాణము చేసి వివిధ నాడీ కేంద్రములను తాకినప్పుడు ఊహల కందని అద్భుతమైన ప్రతిక్రియలు సంభవించును.ఎక్కడైనను విశేషమైన జ్ఞాపక శక్తి వికసించిన యెడలనది కుండలినీ సుషుమ్నలో ప్రయాణము చేయుట

మిగతా ప్రక్క పేజీలో . . .

26వ పేజీ తరువాయి . . .

వలెననేయని గ్రహించవలెను. మూలాధారము నుండి ఆజ్ఞా చక్రము వరకు ఆయా చక్రములపై ధ్యానము నిలిపి సిద్ధి పొందినచో ఒక్కొక్క అధ్యాత్మిక శక్తి కలిగి ఎన్నో ఫలితాలు పొందగలడు.

ఆత్మ,హృదయమునందు ఆత్మ రూపమున, భ్రూ మధ్యమున జీవాత్మరూపమున, సహస్రారమున పరమాత్మ రూపమున నుండుచుందురు. హృదయం గల ఆత్మను ప్రాణా యామము ద్వారా కుండలినీ సహాయముతో భ్రూ మధ్యము లోగల ఆజ్ఞాచక్రమున కూటస్థ చైతన్యములో నుండి దర్శిం చాలి.

ఆ ఆత్మను సహస్రారములోనున్న పరమాత్మతో కలుపుటయే యోగమనబడుచున్నది. ఇదియే బ్రహ్మ విద్య.

కుండలినీ ప్రబోధము జరిగి పైకి ఎక్కడానికి బయలుదేరేటప్పటికి సాధకుని స్థితిని బట్టి శ్వాస పురుగు నడక, కప్పగంతులు, కోతి గంతులు, వ్యక్తి ఎగురుట మొదల గు నడకలతో ఊర్ధ్వ గమనము చేయునందురు. అనేక శబ్దము లను చేయుననియు చెప్పబడుచున్నది. ఆ శబ్దాలనే దశవిధ నాదాలందురు.

ఈ స్థితిలో సిద్ధి పొందిన వారు క్రోధమున దేనిని చూచినను అది దగ్ధమగును. ఈ యోగము వలన కామ-క్రోధములు, అహంకారము, తమో గుణము, అష్టపాశములు, అష్టమదములు, వ్యసనములు, భ్రమలు, షడ్వికారములు, ఈషణత్రయము, తాపత్రయము, అవస్థాత్రయము, విషయ ములు, సంకల్పములు, యమబాధ, జీవభ్రాంతి, సర్వేంద్రియ వ్యవహారములు నష్టమగుచున్నవి. అన్ని పదార్థములందు బ్రహ్మము కనబడుచుండును. తాను సాక్షియై జనన మరణ రహితుడగుచున్నాడు.

ఈ యోగము మూడు నెలలు అభ్యాసము చేసిన, నాదము వినబడును. నాలుగవ నెల యందు దేవతలు కన బడుదురు. అయిదవ మాసమందు చక్ర జ్ఞానము కలుగు చున్నది. ఆరవ మాసమందు సాక్షాత్కార వస్తువేతానగు చున్నాడు. రెండు ఘడియల పర్యంతము కుంభకము చేసిన యోగమగును. దీనిలో మొదటి ఘడియయందు నాదముద యించును. పిమ్మట అర్ధఘడియకు నాదములయమై బ్రహ్మ సాక్షాత్కారమగును. యోగాభ్యాసి ఆహార, వ్యవహార, నిద్రాదులు విషయమును తగిన రీతిలో నుండి నాసికాగ్రమున లక్ష్యము నుంచి రాత్రింబవళ్ళు గురువు బోధించిన విధమున యోగము చేసిన ముక్తడగునని, గురువు లేక అభ్యాసము చేయరాదని చెప్పబడుచున్నది.

మన శరీరములో నవ రంధ్రములన్నవి. అవే నవ ద్వారములు, కంఠము పై భాగమున ముఖము నందు రెండు కన్నులు, రెండు చెవులు, రెండు ముక్కులు నోరు అను ఏడు ద్వారములున్నవి. అధో భాగమున మలద్వారము (గుదము), మూత్ర విసర్జన ద్వారము (గుహ్యము) అను రెండు ద్వారములు గలిగి మొత్తము తొమ్మిది ద్వారములున్నవి. **"ఇది తొమ్మిది రంధ్రముల తోలు తిత్తిరా"** అని మానవ శరీరమును తత్త్వాలలో జానపదులు గానము చేయుచుందురు. ఇవి కాక దశమ ద్వారము తలలోని సహస్రారములో నున్నది.

పైన ఏడు రంధ్రముల ద్వారా వేడియైన గాలి అనగా ప్రాణ వాయువు పైకి వెళ్ళును. క్రింది రెండు రంధ్రముల ద్వారా బరువైన తడిగాలి అనగా అపానవాయువు క్రిందకు వెళ్ళును. ఈ గాలి స్వాధిష్ఠానము క్రింద మూలాధారముగుండా క్రిందికి వెళ్ళును. ఈ గాలి స్వాధిష్ఠానము క్రింద మూలాధారము గుండా క్రిందికి మల విసర్జనావయవము ద్వారా వెళు తుంది. ఈ వాయువు క్రిందకు వెళ్ళకుండా పృష్ఠభాగాన్ని అనగా మల ద్వారమును లోపలకు ముడుచుకొని కూర్చొనినచో ఆ వాయువు క్రిందకు వెళ్ళదు. తిరిగి లోపలకు అనగా పెద్ద ప్రేవులలోనికి కూడా వెళ్ళుటకు అవ కాశము లేదు. గాలిని పీల్చి పై ఏడు రంధ్రములు మూసిన యెడల ఆ గాలి ఊపిరితిత్తులలోనికి వెళ్ళును. అచ్చట రక్తమును శుభ్రము చేయగా మిగిలిన వాయువు మఱల బయటకు వెళ్ళవలెను. పై ఏడు రంధ్రములను రెండు చేతి వ్రేళ్ళలోని బోటన వ్రేళ్ళతో రెండు చెవులను, రెండు చూపుడు వ్రేళ్ళతో రెండు కనులను, రెండు ముక్కులను మధ్యవ్రేళ్ళతో, రెండు చేతుల అనామిక వ్రేళ్ళతో నోటిని మూయుట వలన ఆ గాలిపై రంధ్రముల ద్వారా బయటకు వెళ్ళలేదు. అపుడు ఆ గాలి మూలాధారము చేరుచున్నది. మూలాధారము నుండి క్రిందకు వెళ్ళుటకు పృష్ఠభాగము మూసుకొని యుండుట వలన క్రిందకు పోదు. మూత్ర విసర్జనావయవమును సిద్ధాసనము ద్వారా రెండు పాదములచే అదిమిపెట్టి యుంచుట వలన అదికూడా మూసుకొనిపోవును. ఇప్పుడు నవరంధ్రములు మూయ బడుట వలన గాలి శరీరము నుండి బయటకు పోవు అవకాశమే లేదు.

అప్పుడు మూలాధారములోనున్న సుషుమ్నా నాడిని గాలి ఛేదించి, ఆ సుషుమ్నానాడి ద్వారా కుండలినీ శక్తితో మణిపూరకమునకు వెళ్ళి, అచట, అందుండి అగ్నిచే వేడికాబడి పైకి పోవును. మణిపూరకము నుండి అనా హతమును చేరి, అచట నుండి విశుద్ధారము తరువాత ఆజ్ఞాచక్రము చేరును. చివరకు తలలోని సహస్రారమును చేరి బ్రహ్మ రంధ్రమును ఛేదించి గాలి బయటకు వెళ్ళుచున్నది. ఈ గాలి బయటకు పోవు బ్రహ్మ రంధ్రమే దశమ ద్వారము. అప్పుడే పరాశక్తి తత్త్వము తెలియుచున్నది. ఈ సహస్రార పద్మములోని మణికర్ణిక పద్మములో నున్న కర్ణికను ఛేదించుకొని పైకి వెళ్ళిన పరమాత్మ కనుపించును. ఇలా సాధన ఎన్నో సంవత్సరములు చేస్తేనే కాని సాధ్యముకాదు. ఇది గురుముఖత: నేర్చుకొన్నచో కోటికొకడు సిద్ధిపొందుతాడు. గురుముఖత: నేర్వనిచో చాలా ప్రమాదమని తెలియవలెను. పైన తెలిపి నందంతయు అవగాహనకే కాని సాధనము స్వయముగా చేయుటకు కాదని గమనించవలెను. దీనిని పిపీలికా మార్గమని, హఠయోగమని అందురు. ఇదియే పరమ పదమని మానవజన్మ సాఫల్యము పొందుటకు ముక్తి మార్గ మని తెలియనగును. కుండలినీ శక్తి ద్వారా యోగ సాధనమును గురించి తెలుసు కున్నాము.

**హరిద్వార్‌లో మా ఆతిథ్యం స్వీకరించేందుకు విచ్చేయండి!**
**నిత్యఅన్నదాన సత్రం** (రిజిస్టర్ నెం. 110/2001)
శ్రీగౌతమి సేవా సమితి, రామానుజకోట్, సుఖీనది, హరిద్వార్
**సెల్:09927687899,09219345917**
ప్రధాన కార్యాలయం:-గౌతమి,ఇం.నెం,44-352,తిరుయలరావు నగర్, మౌలాలి,హైదరాబాద్.తెలంగాణా రాష్ట్రం

# గోత్రాలు ఇంటిపేరు-ఏవేదం-ఋషి -కులదైవం -ఏప్రాంతం



**ఋగ్వేదం**

**"ఋక్"** అనగా పరమాత్మను స్తుతించు మంత్రము. అట్టి ఋక్కులు లేక మంత్రములు ఋగ్వేదము నందు కలవు. వీటితో యజ్ఞము నందు దేవతలను స్తుతించువారికి **"హోత"** అని పేరు. కొన్ని మంత్రములు గలదానిని **"సూక్త"** మని చెప్పెదరు. అట్టి సూక్తములు 1028 కలవు. కొన్ని సూక్తములు గలది ఒక **"అనువాకము"** అట్టి అనువాకములు 85, కొన్ని అనువాక ములు కలిపిన వాటిని **"మండల ము"** అని పేరు. అట్టి మండలములు పది భాగాలుగా ఋగ్వేదము విభజిం పబడినది. ఋగ్వేదము నందలి పదములు = 1,53,826, అక్షరములు = 4,32,000

| | | | | |
|---|---|---|---|---|
| జున్నార్‌కర్ | యజుర్వేదం | శ్రీవత్స | శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుపతి, | నారాయణగావ్<br>శ్రీమోహినిరాజ్, నివసపూణా జిల్లా |
| జోషి | యజుర్వేదం | అంగిరస | జగదాంబ దేవి (వాంకెడ్) | వాంఖెడ్ జిల్లా –<br>బుల్దాన (మహారాష్ట్ర) |
| జుగూల్‌కర్ | ఋగ్వేదం | శాండిల్య | లక్ష్మీనరసింహా, నీరనరసింహాపూర్ | తెలియదు |
| కలాంకర్ | ఋగ్వేదం | అత్రి | శ్రీమహాలక్ష్మీ కొల్హాపూర్, | తెలియదు<br>శ్రీ ఖండోబా, జెజూరి, కలాంబ్,<br>పూణా జిల్లా మహారాష్ట్ర |
| కడేగావ్‌కర్ | ఋగ్వేదం | శ్రీవత్స | బన్సహాన్‌కరి, బదామి, కర్ణాటక | తెలియదు |
| కెంగె | యజుర్వేదం | కౌశిక | రేణుర, నాశిక్ జిల్లా, | తెలియదు<br>ఖండెరావ్ జెజూరి, పూణా |
| కెర్‌హాల్కర్ | ఋగ్వేదం | కాశ్యప | రేణుక, జల్‌గావ్, జమోద్<br>(ప్రస్తుతం అకోలా) | తెలియదు |
| కెస్కర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | శ్రీయమై దేవి, అవుంధ్,<br>శ్రీ సిద్ధార్థ మస్వాడ్, | సతార |
| కండె | ఋగ్వేదం | కాశ్యప | జ్యోతిబా | తెలియదు |
| కాజందర్ | ఋగ్వేదం | మాండవ్య | రేణుక, మహూర్ | రాక్షసభువన్, బీడ్,<br>మహారాష్ట్ర |
| కలాద్కర్ | ఋగ్వదం | విశ్వామిత్ర | జేజూరి, ఖండోబా, తూజాపూర్ భవాని | సస్వద్ దగ్గర 13.5<br>గ్రామాలు, పూణా |
| కంకోజె | ఋగ్వేదం | వశిష్ట | రేణుక, మహూర్ | తెలియదు |
| కయిర్ | తెలియదు | తెలియదు | శ్రీసిద్దానంత్, మస్వాడ్, సతర | తెలియదు |
| కోట్ | ఋగ్వేదం | కాశ్యప | తులజాపూర్ భవాని, రామ | తెలియదు |
| కటి | యజుర్వేదం | వత్స | బాలాజీ, తిరుపతి, | వరోరా |
| ఖాప్రె | ఋగ్వేదం | విష్ణు వ్రిద్ధ | బాలాజీ, తిరుపతి | వర్దా |
| కేడ్కర్ | ఋగ్వేదం | శాండిల్య | శ్రీనరసింహస్వామి | తెలియదు |
| కేడ్కర్ | ఋగ్వేదం | శాండిల్య | శ్రీనరసింహ స్వామి, శ్రీమహాలక్ష్మీ | ఖెడ్<br>కొల్హాపూర్ (రాజ్‌గురునగర్).<br>పూణా జిల్లా |
| కిస్టే | యజుర్వేదం | రోణిన్య | రేణుక, చాంద్‌వాడ్,<br>వెంకటేశ్వరస్వామి, తిరుపతి | చాంద్‌వాడా, నాసిక్<br>జిల్లా |
| కెమ్‌కర్ | ఋగ్వేదం | వశిష్ట | రేణుక, మహూర్, నరసింహ, | కెమ్, కొల్హాపూర్<br>దగ్గర |
| కినికర్ | ఋగ్వేదం | కాశ్యప | రేణుక, మహూర్,<br>నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| కిర్ | ఋగ్వేదం | కాశ్యప | శ్రీమల్హారిమార్తాండ్ (ఖండోబా),<br>రేణుక మహూర్ | కరండోలి, లొనవల |
| కిర్‌వాడ్కర్ | ఋగ్వేదం | గౌతమ | రేణుక, మహూర్,<br>నందేడ్ జిల్లా. మహారాష్ట్ర | కిర్‌వడ్ గ్రామం,<br>జలగావ్ జిల్లా,<br>మహారాష్ట్ర |
| కొదాడె | ఋగ్వేదం | కాశ్యప | రేణుక, మహూర్, | తెలియదు<br>నందేడ్ జిల్లా. మహారాష్ట్ర |
| కొలె | ఋగ్వేదం | అత్రి | ఖండోబా, జజూరి/<br>మహాలక్ష్మీ కొల్హాపూర్ | తెలియదు |
| కొండ్ | యజుర్వేదం | కాశ్యప | బాలాజీ, తిరుపతి | తెలియదు |
| కొల్కుతి | ఋగ్వదం | వశిష్ట | రేణుక, మహూర్, నందేడ్ జిల్లా | తెలియదు |
| కొంచె | యజుర్వేదం | పరాశర | బాలాజీ, తిరుపతి, రేణుకమహూర్, | తెలియదు<br>మహారాష్ట్ర |
| కిస్తి | యజుర్వేదం | కౌండిన్య/కాశ్యప | బాలాజీ, తిరుపతి, భవానీ తులజాపూర్ | తెలియదు |
| కినికర్ | ఋగ్వేదం | శాండిల్య | రేణుక, మహూర్, నాందేడ్ జిల్లా | తెలియదు |
| కినికర్ | ఋగ్వేదం | కాశ్యప | శ్రీరాముడు, అయోధ్య | తెలియదు |
| కిట్టూర్ | ఋగ్వేదం | వశిష్ట | రేణుక సౌదత్తి, బెల్గావ్ జిల్లా | తెలియదు |
| కిట్టూర్ | యజుర్వేదం | జమదగ్ని | తిరుపతి వెంకటేశ్వర, చంద్రలంబ,<br>సన్నిటి జిల్లా, గుల్బర్గ | తెలియదు |

(ఇంకావుంది)

# తెలుగు సాహిత్యమును సుసంపన్నం గావించిన బ్రాహ్మణోత్తములు

- శ్రీ లక్కరాజు శ్రీనివాసరావు అద్దంకి.

## రుద్రకవి

ప్రకాశం జిల్లా కవులు, సాహితీవేత్తలకు ఏ మాత్రము తీసిపోనిదని పలువురు కవులు, సాహితీ వేత్తలు, సాహితీ కృషివలురు నిలయమని తెలియనున్నది. కందుకూరు నివాసంగా చేసుకొని 15వ శతాబ్దకాలంలో నివశించిన ప్రముఖ కవి కందుకూరు రుద్రకవి. ఈతడు జనార్ధనాష్టకంను రచించి వాసికెక్కెను. ఆ గ్రామం ఒకప్పుడు నెల్లూరు జిల్లా అంతర్భాగము. ఇతడు శ్రీకృష్ణదేవరాయ ఆస్థాన కవియని, అతని స్థానము ఈశాన్య భాగమని దాదాపుగా పన్నెండేళ్ళ సంస్థానము ఉన్నట్లు కొన్ని సమస్యాపురాణాల వలన తెలియుచున్నది. తాతాచార్యులతో తెనాలి రామకృష్ణుడితో పాటు రుద్రకవి గూడా చాలా సార్లు తగాదాలు పెట్టుకొన్నట్లు తెలుస్తుంది. ఈతనికి **"తిట్టుకవి"** అనే పేరు గూడా గలదు. తిట్టు కవిత్వంలో దిట్ట. పెద్దన గారు గూడా ఈతనిని గౌరవించి అతని కవిత్వాన్ని మెచ్చుకొని తగవుల కవిరుద్ర అని ప్రశంశించెను.

***"తిట్టుదునా భుజంగ విషదిగ్ధ దవానలధాగధైశచి***
***ట్చిట్ట చిటార్థటి ప్రకటశ్రీఘ్రమహోగ్ర దంత నిష్ఠరో***
***ద్ధటన విస్పులింగలయకారణ దారుణ అబ్దలుబ్ధరా***
***ట్పట్టణగోపుర ధ్వజనిపాత పాతాహుతి గాగనుద్ధతిన్"***

రాజుగారి కోట బుర్రాజు మీద జండా వూడి పడినట్లు మాత్రమే కాదు - పట్టపురాజులు, రాజులు, దొరలు, పండితులు ఎవరినైనా సరే తిట్టగలనని చెప్పియున్నాడు. 1518 సంవత్సరంలో రాయలవారి ఆస్థానంలో తిట్టు సాహిత్యంతో జొరబడెను. రాయలవారి దర్శనమునాటి రోజూకడు దుర్లభం. అట్టి క్లిష్ట దరపు రోజులలో **"మంగలి కొండోజి"** అనే వ్యక్తి ద్వారా రాజుగారిని సందర్శించుకొనే భాగ్యం పొందెనట. ఒకరకంగా నేటి రికమండేషన్ వంటిది. (1518-30) కాలము కావచ్చును. ఈ మంగలి కొండోజి సదాశివ రాయలవారి కాలము. సదాశివరాయహరి శాసనాలల్లో ఈ మంగలి కొండోజీ ప్రస్తావన గలదు.

కందుకూరులోని జనార్ధనుని స్తుతిస్తూ వ్రాసిన **"అష్టకము"** మంచిపేరు దెచ్చెను. నిరంకుశోపాఖ్యానము మను గ్రంథంగూడా రెండో రుద్రకవి రచించినట్లు తెలియుచున్నది. రుద్రకవులు పలువురు గలరు. సుగ్రీవవిజయం యక్షగానరచన చేసెను. తెలుగు భాషలో తొలి యక్షగాన రచనగా కీర్తింపబడెను. గురజాడ అప్పారావుగారు వాడిన ముత్యాల సరాలు అనే ఛందస్సు ఆయనకంటే ముందుగా రచించిన రుద్రకవి పాండిత్యమునగలదు.

కందుకూరి వారి వంశంలో ముగ్గురు, నలుగురు రుద్రకవులుండి ఉంటారు. వారిలోనొకడు అష్టదిగ్గజాల కవికాగా మరొకడు మల్కిభరాముని కాలంలో (గోల్కొండనవాబు కాలం) యక్షగాన రచయిత కావొచ్చును. రాయలవారి ఆస్థానంలో సింహాసనం అధిష్టంచక పోయినా తెలుగు వారి హృదయాస్థానాలలో **"యక్షగాన"** అనే ప్రక్రియద్వారా తిష్టవేసుకున్నారు.

## దసరా సందర్భంగా "సత్కార్య" వస్త్రదానం



**కడప:** సత్కార్య సేవా సమాఖ్య నిర్వాహకులు కైలాస్‌సాగర్, కొన్ని పేద కుటుంబాలవారికి వస్త్రములు, కొంత నగదు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ - పండుగల సందర్భంగా దాతలు సహృదయంతో తాముగా "ముందుకు వచ్చి వస్త్రాలు, బియ్యం, మొదలగునవి కార్యాలయంలో ఇవ్వటం జరుగుచున్నది. ఈ సేవాసమాఖ్యలో వారు కూడా భాగస్వాములై సహాయ సహకారాలు అందిస్తున్నందులకు గాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ - ఆ సర్వేశ్వరుని కృపా కటాక్షములు వారిపై ఎల్లవేళలా ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్తీక మాసం నుండి ప్రతి పౌర్ణమినాడు మహిళా మండలి సభ్యులు సరోజా దేవి, వైదేహి, గౌరి, పద్మ, ఉష, లక్ష్మిదేవిల సహాయ సహకారాలతో కార్యాలయమునందు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించేలా ఏర్పాటు చేయడం జరిగిందరాన్నరు. లోక కళ్యాణం కోసం నిర్వహిస్తు ఈ "సత్కార్య భగవత్సేవలో అందరూ పాలుపంచుకొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి సత్యదేవుని కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నారు.

## గాయత్రీ మహామంత్రము



**విశ్వామిత్రుడు ఋషి - సవిత దేవత - గాయత్రి ఛందస్సు**
**ఓం భూర్భువస్సువ: తత్స వితుర్వరేణ్యమ్।**
**భర్గోదేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్॥**



**భావార్థము:** ఓ సచ్చిదానందా! అనంత స్వరూపా! ఓ నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వభావా! ఓ నిరాకారా! సర్వ శక్తిమంతుడవగు న్యాయకారీ! ఓ కరుణామృత వారధీ! నీ దివ్యమూ వరేణ్యమూ నగు విజ్ఞానరూపమును మేము నిత్యముపాసింతుము. మాకు ధారణ శక్తిగల బుద్ధి నిత్తువుగాక! మేమా బుద్ధి సహాయమున బ్రహ్మచర్యాది సద్వ్రతముల నాచరింతుము గాక! విద్యాజ్ఞానాదులనూ పరమసుఖములనూ పొందుదుము గాక!

శాంతి లోపల నుంచే జనిస్తుంది. దాన్ని బయట వెతకద్దు.

# డ్రైవింగ్‌లైసెన్స్, పాన్‌కార్డు, రేటషన్‌కార్డు, పాస్‌పోర్టు, ఏ.టి.యం.కార్డు, ఓటరుకార్డు, ఆధార్‌కార్డు పోయిందా...అయితే ఇలా . . .

డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డు, రేషన్‌కార్డు, పాన్‌కార్డు, ఏటీఎం కార్డు, ఆధార్‌కార్డు... ఇవన్నీ మనకు నిత్య జీవితంలో ఎంతగానో ఉపయోగపడేవి. అనుకోని పరిస్థితుల్లో ఏదైనా కార్డు పోయిందనుకోండి. ఏం చేయాలో అర్థం కాక ఆందోళన పడుతుంటాం. అయితే వాటిని మళ్లీ పొందేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి. అవేమిటో మీరు తెలుసుకోండి...

## డ్రైవింగ్ లైసెన్స్....

వాహనం నడిపేందుకు తప్పనిసరిగా ఉండాల్సింది డ్రైవింగ్ లైసెన్స్. డ్రైవింగ్ లైసెన్స్ పోగొట్టుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వారందరిచే నాన్ ట్రేస్ట్ పత్రంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ప్రతిని ఎల్ఎల్‌డీ ధరఖాస్తుకు జతచేసి ఆర్టీఓ కార్యాలయంలో అందజేయాలి. అలాగే 10 రూపాయల బాండ్‌పేపర్‌పై కార్డు పోవడానిక దారితీసిన పరిస్థితులను తెలియజేయాలి. నెల రోజుల్లో తిరిగి అధికారుల నుండి కార్డు పొందవచ్చు. aptransport.org వెబ్‌సైట్ నుండి ఎల్ఎల్‌డి ఫారం డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలు పొందవచ్చు.

## పాన్‌కార్డు

ఆధాయపు పన్ను శాఖ అందించ పాన్ (పర్మనెంట్ అకౌంట్ నెంబర్) కార్డు పోగొట్టుకుంటే,,, సంబంధిత ఏజెన్సీల్లో పాత పాన్‌కార్డు జిరాక్స్, రెండు కలర్‌ఫోటోటు, నివాస, గుర్తింపు ధ్రువీకరణ పత్రాలతో ధరఖాస్తును జత చేయాలి. కొత్త కార్డు కోసం అదనంగా మరో 96 రూపాయలు చెల్లించాలి. సుమారు 20 రోజుల్లో మరో కార్డు జారి చేస్తారు. www.nsdi.pan వెబ్‌సైట్‌లో మరింత సమాచారం తెలుసుకోవచ్చు.

## రేషన్‌కార్డు

గుర్తింపుతో పాటు రేషన్ దుకాణాల్లో సరకులు తీసుకోవ డానికి ఉపయోగపడే రేషన్ కార్డు, ఇది పోతే www. icts2. ap.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. అక్కడన ఉన్న యూజ రనేమ్, గెస్ట్, పాస్‌వర్డ్ గెస్ట్ 123 సాయంతో విచారణ (క్వేరీ)ను ఉప యోగించి మన రేషన్‌కార్డు నెంబర్ సాయంతో జిరాక్స్ ప్రతిని పొంద వచ్చు, దానిద్వారా ఏపి ఆన్‌లైన్ కేంద్రంలో ధరఖాస్తు చేసు కుంటే.. మండల తహసీల్దార్ దానిని పరిశీలించి నామామాత్రపు రుసుంతో అదే నంబరుపై కార్డు జారీ చేస్తారు.

## పాస్‌పోర్టు

పాస్‌పోర్టు పోగొట్టుకుంటే ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వారిచ్చే నాన్ ట్రేస్ట్ పత్రంతో హైదరాబాద్ పేరిట 1000 రూపాయలు డీడీ తీయాలి, ఆ శాఖ ప్రాంతీయ అధికారి విచా రణ జరిపి కార్యాలయానికి సమాచారం అందిస్తారు. విచారణ పూర్తయిన మూడు నెలల తర్వాత డూప్లికేట్ పాస్‌పోర్టును జారిచేస్తారు. తత్కాల్ పాస్‌పోర్టు అయిన పక్షంలో నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించాలి. వివరాలకు www.passportindia. gov.in ను సంప్రదించవచ్చు.

## ఏటీఎం కార్డు

ఏటీఎం కార్డును పోగొట్టుకున్నా ఎవరైనా దొంగలిం చినా, ముందుగా సంబంధిత బ్యాంకు వినియోగదారుల సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయాలి. పూర్తి సమాచారం అందించి కార్డు ను వెంటనే బ్లాక్ చేయించాలి. తర్వాత ఫిర్యాదు నంబర్ ఆధారంగా బ్యాంకులో కొత్త కార్డు కోసం ధరఖాస్తు జారి చేస్తారు. ఇందుకోసం ఆయా బ్యాంకులు నిర్ణీత మొత్తంలో చార్జీలు వసూలు చేస్తాయి.

## ఓటరు గుర్తింపుకార్డు

ఓటు వేసేందుకే కాకుండా వివిధ సందర్భాల్లో గుర్తిపు కోసం ఉపయోగపడే ఓటరు గుర్తింపు కార్డును పోగొట్టుకుంటే పోలింగ్‌బూత్, కార్డు నంబర్‌తో 10 రుసుము చెల్లించి మీ సేవా కేంద్రంలో మళ్లీ కార్డు పొందవచ్చు. కార్డు నంబర్ ఆధారంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకుంటే, కార్డును ఉచితంగా తీసుకోవచ్చు. ఓటరు గుర్తిపు కార్డుకు సంబంధించిన మరింత సమాచారం కోసం www.ceoandhra. nic.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

## ఆధార్ కార్డు

ఆధార్ కార్డు పోతే టోల్‌ఫ్రీ నంబర్ 18001801947 పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలి. రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండానే కొత్త కార్డు మళ్లీ పోస్టులో పంపిస్తారు. help@udai.gov.in వెబ్‌సైట్లో పూర్తి సమాచారం పొందవచ్చు.

## అమెరికాలోని వైట్‌హౌస్ సమావేశంలో రుద్రం పఠించిన అమెరికన్లు

**భా**రతదేశంలోని ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో ఎప్పుడూ కూడా **రుద్రం పఠించిన ధాఖలాలు లేవు**. అలాంటిది అమెరికాలోని వైట్‌హౌస్‌లో ఒక సమావేశం ప్రారంభంలో అమెరికాకు చెందిన **జర్రీఎర్‌హార్డ్,కోజ్ఎర్‌హార్డ్ అను వారు అనర్గళంగా, స్వరయుక్తంగా, ఆహులందరినీ అలరించేలా ,భక్తిభావం పొందేలా మహాశివుని ప్రీతిపాత్ర మైన రుద్రాన్ని పఠించడం తనకు ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందని ప్రశాంత్ ఫరాక్జ్ హిందూ –అమెరికన్ సమావేశం వెల్లడించారు.**( కర్టసి కె.అరవింద రావు, హైదరాబాద్.)

## సోమవారం స్త్రీలు "లక్షపసుపు" నోము చేస్తే..!?

**మ**హిళలు **సోమవారం "లక్ష పసుమునోము"**చేస్తే. అష్టైశ్వర్యాలు, దీర్ఘసుమంగళి ప్రాప్తం చేకూరుతుంది. అలాగే పెళ్లికాని కన్యలకు సుగుణవంతుడైన భర్త లభిస్తాడు. పసుపు నోమును చేసే మహిళ పరమ వైభవము, ఐదోతనంతో జీవిస్తారు. ఇంకా పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులతో యెనలేని కీర్తి ప్రతిష్టలు చేకూరుతాయి.



## కన్యాదాన సమయంలో కొబ్బరిబోండం ఎందుకు వాడతారు

కొబ్బరిబొండాం **పూర్ణ ఫలం** అని అంటారు. పండ్లలో విత్తనం. ఫలం రెండూ కలిసి ఉండే ఏకైక స్వరూపం కొబ్బరిబోండాలు. మిగతా వాటన్నింటిలో విత్తనాలు వేరుగా ఉంటాయి. అరటి పండు అయితే పిలకలుగా వస్తాయి. కాబట్టి కొన్ని ప్రాంతాలలో శుభకార్యాలలో నిషేధించారు. వినియోగించరు. పండు, తాంబూలం అని చెప్పినప్పుడు విత్తనాలు ఉన్న పండ్లనే తాంబూలంగా ఇవ్వాలి అంటారు. వివాహంలో కొబ్బరి బొండాం పూర్ణ ఫలం. హోమంలో పూర్ణాహుతిలో కూడా కొబ్బరి బోండా వినియోగిస్తారు. అమ్మాయి చేతిలో కొబ్బరి బొండాం పుచ్చుకొని కూర్చుని ఉండగా కన్యాదానం చేసే సమయంలో కొబ్బరి బోండం కూడా తడుస్తుంది. అది తిరిగి ఉత్పన్నం పొందడానికి, పునరుజ్జీవనం పొందడానికి బీజావాపనం చేస్తే మొలకెత్తడానికి ఉన్నటువంటిస్వరూపం. అలాగే ఆ అమ్మాయిలు కూడా ఆ అబ్బాయికిచ్చి కన్యాదానం చేసినందువలన వీరిరువురు ఆనందోత్సాహాలతో దాంపత్య జీవనం గడిపి చక్కని సంతానం కలగాలి. కుటుంబం వృద్ధిపొందాలి. ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి అని శుభలక్షణ శోభితమైన భావనలతో అమ్మాయి చేతిలో కొబ్బరిబొండాం పెడతారు. అది లభించినటువంటి ప్రాంతాలలో కొబ్బరి కొడకలనైనా వినియోగిస్తారు. కొడకలు రెండు (జంటగా) పెడతారు. కొబ్బరి బొండాం శ్రేష్ఠం. తప్పనిసరి. అయితే ఈనాటి కాలంలో వినియోగించే కొబ్బరి బొండాంపైన రకరకాల చంకిలతో పేర్లు అతికించడం, దానికి గుండు సూదులు గ్రుచ్చడం, దానిపైన వారి పేర్లు చెక్కించడం, వంటి అల్లరి చిల్లరి వేషాలు చేయడం వల్ల కొబ్బరి బొండానికి ఉన్న పవిత్రత కాస్తా అబాసు పాలవుతున్నది. కొబ్బరి బొండానికి జిగురు వేసి ఏవేవో అతికించడం, గ్రుచ్చడం, శాస్త్రబద్ధంకావు. దీనిపైనే తాళిబొట్టు, ఇతరములైన సంస్కారములన్నీ నిర్వహింపబడతాయి. **"ధర్మ ప్రజా సంపత్యర్థం స్త్రియముద్వహి"** అని చెప్పినప్పుడు ధర్మేచ, అర్థే, కామేచ ఈ మూడు మార్గములలో కూడా అక్షరారోపణం చేసుకున్నప్పుడు కూడా ఈ పూర్ణ ఫలమే కావాలి. కాబట్టి వినియోగించడం సశాస్త్రీయం.

## సంధ్యా హీన: అశుచిహి:



**య**జ్ఞోపవీతం ధరించే అర్హత ఉండి, సంధ్యావందనము చేయ్యనివాడు ఎందుకూ (ఏదైవకార్యానికి) పనికిరాడు. ఒకవేళ వారు దైవ కార్యము చేసినా దానివల్ల ప్రయోజనం అంతగా ఉండదు. కుదరకపోతే దైవ కార్యం మానవచ్చు గాని **సంధ్యావందనం మానకూడదువరుసగా 7 రోజులు గాయత్రీ మానేస్తే మరలా ఉపనయనం చేసుకోవల్సివస్తుంది.**

**( కొంతమంది పెళ్ళికి ముందు ఉపనయనం చేస్తున్నారు. దానివల్ల ప్రయోజనం లేదు!)**

## విద్యా,ఉద్యోగ సమాచారం

### ది న్యూ ఇండియా అసూరెన్స్‌లో 509 ఆఫీసర్స్

దిన్యూ ఇండియా అసూరెన్స్‌లోని మెడికల్ డిసిప్లయిన్ క్యాడర్‌లో ఖాళీగా ఉన్న 509 ఆఫీసర్ స్కేల్ - 1 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యింది.

**మొత్తం పోస్టులు** 509, **పే స్కేలు:** రూ.17240-32640

**వయస్సు:** 1-10-2014 నాటికి 21-30 ఏళ్ల మధ్య కలిగి ఉండాలి.

**విద్యార్హతలు:** జనరలిస్ట్ పోస్టులు: ఏదైనా యూనివర్శిటి నుండి డిగ్రీలో ఉత్తీర్ణత. సంబంధిత విభాగం/ డిసిప్లేన్‌లో ఏదైనా యూనివర్శిటీ నుండి డిగ్రీలో ఉత్తీర్ణత.

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో అప్లికేషన్‌లను పంపించాలి.

**ఎంపికా విధానం:** రాత పరీక్ష+ఇంటర్వ్యూ

**<u>ముఖ్యమైన తేదీలు</u>**

ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు ప్రారంభం: 11-10-2014

ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు చివరితేదీ: 3-11-2014

వెబ్‌సైట్:www.newindia.co.in

### లోక్‌సభ సెక్రటేరియెట్

పార్లమెంట్‌లోని లోక్‌సభ సెక్రటేరియెట్ వివిధ పోస్టుల భర్తీకి ధరఖాస్తులను అహ్వానిస్తోంది.

**స్టెనోగ్రాఫర్** (హిందీ/ఇంగ్లిష్). ఖాళీలు: 41

**అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిమిషానికి 80 హిందీ/ ఇంగ్లీష్ పదాలను టైప్‌చేసే సామర్థ్యం ఉండాలి.

**స్టాఫ్ కారుడ్రైవర్** (అరిడనరీ గ్రేడ్), ఖాళీలు:4,

**అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణతతో పాటులైట్/హెవి వెటహికల్ డ్రైవింగ్ లైసెన్స్ అవసరం.**వయోపరిమితి:** 27 ఏళ్లకు మించకూడదు

**ఎంపిక:** రాతపరీక్ష, ట్రేడ్ టెస్ట్ ద్వారా...ధరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా...

**ధరఖాస్తులకు చివరితేదీ:** నవంబర్ 10, 2014

**వెబ్‌సైట్:**www.loksabha.nic.in

### త్వరలో రానున్న నోటిఫికేషన్లు

గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4, జెఎల్, డిఎల్ నోటిఫికేషన్స్

పంచాయితీ సెక్రెటరీస్ (తెలంగాణ & ఆంధ్రప్రదేశ్)

ఐబిపిఎస్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ నోటిఫికేషన్

ఆర్ఆర్‌బి టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ నోటిఫికేషన్

విఆర్‌వో/విఆర్ఎ నోటిఫికేషన్

ఎస్ఎస్‌సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ నోటిఫికేషన్

పాలిటెక్నిక్ లెక్చరర్స్ నోటిఫికేషన్

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. నోటిఫికేషన్

గజిటెడ్ & నాన్ గజిటెడ్ నోటిఫికేషన్

పారామెడికల్ పోస్ట్ నోటిఫికేషన్

ఎస్‌బిఐ క్లర్క్స్ నోటిఫికేషన్

# దధీచి మహర్షి కథ

శ్రీపద్మపురాణంలోని కథ

**చిన్నారుల పేజి**



**పూ**ర్వం పరా, త్వష్ట అనే దంపతులుండే వారు. ఎంతకాలం గడిచినా వారికి సంతానం కలగలేదు. ఆమె పుత్రప్రాప్తికై పరమేశ్వరునకు తపము చేయసాగింది. ఏకాగ్ర చిత్తంతో మహాదేవుని ధ్యానం చేసింది. వేయి సంవత్సరముల పరాసాధ్వి యొక్క తపస్సును మెచ్చి శంకరుడు ప్రత్యక్షమైనాడు. ఆమె **"పరమశివా! శూరుడు శస్త్రాస్త్రాలకు చంపబడని వాడు, విప్రదానవ రూపధరుడు అయిన పుత్రుని ప్రసాదించు"** అని కోరినది.

పరమేశ్వరుని వరానుసారం ఆమెకు వృత్రుడనే పుత్రుడు కలిగినాడు. స్వయంగా శుక్రాచార్యులవారే ఆ వృత్రునికి విద్యాబోధచేసినాడు. వరప్రభావంతో గురుకృపతో మహాతేజసంపన్నుడైనాడు వృత్రుడు. కాని అతనిలో బలగర్వం ఎక్కువయ్యింది. చివరికి దేవేంద్రుని మీద దండెత్తాడు! అమిత బలవంతుడైన వృత్రుడు దేవాధిపతి అయిన ఇంద్రుడు 5000 యేండ్లు యుద్ధం చేశారు. చివరికి వృత్రుడు విజయం పొందాడు. పరాజితుడైన శచీపతి బ్రహ్మలోకం చేరాడు. మించిన బలగర్వం మత్సరంగా మాఱగా వృత్రుడు శుక్రాచార్యునితో ఇలా అన్నాడు.

**"యుద్ధంలో ఓడిన ఇంద్రుడు బ్రహ్మలోకం వెళ్ళాడు. నేనూ అక్కడికి వెళ్ళాలి. దారిచెప్పండి."** శుక్రుడిలా బదులిచ్చాడు. **"రాక్షసనాథా! నీవు బ్రహ్మలోకానికి పోలేవు. తృప్తికి మించిన సంపద లేదు. త్రిలోకాధిపత్యంతో సంతృప్తిపడు."** **ఇంద్రుడున్నంతవరకూ నాకు సుఖం లేదు. వాడిని నాశనం చేయాలి. ఇంద్రుడికి బ్రహ్మలోకం వెళ్ళే అర్హత ఎలా వచ్చింది? నాకెందుకు లేదు"** అని వృత్రుడన్నాడు. **"పూర్వం పవిత్రమైన నైమిశారణ్యంలో 1000 సంవత్సరాలు ఇంద్రుడు శివునికై తీవ్ర నిష్ఠతో తపస్సు చేశాడు. అంతటి తపశ్శాలి కనక బ్రహ్మలోక ప్రవేశం ఇంద్రునికి శంకరుని అనుగ్రహం వలన కలిగింది"** అని చెప్పాడు శుక్రుడు. వెంటనే వృత్రుడు నైమిశారణ్యం చేరి తపస్సు ఆరంభించాడు.

దుష్టుడైన వృత్రుని సంహారమునకు శ్రీకారం చుట్టిన మహావిష్ణువు ఇంద్రునితో ఇలా అన్నాడు. **"సురేశ్వరా! పరమేశ్వరుని వర ప్రభావం వలన వృత్రుడు శాస్త్రాస్త్రాలకు అవధ్యుడు. సరస్వతీ నదీ తీరంలో పరమనిష్ఠతో దధీచి మహర్షి తపమాచరిస్తున్నాడు. నూరుమూరల ప్రమాణంలో ఉన్న ఆ మహనీయుని వెన్నముక వజ్రముకంటే రెండు రెట్లు పటిష్టమైనది. ఆ దయాళువును లోకహితార్థం తన అస్థిని ఈయమని ప్రార్థించండి."** నారాయణుని అనుజ్ఞ తీసుకుని దేవేంద్రుడు కురుక్షేత్రంలో నదీతీరంలో ఉన్న మహర్షి శిరోమణి వద్దకు వెళ్ళాడు.


దధీచి మహర్షి ఇంద్రుని రాకకు కారణమేమని అడిగినాడు. ఇంద్రుడు పూర్వ వృత్తాంతమంతయు తెలిపి ఇలా అన్నాడు. **"మహానుభావా! వృత్రుని ఆగడాలు మితిమీఱుతున్నాయి. అతన్ని సంహరించకపోతే విబుధ (పండిత) వినాశం తప్పదు. దయచేసి మీ అస్థిని మాకు ప్రసాదించండి."**

ఇంద్రుడు చేసిన ప్రార్థన విని దధీచి మహర్షి మహదానందంతో పొంగిపోయాడు. లోక హితార్థము తన శరీరం వినియోగపడటం కన్నా కావలసినది ఏమున్నదన్నాడు. యోగశక్తితో శరీర త్యాగం చేశాడు! దధీచి మహర్షి చేసిన అసామాన్యమైన త్యాగానికి విభ్రమితుడైన వేల్పుదొర దధీచికి నమస్కరించాడు. అస్థితో వజ్రాయుద్ధాన్ని చేయించి లోకభీకరుడైన వృత్ర సంహారం చేశాడు.

**పిల్లలూ! ఈ కథలోని నీతులను మరొక్కమాఱు చూద్దాం:-**

మహనీయులు పరోపకారార్థము తమ శరీరమును కూడా త్యాగం చేయడానికి వెనకాడరు. అడగంగానే మహదానందంతో ఇంద్రునికి తన అస్థిని ఇచ్చి దధీచి మహర్షి మనకు మార్గదర్శి అయినాడు.

గర్వం, అహంకారం వినాశ హేతువులు, బలగర్వంతో హుంకరించిన వృత్రునికి ఎంతో శక్తివంతమైన వరబలం ఉండికూడా మత్సరంతో ఇంద్రుని నాశనం చేయబోయి తానే నాశనమైనాడు.



## ఘనంగా చిలమర్తి జయంతి వేడుకలు

వీరవాసరంలో:-తెలుగుజాతి ఔన్నత్యాన్ని, కీర్తిని దేశం నలుమూలల తన రచనల ద్వారా వ్యాప్తి చేసిన చిరస్మరణీయుడు చిలకమర్తి లక్ష్మీనరసింహం అని వీరవాసరం తహసీల్దార్ ఎంపీ తిలక్, తదితర ప్రముఖులు పేర్కొన్నారు. **జాతీయకవి చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు 147వ జయంతి ఉత్స వాన్ని వీరవాసరం కళాపరిషత్ అక్టోబర్ 17న ఘనంగా నిర్వహించింది.** కళాపరిషత్ ఆధ్వర్యంలో తూర్పు చెరువు గట్టున ఏర్పాటు చేసిన చిలకమర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు గుండా రాకృష్ణ, ఇండియన్ బ్యాంకు మేనేజరు సత్యనారాయణ వలవల రామకృష్ణ, పాలా ఆంజనేయులు, వసంతాల భుజంగరావు, కేవీఎల్ నర్సింహారావు, జీవీవీ రామానుజం (గాంధీ), గుండా నాగగోపాల్, గుండా చిన్నా, యర్రంశెట్టి శీనయ్య, కంచుమర్తి కన్నందాసు, బండి శ్రీనివాసరావు, మోగంటి నాగేశ్వరరావు, ఎ.సురేష్; గంగామహేష్ పాల్గొన్నారు.(కొండూరి వేంకట సుబ్రహ్మణ్యం.)

**గొప్ప గొప్ప వాళ్ళు కూడా అప్పుడప్పుడు తెలివితక్కువ ప్రశ్నలు వేస్తుంటారు.**



# నవంబరు నెల రాశి ఫలాలు

పంచాంగకర్త :
శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

## మేషం :



శని అష్టమ శనిగా సంచారం ప్రారంభించి సమస్త కార్య విరోధము. ఆరోగ్య చికాకులు ధనం నిల్వ తరిగిపోవడం వంటివి వస్తాయి. అందువలన శనికి శాంతి చేయించండి. ఈ నెల గ్రహచారం దృష్ట్యా శరీరం రూపం కోల్పోయే అవకాశం వున్నది. ఏ పనీ సకాలంలో సరిగా పూర్తి అవ్వదు. స్థాన భ్రష్టత్వం కలిగించేవారు ఈ నెల ఎక్కువగా ఉంటారు. ఈ నెల వృత్తి విషయములు కుటుంబ విషయములలో జాగ్రత్తగా ఉండడం అవసరము. ఆర్థిక విషయాలయందు మీ యొక్క ఆదాయం మితంగాను, ఖర్చులు అధికంగా ఉంటాయి. ఋణ చికాకులు తప్పవు. ఆరోగ్యం విషయంలో యిబ్బంది లేకపోయినా ఏదో ఉన్నట్లు ఫీల్ అయ్యే అవకాశం ఉంటుంది.

## వృషభం:




శని ఈ నెల నుండి రాబోవు అయిదు సంవత్సరాల కాలము ప్రతిబంధకములు కల్గిస్థాయి.అందువలన రోజూ ఆంజనేయ స్వామికి **"శ్రీరామశ్శరణం మమ"** అంటూ 11 ప్రదక్షిణాలు చేయండి. ప్రతి సంవత్సరం శని జపం చేయించండి. ఈ నెల పనులు కొన్ని సానుకూలముగాను కొన్ని ప్రతికూలంగాను ఉంటాయి. రోజూ ప్రతి పనిలోను ధననాశనం, మనస్తాపం అధికంగా ఉంటాయి. దైవకార్యములయందు ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తారు. కుటుంబ విషయములు కొంత చికాకులు తప్పవు. ఆర్థిక విషయములయందు ఆదాయము మందగమనంగా అందుతుంది. ఖర్చులు, ఋణములు చికాకులు కలిగిస్తాయి. ఆరోగ్యం విషయంలో బహు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులకు కాలం అనుకూలం తక్కువ.

## మిథునం:



శని సంచారం ఆరవయింట ప్రారంభం. ఈ రాశివారికి అనుకూలము. ఈ నెల చాలా వరకు సక్సెస్ ఫలితాలు అందుకుంటారు. బంధువులతో కలహములు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ నెలలో కొన్ని సందర్భాలలో ధైర్యము కొన్ని సందర్భాలలో భయం వెంట బడతాయి. కుటుంబ పరంగా చికాకులు చిన్న స్థాయిలో వుంటాయి. ఉద్యోగ విషయంలో అధిక ఒత్తిడి, వ్యాపార విషయంలో సాధారణ స్థాయి వుంటాయి. ఓర్పు అవసరము. ఆర్థిక విషయముల యందు ఆదాయము ఖర్చు రెండూ మీ పరిధిలో ఉండవు. ఋణ బాధలు ఎక్కువ అవుతాయి. ఆరోగ్యం విషయంలో తెలియని శరీర బాధలు ఉంటాయి. విద్యార్థులకు కాలం అనుకూలమే.

## కర్కాటకం:



అర్ధాష్టమ శని పూర్తి అయి చాలా వరకు మంచి కాలము ప్రారంభం అవుతోంది. సుఖపడతారు అని చెప్పవచ్చు. వర్కర్స్ నుండి యిబ్బందులు రాగలవు. జాగ్రత్త పడండి. ఈ నెల చాలా చక్కటి అనుకూలమయిన కాలము. అన్ని పనులు వేగంగా అవుతాయి. ప్రతిపనీ తెలివిగా పూర్తి చేసుకుంటారు. మీ యొక్క కుటుంబ విషయాలు మరియు ఉద్యోగ వ్యాపార విషయములయందు అంతటా మంచి ఫలితాలే అందడం దృష్ట్యా సంతోషంగా ఉంటారు. ఆర్థిక విషయములయందు గురు, శుక్ర బలం బాగా ఉన్న కారణంగా మంచి ఫలితాలు ఉంటాయి. ఋణ సమస్యలు వుండవు. ఆరోగ్య విషయంలో శారీరక స్థితి సరిగానే ఉంటుంది. విద్యార్థులకు గురు శుక్ర బలం బాగుంటుంది.

## సింహం :



అర్ధాష్టమ శని ప్రారంభం అయినది. అందువలన కొంత చికాకు కాలము ప్రారంభం అయినట్టే. శారీరకంగా మానసికంగా ఒత్తిడి తప్పదు. అందువలన శని శాంతి చేయించండి. ఈ నెల ప్రతి పనీ కొత్త కొత్త విశేష అనుభూతి కలుగచేస్తుంది. అయితే అన్ని పనులు అకాలంలో పూర్తి అవుతాయి. తెలియక పొరపాట్లు చేయు అవకాశం వున్నది. మానసిక క్లేశములు ఎక్కువవుతాయి. కుటుంబ వుద్యోగ విషయాలు వ్యాపార విషయాలు బహు చికాకులు కలిగిస్తాయి. ఆర్థిక విషయములయందు ఆదాయము మరియు ఖర్చు రెండూ కూడా మీ అధీనంలో ఉంటాయి. ఋణ సమస్యలు ఉండవు. ఆరోగ్య విషయంలో శారీరక శ్రమ ఎక్కువ. పెద్ద స్థాయి యిబ్బందులు ఉండవు. విద్యార్థులకు కాలం సరిగా లేదు.

మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



ఏలినాటి శని పూర్తి గా అయిపోయినది. స్వబుద్ధి కారణంగా పనులు చక్కబెడతారు. మంచిరోజులు ప్రారంభం అయినాయి. ఈ నెలలో కొత్త ప్రయోగాలు ఏమీ చేయవద్దని సూచన. వ్యాపార విషయంలో ఈ నెల 10వ తేదీ తరువాత కొత్త పెట్టుబడులు పెట్టవద్దని సూచన. వుద్యోగం విషయంగా మీరు తెలివిగా పనులు పూర్తి చేసుకోవడం వ్యాపారంలో శ్రమగా ఉండడం జరుగుతుంది.వర్కర్స్ బాగా సహకారం అందిస్తారు. ఆర్థిక విషయములయందు అధిక ధనవ్యయం రోజూ ఉంటుంది. అయితే గురు బలం వల్ల మంచి ఆదాయం ఉంటుంది. ఆరోగ్య విషయంలో మాత్రం కాలం అనుకూలమే. విద్యార్థులకు కాలం అనుకూలమే.

**తుల :**



ఏలినాటి శని మూడవభాగం ప్రారంభం అయినది. అయితే దీర్ఘమయిన ఒత్తిడికాలం తగ్గినట్లే మానసిక చికాకులు ఒక సంవత్సర కాలం వుంటాయి. రోజూ ప్రదోషకాలంలో శివాలయంలో 11 ప్రదక్షిణాలు చేయండి. ప్రతి పనీ మొండిగాను ఉత్సాహంగాను చేస్తారు. అందరితో స్నేహంగా వుంటారు. సానుకూల అంశాలు అధికంగా ఉన్న కారణంగా మంచి ఆనందమయ కాలము అనే చెప్పాలి. వృత్తి సౌఖ్యం అధికంగా ఉంటుంది. ఆర్థిక విషయాల యందు ఆదాయము మరియు ఖర్చులు రెండూ మీ అధీనంలోనే ఉంటాయి. మంచి కాలము. ఆరోగ్య విషయాలలో క్రమేణా మంచి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులకు కాలము అనుకూలము.

**వృశ్చికం:**



ఏలినాటిశని రెండవ భాగం ప్రారంభం అయినది. శారీరకంగా చిన్నచిన్న సమస్యలు ఉంటాయి. అయితే గురు రాహు సంచారం బాగుంది కదా! అందువలన సమస్యలు అధిగమిస్తూ ముందుకు వెళతారు. రోజూ రావి చెట్టు క్రింద వున్న ఆంజనేయ స్వామికి 11 ప్రదక్షిణాలు చేయండి. కాళ్ళు చేతులు లాగుతున్నట్లు వుంటుంది. ఈ నెల బుద్ధి మాంధ్యం తరచుగా పెరుగుతుంది. పనులు ఆలస్యం అవుతాయి. కలహాలకు దూరంగా ఉండండి. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగా ఉండి ఖర్చు పెరుగుతుంది. కుటుంబ ఖర్చులు చాలా అధికమే. ఆరోగ్యవిషయాలలో యిక్కడి నుండి రాబోయే 2 1/2 సంవత్సరాలు హృద్రోగులు, వాతం, నరం, రక్తం రోగాలు పెరగకుండా చూసుకోవాలి.

**ధనుస్సు :**



ఏలినాటి శని ప్రారంభమైనది. రాబోవు 7 సంవత్సరాలు ప్రతి సంవత్సరం శనికి శాంతిచేయించండి. రోజూవారి పనులు ఆలస్యం అవుతాయి. అంతకన్నా యిబ్బంది ఉండదు. ఈ నెల 11వ తేదీ తరువాత క్రమంగా చికాకులు పెరుగుతాయి. ప్రతి విషయంలోనూ సమస్యలు తరచుగా వచ్చే అవకాశం ఉంటుంది. మిత భాషణ చాలా అవసరం. ప్రతిపనీ ఒకటికి రెండుసార్లు చేయవలసి రావడం ఉద్రేకంగా ప్రవర్తించడం వుంటాయి. ఆర్థిక విష యాలయందు మీకు ఆదాయం సరిగా అందకపోవడం ఖర్చులు అదుపు చేయలేకపోవడం జరుగుతుంది. ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తలు పాటించండి. శని కూడా సంచారంవల్ల వాహన చికాకులకు అవకాశం ఉన్నది.

**మకరం :**



శని లాభ సంచారం ప్రారంభం. వృత్తి సంబంధంగా ఏదైనా ప్రమోషన్ మరియు స్థానచలన ప్రయత్నం ఆశిస్తే యిప్పుడు వెంటనే చేయాలి. కాలం బాగుంది. ఈనెల వ్యయంలో కుజుడు బాగా లేడు. కుజ శాంతి చేయించండి. తద్వారా కలహం బాధలు తగ్గగలవు. మిత భాషణ చాలా అవసరం. ఎప్పుడూ గ్రహచారం ప్రకారం ఈ నెల సత్ఫలితాలే వస్తాయి అనడానికి అవకాశం లేదు. కుటుంబ విషయం వృత్తి విషయం బాగా అనుకూలము. ఆర్థిక విషయములయందు ఆదాయం, ఖర్చు రెండూ అధికమే. ప్రత్యేక ఖర్చులు బాగా పెరుగుతాయి. ఋణ చికాకు తప్పదు. ఆరోగ్య విషయంలో నేత్ర బాధలు ఉంటాయి. శారీరకంగా తక్కువ శ్రమకే బడలికలు పొందుతారు. అపవాదులుంటాయి.

**కుంభం :**



దశమంలో శని సంచారం ప్రారంభం. ఉద్యోగ పనులు క్రమంగా చేయకుండా మధ్యమధ్య గ్యాప్ తీసుకుంటారు. అన్ని పనులు వరుస క్రమంగా పూర్తి అవ్వవు. అందువలన నష్టమురాదు. యిక ఈ నెలలో మంచి ఫలితాలు బాగా క్రమేణా పెరుగుతాయి. భోజన అసౌకర్యం అధికంగా వచ్చే కాలము. ముఖ్యమయిన వ్యవహారములు మూడవ వారమునకు వాయిదా వేయండి. పుత్ర వైరమునకు అవకాశములు అధికం. ఆర్థిక విషయముల యందు ఆదాయం సమయానికి బాగా అందుతుంది. ఖర్చులు సానుకూలంగా ఉంటాయి. ఆరోగ్యవిషయంలో మాత్రం చివరి వారం చికాకు ఉంటుంది. మనోవ్యాకులత అధికము.

**మీనం :**



నవమంలో శని సంచారం ప్రారంభం. కొంతవరకు మంచి కాలమే కాని మానసిక ఒత్తిడి మాత్రం ఇంకా వుంటుంది. అవకాశం బట్టి శని రాహు శాంతి చేయించండి. ఈ నెల మీ తెలివి, ఓర్పు అంతా ప్రదర్శించి ఎన్నో విజయాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఈ నెల అంతా బాగుంటుంది. అన్ని పనులు శుభంగా పూర్తి అవుతాయి. వృత్తి పరంగా మంచి ఫలితాలు అందుకుంటారు. ఆనందంగా పుణ్య కార్యాలు చేస్తారు. ఆర్థిక విషయముల యందు ఆదాయము మరియు ఖర్చు రెండు మీ పరిధిలోనే ఉంటాయి. ఆరోగ్య విషయములో అంతా అనుకూలమే. విద్యార్థులకు చికాకులు ఉంటాయి.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు:



**1.** మధ్వ,కౌశికస,ముప్పవరపు శ్రీధర్, 29-5-1977,ఉదయం.గం॥ 5.58నిము॥, అద్దంకి,ఎత్తు:5.2,నక్షత్రం: హస్తా-4వ పాదం, విద్యబి.టెక్,ఉద్యోగం: సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,(ఇమ్యులెక్స్), నెలకు జీతం: 3లక్షలు,కాలు జైపూర్ కాలు కలిగి ఉన్నాడు.కా.వి: మంచి సాంప్రదాయ,పి.జి ఉంటేచాలు శాఖాభేదం లేదు. కాంటాక్టు: యం. లక్ష్మీనరసింహ రాఘవేంద్రరావు,ఇం.నెం.3-92-1, ఐ.యల్.టి.డి.కాలని, కొత్తపేట, చీరాల-523157.ప్రకాశంజిల్లా, సెల్:9849806827.(6-1)

**2.**వై.తె., భారద్వాజస, స్వయంపాకుల శివరామకృష్ణప్రసాద్, పుతే:15-9-1987, నక్షత్రం:మృగశిర 1వ పాదం, ఎత్తు:5.9, రంగు: చామనచాయ, విద్య:యజుర్వేదం (పుష్పగిరి పీఠం, హైదరాబాద్), ఉద్యోగం:, ధర్తీ డ్రెడ్జింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో ప్రధాన పురోహితుడు, జీతం:నెలకు 35వేలు, **కావి**: 10వ తరగతి/ఇంటర్/డిగ్రీ, వైదికులు, సంప్రదాయ కుటుంబం,**కాంటాక్టు**:స్వయంపాకుల లక్ష్మీనరసమ్మ, కంభంపాడు, మాచర్ల మండలం, గుంటూరు జిల్లా, సెల్:98481 67302, 9581378069.(6-2)

**3.**వై.తె., కౌశికస, సాగి వంశీకృష్ణ, పుతే:10-5-1985, నక్షత్రం:పూర్వాభాద్ర 1వ పాదం, ఎత్తు:5.10, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, ఉద్యోగం: హెచ్.పి.కంపెనీలో టీమ్‌లీడర్, జీతం:నెలకు 50వేలు, **కావి**:బి,టెక్/ఎం.టెక్/ఎంసిఏ/ఎంబిఏ, వైతె, ఎత్తు 5.5 పైన, సంప్రదాయ కుటుంబం, **కాంటాక్టు**:సాగి వెంకటనరసమ్మ, పవర్‌హౌస్ దగర్గ, మాచర్ల, గుంటూరు జిల్లా, సెల్:889711 8258, 958137 8069(6-2).

**4.** ఆ.ని., కాలబోదనస ఉప్పుగుండూరి మల్లికార్జునరావు, పుతే:4-9-1975, నక్షత్రం:ఆశ్లేష 3వ పాదం,రంగు:తెలుపు, ఎత్తు:6.0, విద్య:బి.ఎ., డిపిడబ్ల్యూఎస్‌టి, పిజిడిసిఏ ఉద్యోగం: హాస్పిటల్ మేనేజర్ (ప్రైవేట్), జీతం:నెలకు 20వేలు, కావి:ఏదైనా డిగ్రీ, తెలుపు, ఎత్తు 5.3 పైన ఉండాలి, **కాంటాక్టు**:యం.మల్లికార్జునరావు, ఎపిహెచ్‌బి కాలని, హౌస్‌నెం.369, మామిడి సాకాం దగ్గర, ఒంగోలు, సెల్:9989078094. 9989078079.

## వధువు:



**1.**వై.క., కపిశ, విరపు సత్యజ్యోతి, పుతే: 5-12-1989, సమయం: సాయంత్రం 6.50, నక్షత్రం: శతభిషం 3వపాదం, ఎత్తు:5.2 విద్య: బి.టెక్ (ఇసిఇ), **కావి:**సాఫ్ట్‌వేర్/ ప్రభుత్వ ఉద్యోగి, **కాంటాక్టు:** వి.సత్యనారాయణ, ఎన్‌జిఓస్ కాలని, 3వ లైన్, పామూరు, సెల్:89850 56459, 949068 8357.(3-3)

## నవంబరు 30వ తేదీన నరసరావుపేటలో పరిచయవేదిక

**నర్సరావుపేట:** శ్రీసాయి ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం వారి ఆధ్వర్యంలో 12వ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. నరసరావుపేటలో శ్రీశృంగేరి శంకర మఠ ప్రాంగణంలో నవంబరు 30వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పోడూరు గుర్రాజు ముఖ్య అతిథిగాను, డా॥పోపూరి గోపాలకృష్ణమూర్తి, పి.వి.రావు (హిందూస్కూల్), వుంబకంటి వెంకటేశ్వరరావు గౌరవ అతిథులుగా హాజరవుతారని కేంద్ర నిర్వాహకులు ముప్పాళ్ళ శివప్రసాదరావు తెలిపారు. వివరాలకు, 9550 209374,9849215014, 9247332807ను సంప్రదించవచ్చు.

## వివాహం సకాలంలో జరగటానికి మంత్రం

**మూల మంత్రం:** ఓం ములీ ములీ మహాములీ సర్వం
సంక్షోభయ ఉపద్రవేభ్య: స్వాహా

శుక్రవారం లేదా శనివారం తలస్నానం చేసి ఇష్టదైవం ముందు కూర్చొని 108 సార్లు ధ్యానించాలి.

## సౌందర్యవతి అయిన భార్య కావాలనుకుంటే ...

*కామదేవం త్రయోదశ్యాం*
*సురూపో జాయతే ధ్రువం*
*ఇష్టాం రూపవతీం భార్యాం*
*లభత్కామాంశ్చ పుష్కలాన్*

త్రయోదశినాడు మన్మధుని పూజించి సతృప్తి పరిస్తే మంచి సుదర రూపంతో పాటు అద్భుతమైన సొగసు, లావణ్యం గల, గుణవతి అయిన భార్యను పొంది సుఖించగలడు.

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-2**
(509మంది వధువుల జాబిత) విడుదలయ్యింది.
**వెల రూ.150/-**
**ఇతర రాష్ట్రావారు మరియు**
**(గ్రామీణప్రాంతాలవారు(కొరియర్ సర్వీసులేనివారు) రూ.180/-పంపవలెను.**

Internett editon www.yagnopaveetham.comలో ప్రకటనలు ఇవ్వబడును. ఏ4 సైజులో 12సంచికలకు కలర్‌లో రూ.6000/- ఈ అవకాశం వినియోగించుకోగలరు. వివరాలకు: 9966250595,9440458966ను సంప్రదించండి.

ఇంటర్‌నెట్‌లో "యజ్ఞోపవీతం

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

నీచులే ఇతరులను అవహేళన చేస్తారు.



# ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



ఎ. సుదర్శనరావు, మియాపూర్,హైదరాబాద్,ఫోన్: 040-23046192,సెల్:9963203924.

**వధువులు:**

**1.**గో.వ్యా., భార్గవస, బోయనపల్లి రుక్మిణి, పుతే:17-10-1984, సమయం:రాత్రి 7.32, కాకినాడ, ఎత్తు:5.2, **విద్య:ఎం.బి.బి.ఎస్, యం.డి.,** ఉద్యోగం:కాకినాడలో డాక్టర్, **కావి:**శాఖ/ఉపశాఖలు, యం.డి., డాక్టర్, పి.జి., ఇంజనీరు, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:** ఎ.యస్.రావు, హైదరాబాద్, సెల్:9618087598, 89978942404.

**2.**ఆ.ని., భారద్వాజస, గోవిందరాజు మహాలక్ష్మీ, పుతే: 10-9-1988, సమయం:సాయంత్రం 6.30, నక్షత్రం:పుబ్బ 2వ పాదం, ఎత్తు:5.6 రంగు:తెలుపు, విద్య:యం.బి.ఎ., పూనా, యూనివర్శిటి, బి.కాం., హైదరాబాద్, ఉద్యోగం: అకౌంటెంట్, హైదరాబాద్, **కావి:**అదేశాఖ, డిగ్రీపైన, సంవత్స రానికి 5 లక్షలపైగా ఆదాయం, **కాంటాక్టు:**తండ్రి వెంకట కృష్ణారావు, సెల్:9177401533, 9948078606.

**3.**ఆ.ని., భార్గవస, పమిడి ఘంటం రవళి కామేశ్వరి, తండ్రి శివరామకృష్ణరావు, పుతే:27-1995, సమయం:ఉదయం 5.45, ఒంగోలు, నక్షత్రం:స్వాతి, ఎత్తు:5.0, విద్య:ఇంటర్, ఆస్తిపాస్తులు, ఒక్కతే కూతురు, **కావి:**డిగ్రి, గవర్నమెంట్, లేకా బ్యాంక్, మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులు, **కాంటాక్టు:**పి.వి. సుబ్ర హ్మణ్యం, గుంటూరు, సెల్:988553018, 984936285, 934651 6114.

**4.**నందవదీకి, కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే:30-10-1989, సమయం:ఉదయం 9.05, హిందూపురం, నక్షత్రం:స్వాతి 4వ పాదం, ఎత్తు:5.0, రంగు:తెలుపు, అందం, విద్య:యం. టెక్ (ఇసిఇ), **కావి:**అదేశాఖ, ఉపశాఖ, యం. టెక్, సాఫ్ట్‌వేర్, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి రాము. టెలిఫోన్ డిపార్ట్‌మెంట్, మహబూబ్‌నగర్, ఫోన్:08542-247577, సెల్:9491307175, 9440636965.

**5.**వై.తె., హరితస, బొడ్డుపల్లి రేఖ, తండ్రి వెంకటేశ్వర్లు, పుతే: 5-11-1988, తెనాలి, ఎత్తు:5.8, అందం, విద్య:ఎం.ఎ (ఫైన్ ఆర్ట్సు), **కావి:**శాఖలు/ఉపశాఖలు, బి.టెక్/సాఫ్ట్‌వేర్, ఎత్తు 5.8పైన ఉండాలి, సంవత్సరానికి 5 లక్షలు ఆదాయం, **కాంటాక్టు:**నటరాజన్ (మేనమామ), పోష్టలు, హైదరాబాద్, సెల్: 9963674080, 9294103008.

**6.**వై.వె., కౌడిన్యస, చెబియం లక్ష్మీసుసీల, పుతే:7-3-1966, సమయం:ఉదయం 4.00, నాగార్జునసాగర్, ఎత్తు:5.2, రంగు: తెలుపు, అందం, నక్షత్రం:పుబ్బ 3వ పాదం, విద్య:బి.ఎ, **కావి:** శాఖ/ఉపశాఖలు, ద్వితీయం, పిల్లలు ఉండకూడదు, మంచి ఆస్తిపాస్తులు, డిగ్రీపైన, **కాంటాక్టు:**తండ్రి సి.యల్.యస్,శాస్త్రి, హైదరాబాద్, ఫోన్:040-23035873, సెల్:9866044067.

## వరులు:

**1.**వై.వె., కౌశికస, ఆనందకార్తీక్ నారుమంచి, తండ్రి:కృష్ణయ్య, పుతే:24-6-1985, సమయం:తెల్లవారుజామున 2.30, కాకినాడ, ఎత్తు:5.11, రంగు:తెలుపు, విద్య:బి.కాం., ఉద్యోగం:బెంగళూర్, జీతం:సంవత్సరానికి 3లక్షలు, **కావి:**అదేశాఖ/ఉపశాఖలు, డిగ్రీ, **కాంటాక్టు:**09901979790, 08147844273, 09845227375.

**2.**వై.కా., గార్గేయస, కొనకంచి వెంకటరాఘవేంద్ర ప్రసాద్, పుతే:11-10-1977, సమయం:ఉదయం 10.30, మాచెర్ల, ఎత్తు:5.4, నక్షత్రం:ఉత్తర 1వ పాదం, విద్య:ఎం.ఎ., పి.జి.డి.సి.ఎ., సెంట్రల్ యూనివర్శిటి, ఉద్యోగం:ఆఫీసు అసిస్టెంటు, జీతం:నెలకు 30వేలు, **కావి:**డిగ్రీ, ఇంటర్, గృహిణి, **కాంటాక్టు:**తండ్రి సుబ్రహ్మణ్యం, హైదరా బాద్, ఫోన్:040-24043842, సెల్:9885777504.

**3.**వై.వె., గౌతమస, పీసపాటి నాగేశ్వరశర్మ, పుతే:6-1-1973, సమ యం: రాత్రి 7.30, గుంటూరు, ఎత్తు:5.6, విద్య:బి.ఎ (స్టాంప్). ఉద్యోగం:స్టాంప్ వెండర్, అమరావతి, మంచి స్థితిమంతుడు, ఆస్తిపా స్తులు, **కావి:**శాఖబేధం లేదు, **కాంటాక్టు:**కామేశ్వరి సికింద్రాబాద్, సెల్: 9396 409902

**4.**వై.వె., సౌనకస, ఇంగువరామకృష్ణ, తండ్రి విశ్వనాథం, పుతే: 24-3-1980, సమయం:ఉదయం 8.10, నెల్లూరు,ఎత్తు 5.8, నక్షత్రం: ఆరుద్ర, విద్య:ఐ.సి.డబ్ల్యూ.ఎ., ఉద్యోగం:రామ్‌కిఇన్‌స్ట్రక్టర్, జబల్‌పూర్, **కావి:**శాఖ/ఉపశాఖలు, డిగ్రీపైన,**కాంటాక్టు:**విశ్వనాథం కాంటాక్టు: విశ్వనాథం కావలి, సెల్:9701560307.

**5.**వై.వె., కౌడిన్యస, చల్లా నీలవెంకటశేషు, పుతే:5-8-1986, నక్షత్రం: ఆరుద్ర 2వ పాదం, ఎత్తు:5.5, విద్య:ఇంటర్, ఉద్యోగం:ప్రైవేట్ ఉద్యో గం, **కావి:**శాఖబేధం లేదు, **కాంటాక్టు:**యస్.వి.శర్మ, తెనాలి, సెల్: 9912416524.

**6.**వై.వె., కౌండిన్యస, (శిష్ట) శిష్టలా శ్రీమన్నారాయణమూర్తి, పుతే: 9-1-1969, తెనాలి, నక్షత్రం:ఉత్తరాభాద్ర, ఎత్తు: 5.6, ఉద్యోగం: క్యాటరింగ్, తెనాలి, జీతం:నెలకు 25వేలు, కావి:గృహిణి, శాఖబేధం లేదు, **కాంటాక్టు:**యస్.వి.శర్మ, తెనాలి, సెల్:9849920726.

**7.**ఆ.ని., కౌసికస, వెలిగండ్ల రాజశేఖర్, పుతే:14-6-1983, సమ యం:రాత్రి 7.45, హైదరాబాద్, నక్షత్రం:పుష్యమి, ఎత్తు:5.11, విద్య: ఎం.కాం., ఉద్యోగం:సీనియర్ అసోసియేట్, బ్యాంక్ఆఫ్ అమెరికా, జీతం: నెలకు 30వేలు, **కావి:**శాఖ బేధం లేదు, డిగ్రీ, **కాంటాక్టు:**తండ్రి యోగానందశర్మ, హైదరాబాద్, సెల్:9293145735, 8121120 838.

**8.**ఆ.ని., మౌద్గల్యస, పొబ్బరాజు శ్రీరామ్, పుతే:6-10-1976,

మిగతా 37వ పేజీలో . . .

**36వ పేజీ తరువాయి. . . . . .**
సమయం:ఉదయం 10.48, గుంటూర్, నక్షత్రం:పూర్వాభాద్ర 3వ పాదం, రంగు:తెలుపు, ఎత్తు:5.2, విద్య: బి.యస్.సి, ఆటోమొబైల్స్, జీతం:నెలకు 20 వేలు, కావి: శాఖబేధం లేదు, డిగ్రి, కాంటాక్టు:తండ్రి వెంకటసుబ్బారావు, బెంగళూర్, ఫోన్:080–22587383, సెల్:099720 93482.

**9.**మధ్వ, కాశ్యపస, కనకపురి సురేష్, పుతే:6–4–1986, సమయం:ఉదయం 5.00, మద్దికెర, నక్షత్రం:శతభిషం 2వ పాదం, విద్య:ఇంటర్, ఉద్యోగం:ఎండోమెంట్ దేవస్థాన అర్చకులు, పురోహితుడు, ఆస్తిపాస్తులు, కావి:గృహిణి, కాంటాక్టు: తండ్రి గోపాలదాసు, గుంతకల్లు, సెల్:8790579001.

**10.**ఆ.ని., భారద్వాజస, వుండవల్లి నవీన్‌కుమార్, తండ్రి శేషప్రసాద్, పుతే:20–6–1985, సమయం:రాత్రి 9.30, గుంటూర్, నక్షత్రం:పునర్వసు 4వ పాదం, రంగు:ఎరుపు, విద్య:బి.టెక్, మెకానికల్, ఉద్యోగం: విప్రో, సాఫ్ట్ టీమ్ లీడర్, జీతం:సంవత్సరానికి 8.5 లక్షలు, సంవత్సరానికి ఆదాయం, ఆస్తిపాస్తులు, **కావి:**అదేశాఖ/శాఖాబేధం లేదు, డిగ్రి/బిటెక్,**కాంటాక్టు:**వుండవల్లి, తాడేపల్లి, ఫోన్:08645–272312, సెల్:9849364203.

**11.** ఆ.ని., కౌండిన్యస, పొత్తూరు మనీష్, తండ్రి: కీ.శే॥ మధుసూధనరావు, పుతే:30–7–1989, సమయం: రాత్రి 12.10, గుంటూర్, ఎత్తు:5.8, నక్షత్రం:ఆరుద్ర 3వ పాదం, విద్య:బి.టెక్, ఉద్యోగం:టెక్ మహేంద్ర, హైదరాబాద్, జీతం: సంవత్సరానికి 3.5 లక్షలు, సొంతఇల్లు, **కావి:**అదేశాఖ, ఎత్తు:5.4 ఉండాలి, బిటెక్, వయసుతేడా 3 నుండి 4 సంవత్సరాలు ఉండాలి, **కాంటాక్టు:** తల్లి నిర్మల, రిటైర్డ్ టీచర్, హైదరాబాద్, సెల్:9949754188.

**12.**ఆ.ని., కణ్వస, మునిపల్లి శ్రీకాంత్, తండ్రి:నాగభూషణరావు, పుతే:12–5–1979, సమయం:రాత్రి 7.45, విజయవాడ, ఎత్తు:5.2, నక్షత్రం:అనురాధ 1వ పాదం, అందం, విద్య:యం.బి.ఎ. ఉద్యోగం:శాప్, ఐబిఎం, బెంగళూర్, హైదరాబాద్, **కావి:**పి.జి., శాఖాబేధం లేదు, ఎత్తు 5.1 లోపల ఉండాలి, **కాంటాక్టు:**హైదరాబాద్, ఫోన్: 040–23343018, సెల్:8897069215.

**13.**ఆ.ని., కాశ్యపస, యేడిద రవికుమార్, పుతే:28–6–1981, సమయం:రాత్రి 10.30, ఎత్తు:5.6, నక్షత్రం:కృత్తిక 2వ పాదం, అందం, విద్య:బి.ఎ., ఉద్యోగం: పిడబ్ల్యుడి, ఆర్&బి, జీతం:నెలకు 25వేలు, **కావి:** అదే శాఖ, డిగ్రి, **కాంటాక్టు:**ప్రసాదరావు, ఫోన్:040– 64628 681, సెల్:9553155372.

**14.**ప్ర.శాని., శ్రీవత్సస, లింగోజ శరత్, తండ్రి ఉమాపతి రావు, పుతే:9–12–1981, సమయం:మధ్యాహ్నం 1.50, నక్షత్రం:భరణి 2వ పాదం, ఎత్తు:5.8, మంచి అందం, విద్య:బి.టెక్, మెకానికల్, ఉద్యోగం:డిజైన్ ఇంజనీర్, డెల్, జీతం:సంవత్సరానికి 8 లక్షలు ఆదాయం, హైదరాబాద్, **కావి:**ఎత్తు 5.4పైన ఉండాలి, బి.టెక్/యంసిఎ, ఉద్యోగి, ఉద్యోగం లేకపోయినా ఫరవాలేదు, వయసు తేడా 5 సంవత్సరాలు ఉండాలి, **కాంటాక్టు:**9908794111, 8142146351.

**15.**ఆ.ని., కాశ్యపస, అల్లూరి హరికృష్ణ, పుతే:12–11–1982, సమయం: ఉదయం 1.42, నక్షత్రం:హస్త 4వ పాదం, ఎత్తు:5.10, అందం, విద్య:ఎం.సి.ఎ., ఉద్యోగం:సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:నెలకు 50వేలు, కావి:అదేశాఖ, డిగ్రిపైన, కాంటాక్టు:తండ్రి సూర్యప్రకాష్, హైదరాబాద్, ఫోన్:040–23732865, 040–23893013, సెల్:970 4884495.

**16.**ఆ,ని., సాంఖ్యాయనస, కోనంకి వెంకటసాయి గోపాలు, పుతే: 21–9–1982, సమయం:తెల్లవారుజామున 2.40, గుంటూర్, నక్షత్రం: స్వాతి 2వ పాదం, ఎత్తు:5.11, విద్య:ఎం.బి.ఎ., ఉద్యోగం:శాప్ కన్సల్‌టెంట్, విప్రో, కలకత్తా,కావి:శాఖాబేధం లేదు, జీతం:సంవత్సరానికి 12లక్షలు, ఆస్తిపాస్తులు, **కావి:**అదేశాఖ, డిగ్రిపైన/ ఉద్యోగం, **కాంటాక్టు:** తండ్రి నరసింహమూర్తి, హైదరాబాద్, ఫోన్:040–27615048, సెల్: 9441 206396.

**17.**ఆ.ని., శ్రీవత్సస, కాపూరి రామకృష్ణ, పుతే:2–12–1981, నక్షత్రం:శ్రవణం 1వ పాదం, ఎత్తు:5.5, విద్య:బి.కాం., టాక్స్‌కన్సల్‌టెంట్, అందం, సొంతఇల్లు, ఆస్తిపాస్తులు, **కావి:**అదేశాఖ, డిగ్రి, **కాంటాక్టు:**తండ్రి నరసింహారావు, హైదరాబాద్, ఫోన్:040–3299750, సెల్:85008 84455, 9700884455.

**18.**వై.వె., కౌశికస, కాశావజ్ఝల వి.యల్.యన్.మూర్తి, పుతే:7–12–1979, సమయం:రాత్రి 3.45, నల్గొండ, నక్షత్రం:పునర్వసు 4వ పాదం, ఎత్తు:5.4, అందం, విద్య:యం.కాం., ఉద్యోగం:సిడబ్ల్యుఎ సీనియర్ ఎగ్జిగ్యూటివ్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, జీతం:నెలకు 20వేలు, **కావి:**అదేశాఖ, **కాంటాక్టు:**తండ్రి ఆంజనేయులు, నల్గొండ, ఫోన్:08682–225418, సెల్: 9160042991.

**19.**వై.వె., భారద్వాజస, వద్ది లక్ష్మీనారాయణ, పుతే:9–2–1982, ఎత్తు: 5.6, నక్షత్రం:మఖ, విద్య:ఎం.సి.ఎ., ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, టిసిఎస్, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 8.5లక్షలు ఆదాయం, **కావి:** అదేశాఖ, డిగ్రిపైన, **కాంటాక్టు:**లక్ష్మీసుజాత, సెల్:9676401212, 8790366239, 9642102122.

**20.**వై.వె., కౌండిన్యస, చబియం సాయికృష్ణ, పుతే:21–9–1960, నాగర్జునసాగర్, ఎత్తు:5.10, అందం, నక్షత్రం:పుబ్బ, విద్య:బి.ఇ., మెకానికల్, జీతం:సంవత్సరానికి 2.9లక్షలు, **కావి:**శాఖబేదం లేదు, **కాంటాక్టు:**సి.యల్.యన్.శాస్త్రి, హైదరాబాద్, ఫోన్:040–23035873, సెల్:9866044067.

**21.**ఆ.ని., భారద్వాజస, చోడవరపు వెంకటరామయ్య, పుతే:26– 1–1977, సమయం:మధ్యాహ్నం 1.40, కైకలూరు, నక్షత్రం: రోహిణి 3వ

**మిగతా ప్రక్కపేజీలో . . .**

37వ పేజీ తరువాయి. . . .

పాదం, ఎత్తు:5.3, రంగు:ఎరుపు, విద్య:ఎం.కాం., ఎం.ఫిల్, ఉద్యోగం:ఇన్సూరెన్స్ కంపెని, హైదరాబాద్, జీతం:నెలకు 25వేలు, **కావి:**అదేశాఖ, డిగ్రీ, ఎత్తు 5.00 వరకు ఉండాలి, **కాంటాక్టు:**తండ్రి నందకిషోర్, విజయవాడ, ఫోన్:0866-2568294, సెల్:9985760689, 9989834696.

### సూక్తి

*చెరువు నిండినపుడు చీమలే చేపలకాహారం...*
*చెరువు ఎండినపుడు చేపలే చీమలకాహారం!!*
*కొన్ని లక్షల అగ్గిపుల్లలు తయారీకి*
*ఒక్క చెట్టు చాలు!!*
*కొన్ని లక్షల చెట్లనికాల్చడానికి*
*ఒక్క అగ్గిపుల్ల చాలు!!*
*పరిస్థితులు ఎలాగైనా మారవచ్చు...*
*అందుకే ఎవరినీ తక్కువగా చూడకండి...*
*ఎవరి మనసునూ గాయపరచకండి*

**ఇంటర్‌నెట్‌లో వివాహప్రకటన**

మీ అబ్బాయి/అమ్మాయి వివాహ ప్రకటన 3నెలలపాటు కేవలం రూ.1050మాత్రమే.వివరాలకు **9966250595**ను సంప్రదించండి!

గమనిక:-
ఈ క్రింది కూపన్‌ను పెళ్ళికావలసిన అమ్మాయిలు వినియోగించుకుంటే ఉచితం. వరులెవరైనా ఈ కూపన్‌కు డబ్బు చెల్లించాల్సిందే!
-యజ్ఞోపవీతం ప్రకటనల విభాగం.

### చనిపోయిన తరువాత కూడా ప్రాణంతో వుండే శరీరభాగాలు

కన్నులు - 31 నిమిషాలు, మెదడు - 10 నిమిషాలు, కాళ్ళు - 4 నిమిషాలు, చర్మం - 5 రోజులు, గుండె - 10 నిమిషాలు, చెవులు - 10 నిమిషాలు, ఎముకలు - 30 రోజులు, స్నేహం - 7 జన్మలు

## భూమి మీద పెట్టకూడని వస్తువులు

1.బంగారము, 2.జపమాల, 3.దీపము, 4.కర్పూరము, 5.సాలగ్రామము, 6.తమలపాకులు, 7.నైవేద్యము (దేవునికి నివేదించే ప్రసాదాలు), 8.పువ్వులు, 9.పూజా ద్రవ్యములు, 10.చందనము, 11.పుస్తకములు (పురాణ గ్రంథములు), 12.శివలింగము, 13.నవరత్నములు, 14.తులసి, 15.యజ్ఞోపవీతము, 16.శంఖము, 17.గంట

## పంచభక్ష్యాలు అంటే ఏవిటి?

పంచభక్ష్యాలు అనగా ఐదురకాలైన ఆహారపదార్థాలు. ఎవరైనా మంచి భోజనం పెడితే పంచభక్ష్య పరమాన్నాలుతో భోజనం పెట్టాడనడం పరిపాటి అవి,

**1.భక్ష్యము** - భక్షము అనగా నమిలితినే పదార్థము
**2.భోజ్యము** - భోజ్యమగా చప్పరిస్తూ తినేది
**3.చోష్యము** - చోష్యమనగా జుర్రుకుతినేది
**4.లేహ్యము** - లేహ్యము అనగా నాకబడేవి
**5.పానీయము** - త్రాగేవాటిని పానియములు అని అంటారు

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:.....................................................................................................
పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:.................................
శాఖ................................... గోత్రం:..............................
నక్షత్రం:...................................
చదువు:.......................................
ఎత్తు:..................................రంగు:...........................
ఉద్యోగ వివరాలు:......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.........................................................................
.......................................................................................................................................
పూర్తి చిరునామా::-...........................................................................................................
.......................................................................................................................................
ఫోన్:..............................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేది:..................

**<u>గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-</u>**
**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఎక్కువ నెలలు ప్రచురించబడాలంటే అన్ని రూ100/- లేదా రూ.అన్ని రూ.200/-లు పంపాలి)**
**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595**,
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325**,**Editor:Oruganti Mallik**

# యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిష్టర్ చేయించుకోండి.

## యజ్ఞోపవీతం వివాహ బంధం రిజిస్ట్రేషన్ వివరాలు

బయోడేటా + మంచి కార్డు సైజు ఫోటో + మీకు కావలసిన అబ్బాయి / అమ్మాయికి వుండవలసిన లక్షణాలు తెలుపుతూ ఈ క్రింది కేటగిరిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

**1) క్లాసిక్ - 90 రోజులు రు. 1050/-** చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు+ ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాస పత్రికలో మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.

**2) క్లాసిక్ ప్లస్ - 120 రోజులు రు. 1550/-** చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు+ ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును 4 నెలల పాటు పత్రిక ఉచితంగా పంపబడును.

**3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/-** లు చెల్లించిన మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించబడును. + 6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ సైకం SBI ఆన్‌లైన్ నెం. **30186257961** లేదా **సిండికేట్ బ్యాంక్ ఆన్‌లైన్ నెం. 36673070001720** కు జమ చేసి yagnopaveetham@gmail.com కు ఫోటో + వివరములు పంపగలరు. లేదా వివరాలు + ఫోటో కొరియర్ / పోస్ట్ పంపదలచినవారు యజ్ఞోపవీతం మార్కాపురం పేరుతో డి.డి. తీసి **యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం- 523 316,** ప్రకాశం జిల్లా చిరునామాకు పంపగలరు.

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధంకు ప్రతినిధులు కావలెను.



యజ్ఞోపవీతం వివాహ బంధం ద్వారా దేశ వ్యాప్తంగా వున్న బ్రాహ్మణులకు వినియోగపడేందుకు మీరు మాతో భాగస్వాములు కండి.

చిన్న చిన్న పట్టణాలలో ఒక ప్రతినిధి జిల్లా, నగర ప్రాంతాల్లో ఏరియా వారీగా ప్రతినిధిగా నియమించబడుతుంది.

మీరు మా ప్రతినిధిగా నియమితులు కావడానికి మీ బయోడేటా, ఫోటోతో పాటు మీ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500/- చెల్లించాలి.

గమనిక : వివాహ పరిచయ వేదికలు నిర్వహించేవారు మరియు పెళ్ళిళ్ళ పురోహిత బ్రోకర్లు కూడా సంప్రదించవచ్చు.

వివరాలకు 9966250595, 9440458966, 9912417906 నెంబర్లను సంప్రదించవచ్చు.
యజ్ఞోపవీతం వివాహబంధం బ్రాంచి
కేరాఫ్ యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా.

Email. : yagnopaveetham@gmail.com Web : www.yagnopaveetham.com

November 2014 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2008, Postal Licence No. LR/NRY/NDL-2/1-1-2014 to 31-12-2016



Cell : 9966250595, 9912417906

# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం.ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యాం ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ।
ప్రయాగే సప్త లక్షంతు । గోసమేతంతు శ్రీగిరౌ ॥
పశ్చిమోత్తర పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన పుణ్యం, శ్రీశైలప్రాగ్ద్వారమగు ఈ **త్రిపురాంతక క్షేత్రమునందు** ఒక్క ముద్ద పెట్టినను అంతటి పుణ్యము లభించును.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన త్రిపురగిరిపై వెలసిన శ్రీ త్రిపురాంతకస్వామి క్షేత్రంలో అన్నదానం నిర్వహించుటకు ఒక రోజు (శాశ్వతికంగా అప్పటివరకు) మాతా పితల జ్ఞాపకార్థం లేదా వారి ఆబ్దికం రోజు, అలాగే పుట్టినరోజు, పెళ్ళిరోజు, బారసాల, శ్రీమంతం, షష్టిపూర్తి ఇలా మీకు సందర్భోచితంగా చేయుటకు రూ.1516/-లు చెల్లించి శాశ్వతముగా ఏడాదిలో ఒక రోజు అన్నదానం నిర్వహించుటకు రూ. 2,116/-లు చెల్లించవలెను.

బ్రాహ్మణులే కాదు బ్రాహ్మణేతరులు భక్తిశ్రద్ధలతో అన్నదానం జరుపుకోవచ్చును. SBI ఆన్‌లైన్‌లో చెల్లించేవారు రూ. 50/- అధనంగా చెల్లించవలెను. శాశ్వతం చెల్లించేవారికి ముందుగా మేము ఫలానా రోజు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ప్రతి ఏడాది లేఖ వ్రాస్తాము.

**నూతన దంపతులు కళ్యాణం జరుగుతున్నప్పుడు, వారికిచ్చే అమృత అవకాశం రూ. 2.50 వేలు (రెండు లక్షల యాభై వేలు) చెల్లించిన మీ పేరుతో అభిమానతో సంకల్పంతో దంపతుల కళ్యాణం జరుగును. వారికి శాశ్వతంగా ప్రతి సంవత్సరం 20 రోజులు ఉచితంగా ఉండేందుకు అవకాశం కలదు. కేవలం 5 దంపతుల వరకే అవకాశం కలదు. దంపతుల కళ్యాణం జరుగుచున్నప్పుడు వారికి ఈ అవకాశం వినియోగించుకోగలరు.**

**అపర కర్మ కార్యక్రమాలు :** దశదినం /పిదాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Online A/c. No. 32192389779** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు **IFS Code SBI 0012198, Branch Code 12918** ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు **abnas.tripuranthakam@gmail.com** కు **email** ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM పేరుతో A/c కలదు.

PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Edited, Printed, Published & Owned by Srikanti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt., Cell : 9440458066,
Printed at Sai ... Offset, 5/51, Sivalayam Street, Markapur, Ph 08596-222325, Editor : SRIKANTI MALLIK